ANDHRA BHOOMI
SECUNDERABAD
ANDHRA PRADESH
Phone: Editorial — 74003
Office — 72244

ఆంధ్రభూమి చందారేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28–00	రు. 23–00
అర్ధ సంవత్సరానికి	రు. 15–00	రు. 12–00
మూడు నెలలకు	రు. 8–00	రు. 6–25

THE POPULAR TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

ఉదయం ★★

Regd. A-309.

110533

ప్రతిఒక్కరు కోరునది...
గవర్నర్
జాడీ బీడీలు
మార్కెట్టులో లభ్యమైన బ్రైట్ స్టేట్ కోట్లిరాలను దొరుకును
GOVERNOR BEEDI FACTORY. MADRAS-12
Distributors: S. K. పాషా
1854 సుభాష్‌రోడ్ సికింద్రాబాద్ A.P.

సంపుటి: 3 సంచిక 126 * సికిందరాబాద్ 8-2-1963 శుక్రవారం * 6 పేజీలు 7 నయా పైసలు

ఉభయకూటాలలో భేదాలవల్ల ప్రచ్ఛన్న యుద్ధస్వరూపం మార్పు

ప్రాక్, పశ్చిమ రాజ్యాల మధ్య వైఖరి క్రమంగా సడలుతూ ఉన్నదని ప్రధాని నెహ్రూ వివరణ

నదీజలాల సమస్య

నేడే మహారాష్ట్రతో కేంద్ర మంత్రుల చర్చలు

బొంబాయి, ఫిబ్రవరి 7 (పి.టి.ఐ)

కృష్ణా, గోదావరి నదీజలాల విషయంపై కేంద్ర ప్రభుత్వానికి మహారాష్ట్ర ప్రభుత్వానికి మధ్య రేపు ఇక్కడ ఉన్నత స్థాయి చర్చలు ప్రారంభమవుతాయి. గుల్వాతీ కమిషన్ నివేదిక ఆధారంగా ఈచర్చలు జరుగుతాయి.

కేంద్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహిస్తారు. ఈ ప్రతినిధి వర్గంలో శ్రీ ఇ. వి. అలగేశన్, సీనియర్ అధికారులు పడుగురూ ఉంటారు.

ఈ చర్చలు శనివారంనాడు కూడా కొనసాగుతాయి.

కేంద్ర ప్రభుత్వ ప్రతినిధివర్గ ప్రతిపాదన లెట్టివో మహారాష్ట్ర ప్రభుత్వానికి తెలియనని కాబినెట్ ప్రతినిధి ఒకరు అన్నారు.

మన దేశసంపద అమూల్యమైనది దానిని వృధాచేయకండి, వృధాచేసి విచారించకండి

చైనా రష్యాల మధ్య స్పర్థలు తీవ్రంగా ఉన్నవని వ్యాఖ్య

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7 (పి. టి. ఐ.)

అంతర్జాతీయ కమ్యూనిస్టు కూటంలోను ఇటు పశ్చిమ రాజ్యాల కూటంలోను కూడా నానాటికి అధికమౌతున్న అభిప్రాయభేదాలవల్ల ప్రచ్ఛన్న యుద్ధం స్వరూపమే మార్పు చేయబడుతున్నదని ప్రధాని నెహ్రూ నేడిక్కడ అన్నారు.

చైనా రష్యాల మధ్య గల విభేదాలు తీవ్రమైన దని శ్రీ నెహ్రూ అన్నారు అదేవిధంగా పశ్చిమ రాజ్యాల కూటంలో కూడా పరస్పర విభేదాలు తలెత్తుతున్నాయనీ, అమెరికా రష్యాలు పరస్పర మైత్రికోసం కూడా యత్నాలుసాగుతున్నాయనీ ప్రధాని నెహ్రూ వివరించారు.

రెండు కూటాలలోని అగ్రరాజ్యాలు ప్రబల ప్రత్యర్థులుగా పరస్పరోన్ముఖులై నిలచిన స్థితిలోనే మార్పులు కలుగుతున్నట్టు తెలుతున్నదని ప్రధాని నెహ్రూ అన్నారు.

కాంగ్రెస్ సేవాదళ్ ప్రదేశ్ ఆఫీసు వర్ధంతి సమావేశంలో ప్రసంగిస్తూ ప్రధాని నెహ్రూ పై విధంగా అన్నారు. వీరిక్కడ ప్రస్తుతం శిక్షణ పొందుతున్నారు.

ఇండియా పై చైనా జరిపిన దండయాత్ర రష్యాకు సమ్మతం కానదేనని సుస్పష్టం, "చైనా రష్యా రెండు దేశాలు ఏకకూటానికి చెంది ఉన్నప్పటికి సరిహద్దు సంఘర్షణ కారణంగా మనవట్ల రష్యాయికల మైత్రీ భావం తగ్గలేదని ప్రధాని నెహ్రూ అన్నారు.

నూతన పరిణామాలు

నానాటికి నూత్నరూపాయలుదాలుస్తున్న ప్రపంచ రాజకీయాలను వాటి పర్యవసానాలను అవగాహన చేసుకోవడానికి యత్నించ వలసిందని సేవాదళ్ అధిపర్లకు ప్రధాని నెహ్రూ విజ్ఞప్తి చేసారు.

"మన తటస్థవిధానం సరియైన దనీ కాలాను గత సరిణామాలే రుజువు చేస్తాయి. అందువల్ల దానిని మనం కొనసాగించవలసి ఉన్నది"అని ఆయన అన్నారు.

చైనా దండయాత్ర నెదుర్కొనడంలో సాయంచేసిన దేశాలపట్ల ఇండియాకు కృతజ్ఞతాభావం ఉన్నదని ఆయన అన్నారు, "మన మిత్రుల నుంచి సహాయం పొందాము, అవసరాన్నిబట్టి మరి సహాయం కోరుతుంటాము" అని ప్రధాని అన్నారు.

కాని విదేశీయ సహాయంపై అధికంగా ఆధారపడే ధోరణి ప్రమాదకరమని ఆయన హెచ్చరిక చేశారు.

అప్రమత్తత అత్యవసరం

యుద్ధవివరణ ప్రసారమిస్తూ సెప్టెంబర్ రెవ తేదీ తరువాత ఆక్రమించిన ప్రాంతాలన్నిటి నుంచి చైనీయులు పూర్తిగా వైదొలగారని , కాబినెట్ ముందు వారే మీ చేస్తారా నేది యెవరూ చెప్పజాలరని అందుచేత మనం అనవరతం అప్రమత్తంగానే ఉండడం అత్యావశ్యకమని ప్రధాని నెహ్రూ అన్నారు.

యుద్ధంలో నష్టాలు ఓటమిగా భావించరాదు

యుద్ధంలో మనకు కలిగిన నష్టాలను మనదేశం ఓటమిగా భావించరాదనీ అలా చేయడంవాటిని కొండంతలుగా చిత్రించు కోవడమేగానీ, అదే విధంగా వాటి పూర్తిగా పట్టించుకోకపోవడం కూడా అవివేకమే అని ప్రధాని అన్నారు. పరిస్థితిని సక్రమంగా పరిశీలించి దాని పర్యవసానాలను క్రమించాలని ఆయన అన్నారు.

దేశంలోనే రక్షణసామగ్రుల ఉత్పత్తి ప్రధానం

రక్షణ పాటవాన్ని పెంపొందించుకోవలసినఅగత్యాన్ని వివరిస్తూ సైన్యాలకు అవసరమైన సామగ్రులను వీలైనంత వరకు మన దేశంలోనే ఉత్పత్తి చేసుకోవడం దానికి మార్గమని ఆయన అన్నారు.

ఆయుధాలు తదితర రక్షణసామగ్రుల విషయంలో దేశాన్ని స్వయంసమృద్ధం చేయడానికి చర్యలు గైకొనడం జరుగుతున్నట్టు ఆయన పేర్కొన్నారు.

పౌర రక్షణకై అవసరమైన చర్యలు మాత్రమే వక్రమ పద్ధతులలో గైకొనాలని ఆయన అన్నారు.

ఈ నెల 2 వ తేదీ నుండి 5 వ తేదీ వరకు కేంద్ర హోం మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి అండమాన్, నికోబార్ దీవులలో పర్యటన జరిపినప్పుడు పోర్ట్ బ్లెయర్‌లో కొత్త నీటి సరఫరా పథకానికి ప్రారంభోత్సవం జరిపినప్పటి దృశ్యం

మోపీ సభలో పాక్ ప్రతినిధి భారత వ్యతిరేక ప్రసంగానికి ఆక్షేపణ

మోపీ. ఫిబ్రవరి 7 (పి టి ఐ.)

కాశ్మీర్ సమస్యను, చైనా, భారత సరిహద్దు వివాదాన్ని ఆమూలాగ్రంగా చర్చకు తేవడానికి యత్నిస్తూ నేటి సమావేశంలో పాకిస్తాన్ ప్రతినిధి చేసిన ప్రసంగంపట్ల ఇండియా ఆసియా ఫికా సమైక్యతా మహాసభ అధ్యక్షునికి ఆక్షేపణ తెలిపినది.

పాకిస్తాని ప్రతినిధి మాట్లాడుతూ కరాచీలో ఇండియా పాకిస్తాన్ చర్చలు ప్రారంభం కానున్న సమయంలో ఈ మహాసభ కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి తొలి చర్యగా ఆక్రమిత కాశ్మీర్ తోసహా జమ్మూకాశ్మీర్ అంతటికీ కలిపి ఒక ప్రభుత్వం ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనను బలపరచాలని కోరారు. షేక్ అబ్దుల్లాను నిర్నిబంధంగా వదిలేయాలన్న కోర్కెను కూడా మహాసభ బలపరచాలన్నారు.

ఇండియాపై చైనా దురాక్రమణ గురించి ప్రస్తావిస్తూ భారత భూభాగం నుండి ఉపసంహరించుకొని చైనా తన గొప్పతనాన్ని ప్రదర్శించినదని పాకిస్తాన్ ప్రతినిధి అన్నారు. చైనా, పాకిస్తాన్‌ల సరిహద్దు సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకొన్నందుకు ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్‌కూ ప్రధాని చౌఎన్-లైకూ పాక్ ప్రతినిధి జోహార్లు సమర్పించారు.

కాశ్మీర్ సమస్యనూ, భారత,చైనా వివాదాన్ని చాలా మొరటు పద్ధతిలో పాకిస్తాన్ ప్రతినిధి వర్గం ఇప్పుడు తీసుకు వచ్చినదనీ, వీలయినంత సమర్థవంతంగా భారత ప్రతినిధి వర్గం దీనికి సమాధాన మిస్తుందని భారత ప్రతినిధులు అన్నారు.

"దీనికి నిర్మాణాలు ఏమీలేవు" అని డాక్టర్ గోపాల్ సింగ్, భారత ప్రతినిధి వర్గంలోని పార్లమెంటు సభ్యుడూ విలేకరులతో అన్నారు.

ఎ. ఎఫ్. పి. విలేఖరి ఇలా తెలుపుతున్నారు.

పాకిస్తాన్ ప్రతినిధి సమద్ ఖాన్ కాశ్మీర్ సమస్యను తీసుకురావడంతో ప్రతినిధులు ఆశ్చర్యపోయారు. "భారత పాకిస్తాన్ ఉపఖండశాంతి, భద్రతలకు ప్రమాదకరమైన సమస్య" అని కాశ్మీర్ సమస్యపై పాక్ ప్రతినిధి అన్నారు.

"ఇచ్చట హారిలో చౌఎన్-లై గొప్ప మార్క్సిస్టే" అని ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్ భావిస్తున్నారని పాకిస్తాన్ ప్రతినిధి అన్నారు, చౌఎన్-లైకి తదితరంగా జోహార్లు సమర్పించడం పెక్కుమంది ప్రతినిధులకు చిత్రంగా తోచింది. వలసతత్వమూ సామ్రాజ్య తత్వమూ సరూపంలో ఉన్నప్పటికీ వజాతి అనుసరిస్తున్నానాటికి తమదేశం వ్యతిరేకమేనని ప్రాక్ ప్రతినిధిఅన్నారు. ప్రపంచంలోని సైనిక బలగాలలో సమానతను తొలగించేసే సైనిక సహకారానికీ అన్నిరూపాలలోని సైనిక కూటములకూ, ఆర్థిక, రాజకీయసంఘాలకూ తమదేశం వ్యతిరేకమని ఆయన అన్నారు.

చైనా ప్రతినిధి విన్న మూచించిన సవ్యూహత్ ప్రతిపాదనను పాక్ ప్రతినిధి శ్లాఘించారు. ప్రభుత్వస్థాయిలో ఆసియా, ఆఫ్రికా రాజ్యాల ద్వితీయ మహాసభ జరగాలనే విజ్ఞప్తిని కూడా ఆయన సమర్థించారు.

చైనా ఆక్షేపణ

మోపీ (టాంగనికా,) ఫిబ్రవరి 7 (పి టి. ఐ.)

ఆసియాఫ్రికా ఐక్యతా మహాసభ ప్రారంభ సమావేశంలో భారత ప్రతినిధి వర్గం ఇండియాపై చైనా దురాక్రమణను గురించి ప్రస్తావించడం ఇక్కడ చైనీస్ రాయబారి భారత హైకమిషనర్ కుదుర్చుకొన్న అంగీకారానికి విరుద్ధంగా ఉన్నదంటూ చైనీస్ ప్రతినిధి వర్గం నిన్న పరాభవానికి ఆక్షేపణ తెలిపినది.

ఇండియా చైనా వివాదంపై ఎటువంటి ప్రస్తావన తీసుకురాగూడదని చైనా రాయబారి, భారత హైకమిషనర్ అంగీకారం కుదుర్చుకొన్నారని చైనా ప్రతినిధివర్గం చెబుతున్నది.

భారత ప్రతినిధి వర్గానికి సమాధానమివ్వడానికి తమకు అవకాశం ఇవ్వాలని చైనా కోరుతున్నది. కాని నియమాల ప్రకారంఅటువంటిఅవకాశం లేదు.

ఈ మహాసభ అనధికారికమైనందువల్ల దీనికి భారత హైకమిషనర్‌కు ఎటువంటి సంబంధం లేనప్పటికీ అకారణంగా అయన పేరును వివాదంలోకి లాగినందుకు ఇక్కడి సరిశీలకులు విచారాన్ని ప్రకటించారు.

నేడో రేపో మహాసభ రాజకీయ కమిటీలో ఇండియాకాని, మరే ఇతర దేశంకాని చైనా ఇండియా సరిహద్దు వివాదంపై నిర్దిష్ట నిర్మాణం గీసి తీసుకురాకుండా చేతులకట్టి వేయడమే ఈ చర్యలో చైనా ఉద్దేశ్యమని వారు భావిస్తున్నారు.

ఇండియామరెన్నడూ పూర్వపు దేశం కాజాలదు

పాట్నా కాంగ్రెస్ కార్యకర్తల సభలో శ్రీ నందా ప్రకటన

పాట్నా. ఫిబ్రవరి 7 (పి టి ఐ.)

కేంద్రపణాళికా శాఖ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా ఇక్కడ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ ఇటీవల ఉత్పన్నమైన సంక్షోభంవల్ల దేశంలో ప్రధానమైన మార్పులు కలిగాయని, అత్యవసర పరిస్థితి పరిసమాప్తి అనంతరం కూడా దేశం అట్లే ఉండదని అన్నారు. అయితే ఈ మార్పుల ఫలితాలు మంచివైనా కావచ్చు లేక చెడ్డవైనా కావచ్చు, కాంగ్రెసు కార్యకర్తలు మాత్రం సేవ త్యాగాలవల్ల పత్రములితాలు సాధించడానికి ప్రయత్నించాలని శ్రీ నందా అన్నారు.

దేశ బాధ్యతను భరించ గలిగిన ఏకైక సంస్థ కాంగ్రెసేనని, కాంగ్రెసు తనపై గల బాధ్యతను సక్రమంగా నిర్వర్తించ గలగాలంటే ముందు కాంగ్రెస్ కార్యకర్తలు ఇల్లు చక్కబెట్టుకోవానికి పూనుకోవడం అవసరమని ఆయన అన్నారు.

స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత కాంగ్రెస్ సంస్థ సైద్ధాంతిక భూమిక నుండి చాలాదూరం వెళ్ళిపోయిందనీ, మహాత్మా గాంధీ సూచించిన కార్యక్రమాన్ని చేపట్టడానికి కాంగ్రెసు ఈ నాడు కొంత లెనుకకే వెళ్ళవలసి ఉంటుందనీ శ్రీ నందా అన్నారు.

కాంగ్రెసు ప్రభుత్వాలు ఏర్పడిన తరువాత కాంగ్రెసు కార్యకర్తలు ఇక ప్రజలలో పనిచేయవలసిన అవసరం లేదని భావిస్తున్నారు. కాంగ్రెసుకార్యకర్తలు ఈ వైఖరిని విడనాడి, ప్రజా శ్రేయస్సుకోసం పాటుపడటం ఎంతైనా అవసరమని ఆయన అన్నారు.

బియ్యం అధికోత్పత్తికి కేంద్ర పథకం

11 రాష్ట్రాలలోని 47 జిల్లాలలో అమలుకు నిర్ణయం

కలకత్తా, ఫిబ్రవరి 7 (పి టి, ఐ)

11 రాష్ట్రాలలోని 47 జిల్లాలలో వరి సంటను అధికంగా పండించేందుకు కృషి జరపాలని నిర్ణయించారు.

ఆంధ్రప్రదేశ్ లోని నెల్లూరు, కృష్ణా గుంటూరు, గోదావరి గుంటూరు జిల్లాలు ఆ జాబితాలో ఉన్నాయి

సర్దార్ స్వరణ్ సింగ్ కరాచీ చేరిక

కాశ్మీర్ సమస్య పరిష్కారం సాధించే వరకు యత్నాలు విరమించబోమని ప్రకటన

కరాచీ. ఫిబ్రవరి 7

కాశ్మీర్ సమస్య పరిష్కార సాధనకై ఇండియా పాకిస్తాన్‌ల మధ్య రేపు ఇక్కడ ప్రారంభం కానున్న చర్చలలో పాల్గొనే నిమిత్తం భారత ప్రతినిధివర్గ నాయకుడు సర్దార్ స్వరణ్ సింగ్ నేటి మధ్యాహ్నం ఇక్కడికి వచ్చారు. లోగడ న్యూఢిల్లీలో చర్చలు జరిగిన ప్పుడు దస్కంచకుండా వదిలిన అంశాలను మరల చర్చించగలమని సర్దార్ స్వరణ్ సింగ్ పత్రికా విలేకరులతో అన్నారు.

లోగడ, రావల్పిండి, న్యూఢిల్లీలో జరిగిన చర్చలలో కాశ్మీర్ సమస్య పరిష్కార సాధనలో కొంత అభివృద్ధిని సాధించగలిగామనీ, ఈ సమస్యను పరిష్కరించే విషయంలో ఉభయ దేశాల మధ్య ఉన్న వ్యత్యాసాలు కొంతవరకు తగ్గిపోయినవనీ ఆయన అన్నారు.

చర్చలు ఇంతటితో సమాప్తి కాగ అవా లేక మరో సమావేశం జరిగే అవకాశం ఏమైనా ఉన్నదాఅని పత్రికా విలేకరులు ప్రశ్నించగా, పరిష్కారం కుదిరేవరకు యత్నాలు సాగిస్తామని ఆయన అన్నారు.

పాకిస్తాన్ నూతన విదేశాంగ మంత్రిగా పదవీ స్వీకారం చేసిన శ్రీ భుట్టో హాయాంలో ఇండియా పాకిస్తాన్‌ల మధ్య సంబంధాలు ఇతోధికంగా సంపొందగలవనే ఆశాభావాన్ని సర్దార్ స్వరణ్ సింగ్ వ్యక్తం చేసారు.

కాశ్మీర్ చర్చల తొలిఘట్టం పరిసమాప్తమైనప్పుడు, శ్రీ భుట్టో ఇద్దరు కలిసి చేసిన ప్రకటనపట్ల అసంతృప్తి వెలిబుచ్చారని, కూడా భారత ప్రతినిధివర్గ నాయకుడు పేర్కొన్నారు.

తమ విజ్ఞప్తికి అనుకూలత ధ్యేయకమైనదనీ, ఉద్రిక్తత పడలించడానికి దోహదకారి అయినదనీ సర్దార్ స్వరణ్ సింగ్ అన్నారు.

సంప్రదింపులవిషయంపై విమర్శిస్తూ డాన్ పత్రిక వ్రాసిన సంపాదకీయం చదివారా అని ఒక విలేకరి ప్రశ్నించగా "చదవలేద"ని ఆయన సమాధానమిచ్చారు. ఆయన ఇంకా ఇలా అన్నారు: "అది బాగుంటే సంతోషమే విమర్శ నాత్మకంగ ఉన్నా వారు బాధ లేదు"

సర్దార్ స్వరణ్‌సింగ్, పత్రికా ప్రతినిధి వర్గంలోని ఇతర సభ్యులు, పాకిస్తాన్‌లోని భారత హైకమిషనర్ శ్రీ జి. పార్థసారథి నిర్ణీత సమయానికి 35 నిముషాల ముందుగానే ఇక్కడకు వచ్చారు.

జిన్నా సమాధిపై సర్దార్ స్వరణ్ సింగ్ రేపు ఉదయం పుష్పగుచ్ఛాన్ని ఉంచుతారు. ఆ తరువాత శ్రీ భుట్టోతో సమావేశ మవుతారు.

ఢిల్లీలోవీడ్కోలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7 (యు. యన్. ఐ)

కేంద్ర రైల్వేల మంత్రి, భారత ప్రతినిధి వర్గ నాయకుడు, సర్దార్ స్వరణ్ సింగ్, యితర సభ్యులతోసహా, కాశ్మీర్ సమస్యపై పాకిస్తాన్‌తో మూడవ వరుస సంభాషణలను జరిపే నిమిత్తం నేటి ఉదయం ఢిల్లీ నుండి విమానంలో కరాచీకి బయలుదేరి వెళ్లారు.

ఈ ప్రతినిధి వర్గంలో కామన్వెల్త్ వ్యవహారాల కార్యదర్శి శ్రీ. వై. డి. గుణ్‌దేవియా కూడా ఉన్నారు.

"ఈ సంభాషణలు ఆశాజనకంగా

(మిగతా 6 వ పేజీలో)

రక్షణ పరిశ్రమల ఏర్పాటులో రాజకీయ ఒత్తిడికి తొంగటం జరగదు

శ్రీ కె. రఘురామయ్య విస్పష్ట ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 7

రక్షణ పరిశ్రమల ఏర్పాటు విషయంలో రాజకీయ వత్తిడికి లొంగడం జరుగదని రక్షణ ఉత్పత్తి శాఖమంత్రి శ్రీ కొత్త రఘురామయ్య నేడు ఇక్కడ అన్నారు.

నేడు ఇక్కడ పత్రికా ప్రతినిధులతో సంభాషిస్తూ ఆయనపై విధంగాఅన్నారు.

దేశ శ్రేయస్సు, సాంకేతిక పదుపాయాలను పరిశీలించి మాత్రమే పరిశ్రమలను ఎక్కడ ఏర్పాటు చేయాలనేది నిర్ణయించడం జరుగుతుందని ఆయన అన్నారు.

కూనపతి లక్ష్యం కావడం, నీరు, విద్యుచ్ఛక్తి, సాంకేతిక నైపుణ్యం మరి పదార్థాలు, అనుబంధ పరిశ్రమల ఆధారంతో ఎక్కడ పరిశ్రమలఏర్పాటు చేయలనేది నిర్ణయించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ సౌకర్యాలు అన్నికలి పరిదేశాలలోనమై తమ శాఖ పరిశీలిస్తున్నదని ఆయన అన్నారు.

రక్షణ ఉత్పత్తిని అధికంచేసేనిమిత్తం దేశంలోని వైజ్ఞానిక, సాంకేతిక పరిశోధనా సంస్థలనూ, మేధాసంపత్తినీ వినియోగించుకోవాలని రక్షణఉత్పత్తి శాఖ అతురత చూపుతున్నదని శ్రీ రఘురామయ్య అన్నారు. రక్షణ రంగంలో వైజ్ఞానిక, సాంకేతిక పురోగతిని వినియోగించుకోవడమే కాక మిత్తం విదేశాలనుంచి సాంకేతిక సహకారాన్ని కూడా సంపాదిస్తున్నామని ఆయన అన్నారు. రక్షణశాఖకు స్వంత పరిశోధన సంస్థలు ఉన్నాయనీ, ఇతరసంస్థలతో అవి సంబంధాలు నెలకొల్పుకొన్నాయనీ ఆయన అన్నారు.

తటస్థ విధానమే అనుసరణీయం

రక్షణ పరిశ్రమలకూ, ఉత్పత్తికీ మన తటస్థ విధానం అడ్డుపస్తుందనడం పొరపాటని ఒక విలేఖరి ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. తటస్థ విధానాన్ని లోగడ విమర్శించిన వారే ఇప్పుడు దాని సమర్థిస్తున్నారని ఆయన అన్నారు. మన అవసరాలకూ, చరిత్రకూ, సంప్రదాయాలకూ అదర్శాలకూ ఈ విధానం అనుగుణ్యమైనదని ఆయన అన్నారు.

వగరంలోని ప్రాగాటూల్స్ కార్పొరేషన్‌ను రక్షణ ఉత్పత్తి అవసరాలకు వినియోగించుకోవాలని ప్రభుత్వం ఆశిస్తున్నదని ఆయన అన్నారు. ఆ మాటకు వస్తే పబ్లిక్, ప్రయివేట్ రంగాలలోని ఏ పారిశ్రామిక సంస్థనయినా అవసరాల సిద్ధికి వినియోగించుకోవాలని, ప్రభుత్వం భావిస్తున్నదని ఆయన అన్నారు. ప్రాగాటూల్స్ కార్పొరేషన్ ప్రభుత్వ రంగంలోనిది. దేశభద్రతకు సంబంధించిన విషయాలని కూడా చూపకుండా తాము కొన్ని సాధారణ విషయాలను వెల్లడిస్తున్నానే పత్రికల విమర్శలను ప్రస్తావిస్తూ, పార్లమెంటులో చెప్పని విషయాన్ని దేనినీ తాము వెల్లడించలేదని ఆయన అన్నారు.

కృష్ణా, గుంటూరు జిల్లాలలో కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పంజి వయ్యతోపాటు పర్యటించి శ్రీ రఘురామయ్య నేడే నగరానికి వచ్చారు. ఫలక్‌నుమావద్దనున్న డిఫెన్స్ ఎలక్ట్రానిక్స్ లేబరేటరీస్‌ను మంత్రి శ్రీ రఘురామయ్య సందర్శించారు. పరిశోధన సైంటిస్టు డాక్టర్ యస్. భగవంతం కూడా ఆయనవెంట వున్నారు. లేబరేటరీస్ కార్యకలాపాలపట్ల శ్రీ రఘురామయ్య తమ సంతృప్తిప్రకటించారు.

కాంగ్రెసు అధ్యక్షుడు రాష్ట్రంలో పర్యటిస్తున్న సందర్భంలో నేలాది ప్రజలు స్వాగతమిచ్చి అపూర్వమైన అదరణ చూపారని ఆయన అన్నారు.

తాజావార్తలు

మోపి టాంగనికా ఫిబ్రవరి 7 (రాయిటర్)

భారత, చైనా సరిహద్దు వివాదానికి సంబంధించిన తీర్మానాన్ని చర్చ నియాళల నుండి తొలగించి నందుకు నిరసనగా ఆసియా. ఆఫ్రికా రాజ్యాల మహాసభ నుండి భారత ప్రతినిధి వర్గం నిష్క్రమించింది.

* * *

లాసేన్ (స్విట్జర్లాండ్) ఫిబ్రవరి 7 (రాయిటర్)

ఒలంపిక్ క్రీడోత్సవాలనుండి ఇండొనేషియాను నిర్వధికంగా బహిష్కరిస్తూ అంతర్జాతీయ ఒలంపిక్ కమిటీ ఎగ్జిక్యూటివ్ బోర్డు నిర్ణయించింది.

కాశ్మీర్ సమస్య:

పాకిస్తాన్ ప్లెబిసైట్ ప్రతిపాదనవదులుకోవచ్చునట

రావల్పిండి. ఫిబ్రవరి 7

కాశ్మీర్‌లో ప్లెబిసైట్ జరపాలనే ప్రతిపాదనను పాకిస్తాన్ ఉపసంహరించుకోగలదని ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్ అన్నట్లు తెలుస్తున్నది.

రేపు శుక్రవారంనాడు కరాచీలో చర్చలు ప్రారంభమైనప్పుడు పాకిస్తాన్ దేమినహాయింపును సూచించగలదని ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్ తనతో చెప్పినట్టు షేమసల్ బ్రాడ్‌కాస్టింగ్ కంపెనీప్రతినిధి వెల్స్ హోగాన్ తెలియచేసారు.

మరక పడకూడదు...చెడగొట్టకూడదు!



కాలియుండే సిగరెటను ఏ కర్ర పామాను మీదనూ వేయకుండుట, లేదా ఏ శృంగారముగ నున్న బల్లమీదనైనా నొక్కి ఆర్పకుండుట అవశ్యకమైన మర్యాద. ఏష్ట్రే దగ్గరుంచుకోండి, మీయ బల్లమీద కాలిన తొట్టెనుగాని లేక చదవరాని పీటమీద మట్టిరంగు మరక గాని కలిగించకుండా వుండగలరు.

ధూమపానమునను, బహూకరించుటకు మంచి ఆహ్లాదకరమైనవి

పనామా

ఇవి చివరి దమ్ము వరకూ మంచివి

ప్రత్యేక తయారీదారు కర్తలు: గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ లండన్.సి.6.

భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో గొప్ప జాతీయ సంస్థ

Gowans' Advtg.

పంచాంగం

శుక్రవారం
8-2-1963

శ్రీ శుభకృత్ సంవ మాఘ శుద్ధ పౌర్ణమి రాత్రి 8-28 వరకు. ఆశ్లేష తెల్లవారుజామున 4-32 వరకు వర్జం సాయంత్రం 4-37 మొదలు 6-18వరకు
దుర్ముహూర్తం పౌర్ణమి

వ్యాపారస్థులకు:- వెండిబంగారాలు నిలకడ ప్రతి నూలు తేజి నూనెదినుసులు తేజి. బెల్లం. కందులు తేజి.

రైతులకు:- మరణయోగము. డుట వ్యవసాయపు పనులకు ప్రతికూలము

మంచిరెడ్డులు:- ప్రయాణాలకు గృహమార్పులకు,డబ్బుయిచ్చి పుచ్చుకోవడాలకు, సిరాస్తి లావాదేవీలకు, అగ్రిమెంట్లు, కాంట్రాక్టులకు నూతన ప్రయత్నాలకు, పెట్టుబడులకు మంచిది కాదు. బంధుమిత్రులతో కలహసూచనలున్నవి.

అదృష్ట సంఖ్యలు:- 5-1-6.

ఆంధ్రభూమి

శుక్రవారం ఫిబ్రవరి 8, 1963

మోషీ సమావేశం

నేతి బీరకాయ పేర్లు అంతర్జాతీయ రాజకీయాలలో వరిపాటిగా వినవస్తూంటాయి. "ఆఫ్రికా-ఆసియా సమైక్య మహాసభ"అనే ఉదాత్తమైన నామధేయం క్రింద మోషీ (టాంగనైకా)లో ప్రస్తుతం జరుగుతున్న సమావేశం అటువంటింది. "సమైక్యం" అనే మాటకు ఆ నామధేయంతో అన్వయం కుదరదు. పాల్గొనే దేశాల ప్రతినిధుల ప్రేరణలు, ఉద్దేశాలు చిత్ర విచిత్రంగా ఉంటాయి. సమావేశపు రచ్చబండను సాకుగా తీసుకుని తమతమ కలహాలను అక్కడ చర్చిస్తారు. వలస విధానాన్ని వ్యతిరేకించడం మినహాయిస్తే ఆసియా-ఆఫ్రికా రాజ్యాలకు ఉమ్మడి ఆదర్శాలంటూ ఏవీ లేవు. వలసవిధానం క్రమంగా దానంతటదే అస్తమిస్తున్నది. ఆ భాళీని భర్తీ చేయాలని కొత్త సామ్రాజ్యవాద దేశమైన కమ్యూనిస్టు చైనా ప్రయత్నిస్తున్నది.

ఉమ్మడి ఆదర్శాలు లేకపోగా యీ రాజ్యాల స్వప్రయోజనాలు ఒకదానికొకటి చుక్కెదురు. కొద్దిపాటి తేడాలతో అన్నీ వెనుకబడిన దేశాలే కాబట్టి పశ్చిమ రాజ్యాల ఆరిక సహాయం కోసం లోలోపల పోటీ పడుతూ. పైకి ఏవేవో నీతులు వల్లిస్తూంటాయి. ఆ గజిబిజి అటుంచి, భారతదేశం దృష్ట్యా మోషీ సమావేశాన్ని పరిశీలిస్తే అలాంటి సమావేశాలు ఎంత నిరుపయోగమో విదితమవుతుంది. కొలంబో ప్రతిపాదనల ప్రసక్తి వచ్చింది గాని, ఇండియాపై చైనా దురాక్రమణ చేసిందని ధైర్యంగా ప్రతినిధు లెవరూ అనలేక పోయారు. ఇండియా పట్ల అందరికీ సానుభూతి ఉందట! రుజువేమిటంటే. కొలంబో రాజ్యాల ప్రతిపాదనలను అంగీకరించవలసిందని చైనాను కోరుతూ ఒక తీర్మానం ఆమోదించే అవకాశం ఉందట. ఐతే అవకాశం యిచ్చామంతనాలస్థాయిలోనే ఉందనీ చివరకు ఏం జరుగుతుందో తెలియదనీ— ఒక హంసపాదు. ఘోరాతి ఘోరంగా జరిగిన దురాక్రమణను ఖండించే పాటి నైతిక ధైర్యం కూడా ఆఫ్రికా-ఆసియా దేశ ప్రతినిధులకు లోపించినప్పుడు. సమావేశ ఫలితాలేలా ఉంటాయి?

అదేలా ఉండగా మోషీ సమావేశంలో పాల్గొంటున్న పాకిస్తాన్ ప్రతినిధుల వైఖరి కూడా గమనించ తగినది. కాశ్మీర్ సగాయిదాను వాళ్లు మోసుకు వచ్చారు. విచిత్రమేమంటే పాక్ ఆక్రమిత కాశ్మీర్ ప్రతినిధులకు కూడా సమావేశంలో చోటుంది. ఆ ప్రతినిధులు పాడిన పల్లవి ఏమంటే కాశ్మీర్ సమస్య ఉపఖండం శాంతికి భంగం కలిగించవచ్చునట. కాశ్మీర్ రెండు విభాగాలకూ కలిపి ఉమ్మడిగా ఒక తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలట. షేక్ అబ్దుల్లాను తక్షణం విడుదల చేయాలట ఇండియా మీద ధ్వజమెత్తుతూ పాక్ ప్రతినిధులు చైనాను తెగ మెచ్చుకున్నారు. పాకిస్తాన్-చైనాల మధ్య సరిహద్దును నిర్ణయించడంలో చౌ ఎన్-లై ఎంతో విజ్ఞతనూ స్నేహభావాన్ని ప్రదర్శించారట. పాకిస్తాన్ ప్రతినిధి ఉపన్యాసంలో కొలంబో ప్రతిపాదనల ప్రసక్తి లేదు, చైనా దాడి సంగతి అసలు లేదు. తన దేశ స్వప్రయోజనాలేవో ఆ ప్రతినిధి చూసుకున్నాడు.

ఇటు మన దేశంలోని పత్రికలు చూడబోతే, మోషీలో కమ్యూనిస్టు చైనాకు శృంగభంగం కలిగిందని అప్పుడే వ్రాసేస్తున్నాయి. సమావేశం ఎలా ముగుస్తుందో తెలియదు. ఎటువంటి తీర్మానాలు ఆమోదిస బడతాయో అంతకన్న తెలియదు. ఎక్కడ ఏ చిన్న మందహాసం కనబడినా, అదే చాలుననుకుని అల్ప సంతోషంతో ఉక్కిరి బిక్కిరి అవుతున్నాము.

ఆఫ్రికా ఆసియా రాజ్యాల సమైక్యత అనేది ఆకారం లేని మబ్బులాంటిది. క్షణక్షణం మారుతూంటుంది. ఆ నినాదాన్ని మాత్రం కొన్ని దేశాలు గడుసుగా వాడుకుంటాయి. ఇండియా-చైనాలమధ్య రాజీ కుదర్చడానికి సమావేశం ఏర్పాటుచేసి అట్టహాసం చేసిన కొలంబో ప్రభుత్వం గురించి లండన్ నుండి ఒక వార్త వెలువడింది. పాశ్చాత్య సామ్రాజ్యవాదుల దౌత్య కార్యాలయాలనుండి అయితే అలాంటి వార్తలను ఆ దుర్మార్గులు పుట్టిస్తున్నారని తోసిపారెయ్యవచ్చును. కాని సోవియట్ కూటమికి చెందిన దౌత్య కార్యాలయాల పెద్దలే ఒక రహస్య నివేదికను పరిశీలిస్తున్నారట. వారికి అందిన సమాచారం ప్రకారం, సిలోన్ లో ఒక నౌకాశ్రయాన్ని సంపాదించడానికి కమ్యూనిస్టు చైనా మంతనాలు జరుపుతున్నదట. సిలోన్ గనక నౌకాశ్రయమిస్తే అందుకు బదులుగా చైనా ఆర్థిక సహాయం చేస్తుందట. శ్రీమతి బండార నాయకే జనవరిలో చైనా వెళ్లినప్పుడు యీ చర్చలు జరిగాయని లండన్‌లో సోవియట్ కూటపు రాజ్యాల ప్రతినిధులకు విశ్వసనీయమైన రిపోర్టులు అందాయట. అంచేత వాళ్లు కూడా ఆందోళన పడుతున్నారు. ఆఫ్రికాలో పాశ్చాత్యులు సంపాదించుకోవడానికి చైనా తీవ్ర ప్రయత్నం చేస్తున్నది. అందుకోసం హిందూ మహాసముద్ర ప్రాంతంలో కాలూనడానికి ఒక స్థావరం కావాలి.

అలాంటి అవకాశం చైనాకు సిలోన్ ప్రభుత్వం యిస్తుందా? నిజమో కాదో మనకు తెలియదు లండన్‌లోని సోవియట్ కూటపు రాజ్య ప్రతినిధులు ఆందోళన పడుతున్న మాట మాత్రం నిజం. ఇలాంటి స్వప్రయోజనాలతో సతమత మవుతున్న ఆసియా-ఆఫ్రికా రాజ్యాలకు సమైక్యత ఉండడం, సమష్టి

రాజకీయ పర్యావలోకనం

రక్షణ కృషి : సాంకేతిక అంగబలం

నేటి ప్రపంచం వైజ్ఞానిక సాంకేతిక రంగాలలో సత్వర మార్పులకు గురి అవుతున్నది ఆ రెండు శాస్త్రాల ద్వారానే మానవుడు ఉన్నత జీవన ప్రమాణాలకు. సౌఖ్యవంతమైన జీవితాన్ని సాధించడానికి కృషి చేస్తున్నాడు.

శాంతి సుఖాలకు మూలకందమైన ఆర్థిక పురోభివృద్ధికి అవి ప్రధానసాధనాలైనా ఆధునిక యుద్ధ కృషికి కూడ అవి రెండూ ముఖ్యం ఎలక్ట్రానిక్సు, రాడార్ అణుశక్తి, ఇంజినీరింగు తదితర రంగాలలో సాధించిన అభ్యుదయాల ఫలితంగా సైనిక శాఖలన్నింటికీ బహుక్లిష్టమైన ఆయుధాలు లభిస్తున్నాయి. అట్టి యుద్ధానికి కూడ గతంలో వలెనే ధైర్యసాహసాలు అవసరమైనా వ్యూహరచనా సామర్థ్యం, అయుధ శక్తి కూడా అవసరం.

సాయుధ దళాల ఆయుధాలు, పరికరాల సామర్థ్యం దేశం యొక్క సాంకేతిక పారిశ్రామిక శక్తులమీద ఆధారపడి యున్నది, ఇందుకు అనేక మంది శాస్త్రవేత్తలు, సాంకేతిక శాస్త్రజ్ఞులూ అవసరం.

ఆధునిక యుద్ధం సాయుధ దళాలకే పరిమితమై లేదు యుద్ధ రంగంలోవారిని ధైర్య సాహసాల ప్రోత్సాహానికే గాక వారికి అవసరమైన వాటిని సమకూరా చేయడానికి ప్రజల కృషి కూడ అవసరం. ఈ రెండుబాధ్యతల నిర్వహణకూ శాస్త్రవేత్తలు సాంకేతిక ఉద్యోగుల సహాయం అవసరం. అట్టివారు వివిధ రంగాలలో అనుభవజ్ఞులైన వారు అనేక మంది కావాలి

దేశ రక్షణకూ. రక్షణ ఉత్పత్తుల పెంపుదలకూ యుద్ధ నిర్వహణ పరిశోధనలకూ, సహాయ దళాల సమీకరణకూ శాస్త్రవేత్తలు, వైద్యులు. సహాయ వైద్యదళా సిబ్బంది వృత్తి పనివారు, వృత్తి మేస్త్రీలు వైర్లెస్ ఆపరేటర్లు. అసంఖ్యాకంగా తక్షణం కావాలి.

యుద్ధ కృషికవసరమైన సరుకులను తయారు చేయడానికి దేశంలోని పరిశ్రమలు సంసిద్ధం కావాలి. దేశపురోభివృద్ధికి సాంకేతిక సిబ్బంది అత్యధిక సంఖ్యలో కావాలన్న విషయాన్ని మనం త్వరలోనే తెలుసుకున్నాము.

రచన :
ప్రొఫెసర్ యం.యస్.ధాకర్

ఈ విషయంలో శిక్షణ సౌకర్యాలు కొలది సంవత్సరాలుగా విస్తరింప చేయడం జరుగుతున్నది అయినప్పటికీ కొన్ని తరగతుల సాంకేతిక సిబ్బంది యింకా కొరతగానే వున్నారు. దేశ అత్యవసర పరిస్థితి దృష్ట్యా ఇట్టి వారికి గిరాకీ మరింత పెరిగింది

సాంకేతిక అంగబల వ్యవహారాల సంఘం

సాంకేతిక సిబ్బంది తదితర ప్రత్యేక తరగతుల సిబ్బంది శిక్షణకు ప్రస్తుతం వున్న కార్యాక్రమాలను సమీక్షించి, ఆ కార్యక్రమాల విస్తరణకు చర్యలు సిఫార్సు చేయడానికి మంత్రి మండలి అత్యవసర సంఘం సాంకేతిక అంగబల వ్యవహారాల సంఘాన్ని నెలకొల్పాలని నిర్ణయించింది. ఆ సంఘంలో ఈ క్రింది సిఫార్సులు చేసింది పరిశ్రమలకవసరమైన సాంకేతిక సిబ్బంది కొన్ని ప్రత్యేక రకాల నిపుణ వృత్తి మేస్త్రీలకు స్వల్ప కాలిక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలి. వైద్యవిద్య. వైద్యసిబ్బంది విద్యా కోర్సుల గడువు తగ్గింపు; డప్లామా దార్లకు ప్రత్యేక కోర్సుల ఏర్పాటు; ఇతర రంగాలలో శిక్షణ కార్యక్రమాలలో అవసరమైన మార్పులు చేయడం ప్రస్తుత శిక్షణ కేంద్రాలసామర్థ్యాన్ని పూర్తిగా వినియోగించుకోడం; టర్నర్లు. ఫిట్టర్లు. ఎలక్ట్రీషియన్లు, వైర్లెస్ ఆపరేటర్లు మోటారు డ్రైవర్లు మెకానిక్కులకు శిక్షణ సౌకర్యాల భారీ విస్తరణ; అట్టి సిబ్బందినినియంత్రణలు మెరుగుపరచడం అదనపు శిక్షణ కార్యక్రమాల నిర్వహణకు లోదకులకు శిక్షణ.

ఆ సిఫార్సులను అమలు జరపడానికి కేంద్రంలో యంత్రాంగం ఏర్పాటు చేయబడింది రాష్ట్రంలోని అంగబల వ్యవహారాల సమన్వయానికి కేంద్రంలో సంబంధాలు కలిగివుండడానికి ప్రతి రాష్ట్ర ప్రభుత్వం ఒక సీనియరు ఉద్యోగిని నియమించింది.

వున్న సిబ్బంది పూర్తి వినియోగం

ఈ సిఫార్సులను సత్వరమే అమలు జరపాలి. అప్పుడే అట్టి స్వల్ప కాలంలోనే పరిస్థితి చక్కబడుతుంది. అంగబల కొరత నివారణ గారడీవల్ల సాధ్యమయ్యేది కానందున కొన్ని రంగాలలో యిబ్బందులు ఎదురు రావచ్చును. ఒక్కొక్క రంగంలోని కొరతను ఒక్కొక్క విధంగా తీర్చవల్సి వుంటుంది ఈ చర్యలు కాలక్రమాన పరిమగతా రేవ కాలంలో)

వివిధ-దృక్పథాలు

ఆధునిక నాగరికతతో బాధపడుతున్న చాలామందికి చాలా పాట్లు ఈ కృత్రిమ సుందరతర నగరాలనుంచి దూరంగా పారిపోయి ఏకాంతవిడులతోనో కలిసిపోయి హాయిగా ఊపిరి పీల్చుకొని ముఖ్యంగా మానసిక ఆనారోగ్యాన్ని వదలగొట్టుకోవాలని అనిపిస్తుంది. మనకి నాగరికత పేర్చిన పాశాలు కోకొల్లలు వాటిలో మరీ ముఖ్యమయినవి రెండు ఒకటి నిజాయితీ లేకపోవడంవల్ల మనిషి తననితాను ఇతరులను ఎంత అందంగా వంచించి, ఎంత ఆర్భాటంగా ప్రతకటానికి వీలవుతుందో అనుభవపూర్వకంగా తెలియజూపడం. రెండు స్వార్థం కొసం ప్రపంచాన్నంతా ఎంత ఘోరంగా బలియివ్వడానికి వీలుందో తెలియజెప్పడం.

ఈ మానసిక కాలుష్యాలు వరిపడని అమాయకులు, తెలివితక్కువవారు వాటినుంచి పారిపోదామని ఉవ్విళ్ళూరడంలో విడ్డూరమేముంది?

ప్రపంచంలోని పేరుపడ్డ దేశాలన్నీ నాగరికమైనవే. ఇంతటి నాగరికత కలిగిఉండికూడా, మామూలు మూర్ఖనమ్మకాలు. మూఢ నిజాయితీతో వక్రమతమవుతున్నారనుకునే అవాగరికులు సాధించగలుగుతున్న చాలావిషయాలు, పురోగమిస్తున్నామనుకున్న చాలా దేశాలకు వరిగా కొరుకుడుపడడంలేదు

రష్యాలోను చైనాలోను వ్యవసాయ రీతులలో, ఆనీ పాక్కుల విషయంలో ఎంతగా ప్రయత్నించినా పూర్తి సమష్టి తత్వాన్ని పెంపొందించలేక పోతున్నారు మహా మహా నాయకులే. రష్యాలో పూర్తి సమష్టి వ్యవసాయం అనగానే రైతులలో ఉత్సాహం తగ్గిందట. దానితో కొంత వ్యక్తిగతమైన ఫలసాయానికి వీలు కల్పించవలసి వచ్చిందట. అప్పుడు కూడా రైతులస్వంతతోటలలోమూడు పువ్వులు ఆరుకాయలుకాసే సమష్టి తోటలు ఈసురోమంటూ ఉంటాయట. సమష్టి కేంద్రాలలోని పశువులు బక్కచిక్కిఉంటే, రైతు స్వంతంగా పెంచిన ఒకటి రెండు పశువులు మంచి బలిష్ఠంగా ఉంటాయట. చైనాలోనూ సమష్టి వ్యవసాయంలో శాస్త్రీయం తప్పనిపించలేదట.

అలాంటి పెద్దపెద్ద దేశాలలో వరిస్థితే ఇలావుంటే ఇజ్జాకులవాటి తెగ వారమని చెప్పుకొనే అండమానుదీవుల ప్రజలు ఈ సమష్టి వ్యవసాయాన్ని ఒకసమస్యగా ఎంచాల్సిన అవసరమే లేకుండా అది తమకు పుట్టుకతో వచ్చిన విద్యగా అతిసులభంగా అవలంభించగలుగుతున్నారూ అంటే. వారినుంచి నాగరిక ప్రపంచం నేర్చుకోవలసింది. చాలా వుంది. అదిమాని మనంవారికేదో నాగరికత నేర్పుదాం. వారికి యథాశక్తి సేవచేసి వారినికూడా ఉద్ధరిద్దాం అనుకుంటుంటే పాపంవాళ్ళు "మీ ఉద్ధరింపు మాకవసరంలేదు. మా మానాన మమ్మల్నిలా హాయిగా బ్రతకనివ్వండి" అని వేడుకుంటున్నారు.

స్వచ్ఛమయిన నీరుతాగి స్వచ్ఛమైన ఊపిరి పీల్చుకునే ప్రజలకు కేట ఇల్లని మనసులుండటం సహజమేనని పిస్తోంది. అందుకనేవారు. "మామనసులకు మలినాలంటుకాయి. మీజీవితాలకు మేము దగ్గరగావస్తే, సహకారం స్థానే స్వార్థం తిష్టవేసుకుంటుంది"అంటున్నారు. వెనుకబడారనుకున్నమనుష్యులు భావాలు ముందుకు పోతున్నాయి. విశ్వమంతగా విస్తృత పడుతున్నాయి. అత్యాధునికంగా ముందుకు పోతున్నారనుకున్న మనుషుల భావాలు వెనకకి పరుగిడుతున్నాయి. మరింతగా పీడచ శ్రేయస్కరం.—(రమాదేవి)

రాష్ట్రాల ఆధిపత్యం నుండి కేంద్రానికి రక్షణ

కాంగ్రెస్ పార్టీ నియమావళిని సవరించదలచినట్టు శ్రీ కె. కె. షా ప్రకటన

బెంగుళూరు, ఫిబ్రవరి 7 (పి.టి.ఐ)

ఏ.ఐ.సి.సి. ప్రధానకార్యదర్శి శ్రీ కె. కె. షా ఇక్కడ నిన్న రాత్రి కాంగ్రెస్ కార్యకర్తల సమక్షంలో మాట్లాడుతూ కాంగ్రెస్ నియమావళిని సవరించ వలసిన అగత్యాన్ని గురించి వివరించారు,

ప్రయోజనాలుండడం కుదరని విషయాలు. అందుకే మోషీ సమావేశాల వంటివి ఆదర్శాలను కాపాడలేకపోగా కొన్ని దేశాలకు హాని చేస్తాయి. ఇండియా నేర్చుకోవలసిన గుణపాఠం అదే.

రాష్ట్రాల స్వతంత్ర అధికార ప్రతిపత్తిని పరిరక్షిస్తూనే కేంద్రం రాష్ట్రాలపై సంపూర్ణంగా ఆధారపడకుండా ఉండడానికి వీలుగా కాంగ్రెస్ నియమావళిని మార్చవలసి ఉన్నదని ఆయన సూచించారు,

ప్రతిపాదిత దిశలకొన్ని సవరణలను పొందు పరుస్తూ చిన్న నియమావళి [illegible]

రూడా ఆయన తెలియజేశారు.

పార్టీ నియమావళినిప్పుడు మార్చివేయకపోతే రాష్ట్రాధినేతలు పార్లమెంటు పైనే పరిపాలన సాగించే కాలం కూడా రావచ్చునని ఆయన హెచ్చరించారు, అప్పుడు పార్లమెంటులో వోటు లేక అభిప్రాయ ప్రకటనలాట్లాలవోటు లేక అభిప్రాయ ప్రకటనకాగలదని ఆయన అన్నారు. నియమావళిని ఆ విధంగా మార్చినప్పుడే ప్రధాన ప్రధాన జాతీయ వ్యవహారాలుజరగాడిన సాగుకాయని ఆయన అన్నారు.

కాశ్మీర్ భవితవ్య నిర్ణేతలు అమెరికా, బ్రిటన్ నాయకులుకాదు

జమ్మూ ఫిబ్రవరి 7 (పి.టి.ఐ.)

జమ్మూ కాశ్మీర్ ప్రజలభవితవ్యాన్ని అమెరికన్, బ్రిటిష్ నాయకులెవరూతీర్చి [illegible]

అంగోలాలో కటాంగా ప్రెసిడెంట్ షోంబే

సాలిస్‌బరీ, దక్షిణ రొడీషియా, ఫిబ్రవరి 7. (రాయిటర్)

కటాంగా ప్రెసిడెంటు మొయిసే షోంబే "అంగోలా"లో ఉన్నట్లు నిన్న రాత్రి ఇక్కడ విశ్వసనీయంగా తెలియవచ్చింది.

దక్షిణ రొడీషియా సరిహద్దుకు సమీపంలో ఉన్న కిపూషినుండి నిన్న రాత్రి ఒక చిన్న విమానంలో అయన కాంగో సరిహద్దుకు దగ్గరగా ఉన్న "పెట్జీ రాసేలా" వద్దకు చేరుకున్నారు.

ఆయన అంగోలా వద్దనున్న పెట్జీ రాడాసేజాకు ఎందుకు వెళ్లారో తెలియదు.

కాంగోలోని మలయా సైనికుల రప్పింపు

ఐక్యరాజ్య సమితి న్యూయార్క్, ఫిబ్రవరి 7 (రాయిటర్)

కాంగోలో ఐక్యరాజ్య బలాలతోపాటు తన విధులను నిర్వహిస్తున్న తమసైనిక దళాన్ని తిరిగి పంపించాలని మలయా ఫెడరేషన్ కోరిందని, 780 మందితో గూడిన ఈ దళం వచ్చేకొన్నివారాలలో వెనుకకు పంపబడుతుందని విశ్వసనీయ వర్గాల ద్వారా నిన్న తెలియవచ్చింది.

మలయా ప్రతినిధులు సెక్రటరీ జనరల్ ఉథాంట్‌తో ఈ విషయంపై నిన్న సంప్రదింపులు జరిపారు.

మోషీ ఆసియాఫ్రికా సభ:

కమిటీల వారీగా అంశాల పరిశీలన

మోషీ (టాంగానీకా) ఫిబ్రవరి 7 (ఎ. యఫ్ పి.)

ఆసియా, ఆఫ్రికా దేశాలమహాసభ ఏర్పాటుచేసిన ఐదుకమిటీలు నిన్నటినుండి తమకు నిర్దేశించిన కార్యక్రమాన్ని ప్రారంభించినవి.

ఈ కమిటీలు ఈ క్రింది అంశాలమ గురించి పరిశీలిస్తాయి

1. విధానాల [పాలసీ] కమిటీ:- వలసతత్వం, కొత్తరకపు వలసవిధానం సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా జరుపాల్సిన పోరాటం, సైనిక స్థావరాలు సంధులు సైనిక కూటములు,

2. ఆర్థిక కమిటీ:- ముఖ్యంగా యూరప్ ఉమ్మడిమార్కెట్ వల్ల ఆసియా, ఆఫ్రికాదేశాలకులిగే లాభనష్టాలు.

3 సాంస్కృతికకమిటీ:- 4.సోషల్ కమిటీ.

5. సంస్థల నిర్వహణకమిటీ:- ఆసియా ఆఫ్రికాదేశాల మహాసభలో సభ్యత్వానికై కొత్త సంస్థలు పెట్టుకొన్న అభ్యర్థనలపై, తమ అభిప్రాయాలను, మహాసభకు నివేదించడం.

దక్షిణ అమెరికాలో ఆసియా ఆఫ్రికా దేశాల ఐక్యతాఉద్యమాన్ని విస్తరింప చేయడానికిగల అవకాశాల పరిశీలన.

వలసతత్వం, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడడానికై, ప్రజల ఐక్యపరచడానికి నెల కొల్పిన ఈ ఉద్యమ కార్యక్రమాన్ని ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా ఖండాలకు విస్తరింప చేయడం అవసరమని ఇక్కడి పరిశీలకులు అభిప్రాయ పడ్డారు.

ఈ మహాసభకు, పరిశీలకుడుగా వచ్చిన. "మాలి"లోని క్యూబా రాయబారి, డాక్టరు జోసే కారిల్లో పై అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు.

అమెరికన్ సామ్రాజ్య తత్వాన్ని ఆయన తీవ్రంగా విమర్శిస్తూ ఆసియా. ఆఫ్రికా, లాటిన్ అమెరికాలలోకూడా వలస, సామ్రాజ్య తత్వాలకు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమాన్ని విస్తరింప చేయాలని అన్నారు.

స్పానిష్, ఫ్రెంచి. అరబ్బీ, రష్యన్, చైనా భాషలలోకి అనువదించిన, డాక్టరు జోసే కారిల్లో ఉపన్యాసాన్ని నిన్న ప్రతినిధులంతా తమ హర్షాన్ని తెలుపుతూ, ఎగిరి గంతులు వేసారు.

హవానాలో జరుగనున్న ఆసియా, ఆఫ్రికా,లాటిన్ అమెరికాలమహాసభలో పాల్గొనాల్సిందిగా డాక్టర్ జోసెఫ్ కారిల్లో తమ ఉపన్యాసం అంతంలో ప్రతినిధులను ఆహ్వానించారు.

అటువంటి మహాసభలను ఏర్పాటు చేయడంవల్ల సామ్రాజ్యవాద వ్యతిరేకోద్యమాన్ని విస్తరింప చేయడానికి, పరస్పరం ఒకరి అనుభవాలను ఒకరు అవగాహన చేసుకోడానికి అవకాశం ఉంటుందని ఆయన అన్నారు.

ఆసియా ఆఫ్రికా దేశాల సమాఖ్య కార్యవర్గ సమావేశానికి 1961లో క్యూబా ప్రథమంగా ఆహ్వానం పంపిందని, క్యూబాలో సామ్రాజ్య వాద వ్యతిరేకానికి జరుగుతున్న పోరాటంలో విజయం సిద్ధించనున్న ఈ తరుణంలో, తిరిగి ఈ మహాసభ యిప్పుడు జరిగిందని ఆయన అన్నారు.

కెన్యాలోని ఉత్తర సరిహద్దు జిల్లా తమకు చెందాలని సోమాలీ ప్రతినిధి ప్రసంగిస్తున్న సమయంలో, కెన్యా ఆఫ్రికాజాతీయయూనియన్ ప్రతినిధులు సభమంది వాకౌట్ చేయడంవల్లను, కొంతమంది గైర్‌హాజర్ కావడంతో కెన్యా-సోమాలియా సరిహద్దుమీద సమస్య తిరిగి ఈ మహాసభలో ప్రస్తావనకు వచ్చింది.

ఉత్తరజిల్లాల వేరుపాటును కెన్యా ఆఫ్రికన్ యూనియన్ [కనూ]మొదటినుండి వ్యతిరేకిస్తూనేవున్నది.

చైనా, ఇండోనీషియాలు అభ్యంతరాలు తెలిపినప్పటికి, ఈ మహాసభలో తమ సభ్యత్వం విషయమై విచారణ జరుపాల్సిందని మలయా-సింగపూర్ ప్రతినిధులు కోరారు.

తమకు, చైనా, ఇండోనీషియాల మధ్య సిద్ధాంతరీత్యా ఉన్న విభేదాల కారణంగా. సభ్యత్వాన్ని నిరాకరించారని. ఈ ప్రతినిధులు, ఆసియా-ఆఫ్రికా మహాసభ కార్యదర్శికి వ్రాసిన లేఖలో పేర్కొన్నట్లు, కొన్ని వర్గాలు తెలిపాయి.

(తీవ్ర కాలం తరువాయి)

స్థితిని చక్కదిద్దినా. తక్షణ కొరత నివారణకు వున్న సిబ్బందినీ పూర్తిగా వినియోగించాలి, పరిశోధనా రంగంలో మనం యితర అభ్యుదయ దేశాలలో దీటుగా రావాలి.

గత 15 ఏళ్ళలోనూ ప్రభుత్వంఅనేక జాతీయ ప్రయోగ కేంద్రాలనూ, అణుశక్తి సంస్థనూ రక్షణవిజ్ఞాన ప్రయోగ కేంద్రాలనూ నెలకొల్పింది ప్రభుత్వ శాఖల పరిశోధనా కేంద్రాలున్నాయి. విశ్వవిద్యాలయాలలో కూడా పరిశోధనా యూనిట్లున్నాయి. వైద్య వ్యవసాయ పరిశోధనా మండళ్లున్నాయి. ప్రయివేటు రంగంలో అనేక పరిశోధనా సంస్థలున్నాయి.

మన తక్షణ అవసరాలను, భవిష్యత్తు అవసరాలను తీర్చే ప్రాజెక్టులను నిర్వహించాలి. దేశీయ ముడివరకులు, యంత్రాలు. పరుకులకు ప్రత్యామ్నాయక వస్తువులను. యంత్రాలను విదేశాలనుంచి దిగుమతి చేసుకోవడం, స్వయం సమృద్ధి సాధన యితర అత్యవసరాలు తీర్చడానికి విదేశ మారక ద్రవ్యం పొదుపు మొదలైన వాటికి అత్యవసర ప్రాధాన్యం యిస్తున్నందుకు సంతోషం వాటిని అభివృద్ధిచేయటంలో శాస్త్రవేత్తలకు ఎంతబాధ్యత ఉన్నదో, కృషినిప్రోత్సహించేబాధ్యత ప్రజలమీద వున్నది అటువరిశోధన ప్రమాణాలు శాస్త్రీయమైనవిగా వుండాలి. ఈ విషయంలో శాస్త్రవేత్తలకు, సాంకేతిక శాస్త్రజ్ఞులకు పారిశ్రామికులు సహకరించాలి.

శాంతి విధానానికి బద్ధులమై వున్న మనము మన వైజ్ఞానిక తదితరపరిపదను ప్రజల జీవనవ్యయ ప్రమాణం పెంపుదలకు వినియోగించ దల్చాము ప్రస్తుత దురాక్రమణ మనం కోరుకున్నట్టిది కాదు. ప్రస్తుత పరిస్థితిలో. దురాక్రమణను అంతమొందించటంలో శాస్త్రవేత్తలకూ. సాంకేతిక సిబ్బందికి మనం సహాయపడాలి. మన కార్యక్రమాలన్నిటికీ తీరదు. యుద్ధంలో శత్రువుల ఆధునిక ఆయుధాలు ఉపయోగిస్తే మనం అంత కంటె శ్రేష్ఠతరమైనవాటిని ఉపయోగిం

"వినాశకాలే విపరీత బుద్ధిః" అన్నట్టు ప్రవర్తిస్తున్న చైనా

గుంటూరు సభలో శ్రీ కొత్త రఘురామయ్య ప్రసంగం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
గుంటూరు, ఫిబ్రవరి 7

చైనాకు మనమీద దండెత్తాలనే దుర్బుద్ధి ఎందుకు పుట్టిందా అని ఆలోచిస్తే. బాగా కొక్కటే తోస్తున్నది సమాధానం రావణుడు పతివ్రతామతల్లియయిన సీతాదేవిని ఎందుల కెత్తుకొనిపోయాడు. అన్న దానికి సమాధానం చెప్పగల్గితే. హిట్లరు దండయాత్ర ఎందుకు గావించాడు అనే దానికి జవాబు దొరికితే, చైనా మనమీద ఎందుకు దండెత్తింది అన్న దానికి సమాధానం లభ్యమవుతుంది. ఇంతకూ "వినాశకాలే విపరీతబుద్ధి" అన్నదే సమాధానం ఇంతకుతప్ప వేరే ఏంలేదు. అయినా 40కోట్ల ప్రజలు సమైక్యంగా నిలబడితే, చైనాగాడు గడా మొత్తం ప్రపంచమే ఏమీ చేయలేదు. కాస్త లఫడ్‌లో కాస్త వేపాలో ఏదో ఆక్రమించుకొన్నంత మాత్రాన అదేంచైనా విజయం గాదు. మనకేం భయంలేదు మన ఆయుధోత్పత్తి శరవేగంతో సాగిపోతున్నది శత్రువును తన దేశంలోకి కొన్ని వందల మైళ్ళు తరిమిగొట్ట గల శక్తిని సంపాదించుకోవాలని పన్నిద్దులవుతున్నాం. ధర్మం మన పక్షాన ఉన్నది. అందుకే మనకు నిశ్చయతత్వం "అని కేంద్ర రక్షణ ఉత్పత్తి శాఖామాత్యులు శ్రీ కొత్త రఘురామయ్య, నిన్న సాయంకాలం గాంధీ పార్కులో జరిగిన బ్రహ్మాండమైన సభకు అధ్యక్షత వహిస్తూ అన్నారు. సుమారు 50 వేల మంది వచ్చారు.

అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ దామోదరం సంజీవయ్య గారికి ఆహ్వాన సంఘంవారు పన్నాలసభాన్ని సమర్పించారు. దాన్ని శ్రీ ఎస్. అంకమ్మ చదివారు. శ్రీ బాచిన సుబ్బారావు స్వాగత వచనాలు పలికారు.

శ్రీ సంజీవయ్యగారు మాట్లాడుతూ శాంతి ప్రధాన నడుస్తున్న భారత దేశంపైన చైనా దండెత్తటానికి ఈర్ష్యతప్ప వేరొక కారణం కనపడటం లేదనీ, వ్యావసాయికంగా, పారిశ్రామికంగా మనం ముందంజ వేయటం అంతర్జాతీయ రంగంలో మన కీర్తి ప్రతిష్టలు ఇనుమడింపటం ఆఫ్రో, ఆసియా రాజ్యాలు మన నెహ్రూగారి నాయకత్వంవైపు దృష్టి సారించటం ఇదంత చైనా చూడలేకపోయిందనీ. ఇంతకన్నా ఈర్ష్యాపరుడు ప్రపంచంలో వేరొక డుండడని అన్నారు

అసలు చైనా ఇండియా సరిహద్దులు నిర్ణయం ఏమాడో స్పష్టంగా తేలిపోయిందని అందుకు చైనా గూడ అంగీకరించిందని ఇంత జరిగినా తిరిగి సరిహద్దు తగాదా లేవదీసి, దానిమీద మనపై దండయాత్ర పాగించింది అంటే ఏమనుకోవాలో అర్థంగావటంలేదని ఆయన అన్నారు. పంచశీలమీద శాంతి పెట్టిన సంతకం సిరా ఆరిపోకముందే యు. సి. లో శోర్షిత్ అనే దోట చైనా దురాక్రమణజరిపిందనీ, ఒకవైపు మిత్రత్వం వేరొక వెపుశత్రుత్వం చైనా వైఖరి అనీ మనం చైనాకు చేసిన మేలు ఇంతాఅంతాగాదనీ, కృష్ణుడిగాతయారయి, శత్రుఘ్నులు పంపించాడనీ శ్రీ సంజీవయ్య అన్నారు.

"మొట్టమొదటిసారిగా, పిపుల్స్ సమావేశానికి సభ్యులుగా లు గా పంపింది మనం. ఆఫ్రికా టి టెట్ లో మన హక్కులను వదులుకొన్నాం. అంతేగాదు ఐక్యరాజ్యసమితిలో చైనా సభ్యత్వంకోసం ప్రయాసపడిందిమనం. ఇంకాచెప్పేస మనమీద చెన్నుపోటు పొ

దేశ రక్షణ కృషికి శ్రమదానం

కాయకష్టమెరుగని ఉద్యోగుల ఉత్సాహం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7

దేశమంతటా కాయకష్టమెరుగని అధికారులూ ఉద్యోగులు దేశ రక్షణ నిమిత్తం నగదు బంగారం రక్తదానమూ చేయడమే కాకుండా స్వచ్ఛందంగా శ్రమదానం చేయడానికికూడా ఉత్సాహంతో ముందుకు వస్తున్నారు.

గరిష్ఠ ప్రమాణంలో త్వరితంగా పని పూర్తిచేసి దేశరక్షణ కృషిని సర్వతోముఖంగా సాగించడానికి తోడ్పడతామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు ప్రకటించారు. మాతృదేశ సంరక్షణ కృషికై తమ యావత్తు శక్తి యుక్తులను ధారపోస్తామని తాము తీసివేసిన ప్రమాణాన్ని పునరుద్ఘాటిస్తూ ప్రభుత్వోద్యోగుల సంస్థలు శ్రీ శాస్త్రి ప్రధాన మంత్రికి తమ అండదండలను పూర్తిగా అందజేస్తున్నట్లు తెలియజేశాయి.

అదనపు పని గంటలు

ప్రస్తుత అత్యవసర పరిస్థితి దృష్ట్యా రోజుకు ఒక గంటసేపు అదనంగా పని చేయడానికి నిశ్చయించుకొన్నట్లు పీహారులోని బొగ్గుగని ప్రాంతాలలో ఉద్యోగాలు చేస్తున్న వైజ్ఞానికులు తెలియజేశారు. ఉత్పత్తిని పెంపొందించడం కోసం రోజూ అరగంటసేపు ఎక్కువగా పనిచేస్తామని అందర్ప్రదేశ్ విద్యుత్ ఎలెక్ట్రికల్ ఇంజనీర్ల సంస్థ హామీ యిచ్చింది.

అదివారాలలోనూ, పండుగల రోజులలోనూ మామూలు పని గంటలు దాటిన తరువాతగూడా ఎలాటి ప్రతిఫలమూ అపేక్షించకుండానే అత్యవసర పరిస్థితి ఉన్నంత కాలమూ శ్రమతోకూడి పని చేయవలసిందిగా అఖిల భారత సైనిక ఆర్డినెన్స్ దళం గుమస్తాల సంస్థ తన సభ్యులకు విజ్ఞప్తి చేసింది.

బూట్లు తుడిచి డబ్బుసంపాదన

తీరికసమయంలో వారికి, పీరికీ, బూట్లుతుడిచి మెరుగుపెట్టి జాతీయ రక్షణనిధికిమిత్తం రూ. 2,100 సేకరిస్తామని ఏ.పి.ఇ.బి. మాన్పోర్టేషన్ భటాండాశాఖ మేనేజర్ ప్రకటించారు. జాతీయరక్షణనిధికి ఆయన కొన్ని బంగారపు ఆభరణాలనుకూడా సేకరించారు. మధ్యప్రదేశ్‌లోని కరేలి మునిసిపల్ కమిటీ సభ్యులు ఒకరూ ఆయన కుమారులూకలిసి. బూట్లు మెరుగుపెట్టి అదిధంగా సంపాదించిన డబ్బుమ్ము జాతీయరక్షణనిధికి విరాళమిచ్చారు.

ఇలాగే రక్షణనిధికి విరాళాలు సేకరించడం కోసం న్యూఢిల్లీలోని ఒక బ్యాంకుకు చెందిన ముగ్గురు గుమస్తాలు ఒక పారిశ్రామిక సంస్థ యజమానీ ఒకయువ వ్యాపారస్తుడు "బూట్లు మెరుగుపెట్టే పనివారి క్లబ్బు" అంటూ ఒక దానిని ఏర్పాటు చేశారు కపూర్ కాలాలోని 78 ఏళ్ళ నిక్కు వృద్ధుడూకూడా విరాళాలకు సొమ్ము పోగుచేయడానికిగానూ ఇదే వృత్తిని అవలంబించారు. టపోయ్ స్టేషన్ వద్ద రైల్వే గార్డులు తీరిక సమయాలలో ప్రయాణికుల బూటు తుడుస్తూ రక్షణ నిధికి విరాళాన్ని సేకరించారు.

ఉద్యోగుల స్వచ్ఛంద సేవ

రక్షణ కృషిని తమకు తాముగానూ ప్రత్యేకంగా ఏమైనా ఉత్తరువులు ఇస్తే అవి కారంగాను కొనసాగే నిమిత్తం లక్నోలోని నావ గజిటెడ్ ప్రభుత్వోద్యోగులూ "ఉత్తర ప్రదేశ్ రాష్ట్రీయ కర్మచారి సేవా సేవా సమితి" ఏర్పాటు చేశారు. డోంగ్రిటుటర్ వద్ద ఇక కంపెనికి చెందిన 20 మంది ఉద్యోగులు ఒక నెలవు రోజున అటి సాలను నిర్వహించి రక్షణనిధి నిమిత్తం రూ 126.87 సేకరించారు.

విహారు ప్రభుత్వానికి చెందిన అనేకమంది గజిటెడ్ అధికారులూ నాన్ గెజిటెడ్ ఉద్యోగులూ, ఒక రిటైర్డ ఐ.సి.యస్ ఉద్యోగీ ముగ్గురు ఐ.పి.యస్ అధికారూ దేశ రక్షణ నిమిత్తం స్వచ్ఛందంగా పనిచేయడానికిముందుకు వచ్చారు. సాయుధ సైన్యాలలోనూ పారామిలిటరీ దళాలలోనూ ఇంకా అలాంటి ఇతర రంగాలలోనూ పనిచేయగలదుకు సిద్ధమని పశ్చిమ బెంగాల్‌లోని ఐ.ఎ.యస్ అధికారులు అనేకమంది తెలియజేశారు.

ఒక లక్నో కళాశాలకు చెందిన ప్రధాన ఫిజిక్సు ప్రొఫెసరు అయిన ఫిజిక్సు ప్రొఫెసరు కూడా రక్షణ కృషికి యథాశక్తిగా సేవ చేయడానికి ముందుకు వచ్చారు.

ప్రభుత్వోద్యోగుల ముందడుగు

దేశంలోని యుద్ధపరిస్థితి ప్రస్తుత అత్యవసర పరిస్థితిలో రక్షణ కృషికి తమవంతు సాయం చేశారు అనేకమంది ప్రభుత్వోద్యోగులు సాయుధ సైన్యాలలో చేరి ఇతరులకు మార్గదర్శకులు అయినారు సుమారు ఏడువేల అయిదు వందలమంది పంజాబు ప్రభుత్వోద్యోగులు సాయుధ సైన్యాలలో చేరుకోవలసి నిశ్చయించారు. శాసనసభ్యులతో సహా దేశంలోని అనేకమంది ప్రముఖ వ్యక్తులు జాతీయరక్షణ కృషిలో తమ్ము తాము నిలియోగించుకోవలసిందిగా కేంద్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఢిల్లీ నీ ఒక పారిశ్రామిక సంస్థ [illegible] రోజూ ఎడియం కంగ్ [illegible] పౌరులు రైఫిల్ [illegible] వర్యతీసుకున్నారు.

కాగజ్ నగర్‌కు డాక్టరు మేల్కోటే ఆగమనం

సిర్పూర్. కాగజ్‌నగర్, ఫిబ్రవరి 7 (ఆ.వి.)

ఐ.ఎన్.టి.యు.సి. కేంద్ర ఆరవైదుంగు పార్లమెంటరీ డాక్టరు జి.యస్. మేల్కోటే ఈ నెల 4వ తేదీన సిర్పూర్ కాగజ్‌నగర్‌కు వచ్చారు కార్మికులకు యజమానులకు ఉండిన తగాదాలూ, కార్మికుల ఇబ్బందులూ కోర్కెలూ వీటిన్నీ గూర్చి విచారణ జరిపి ఐ.ఎన్.టి.యు.సికి భారత ప్రభుత్వానికి వారు నివేదిక సంపిస్తారు. డాక్టరు మేల్కోటే పర్యటనలో వారిని కలుసుకొనేందుకు ఐ.ఎన్.టి.యు.సి అధ్యక్షులూ కార్మిక నాయకులూ శాసన సభ్యులూ అయిన శ్రీ సంజీవరెడ్డి మదరాసులో జోనల్ కమిషన్ ముందు హాజరై సిర్పూర్ కాగజ్‌నగర్‌కు వచ్చారు.

డాక్టరు మేల్కోటే కార్మికుల ప్రతినిధులనూ యజమానుల ప్రతినిధులనూ కలిసికొని మాటాడారు. అధికార అనధికార ప్రతినిధుల పెంట సిర్పూరులోని రెండు కర్మాగారాలనూ దర్శించారు. పేపర్ సిల్కు, పేపరుమిల్లు కార్మికసంఘ కార్యవర్గ సమావేశంలో పాల్గొనగింపారు.

సాయంకాలం వేలాది కార్మికులు పాల్గొన్న బహిరంగమైన సభలో డాక్టరు మేల్కోటే ప్రసంగించారు శ్రీ సంజీవరెడ్డి శ్రీ హరిసింగ్. శ్రీ రఘురాములు కూడా మాటాడారు. అత్యవసర పరిస్థితి దృష్ట్యా యజమానులు కార్మిక వ్యతిరేక విధానాన్ని మానుకొని వారి కనీసపు కోర్కెలను మన్నించాలని. కార్మికులు ఉత్పత్తులను అధికం చేసి దేశరక్షణకు తోడ్పడాలనీ. కమ్యూనిస్టుల ప్రమాదంనుండి వారు దూరంగా ఉండాలని కోరారు

మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ ఎగిక్యూటివ్ సమావేశం

ఈ నెల 12 న ఏర్పాటు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 7

నిజామాబాదుజిల్లా కాంగ్రెసు ఎగ్జిక్యూటివ్ కమిటీ ఈ నెల 9 వ తేదీన సమావేశమవుతుంది మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఈ నెల 12 వ తేదీన సమావేశమవుతుంది.

ప్రదేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ జె. చొక్కారావు అధ్యక్షులు శ్రీ ఎన్ సిద్ధారెడ్డి ఈ సమావేశాలకు హాజరవుతారు.

సమితి కాంగ్రెస్ అడహాక్ కమిటీల ఏర్పాటు ప్రతిపాదనలపై ఈ సమావేశాలలో చర్చిస్తారు.

ఆయాజిల్లాలకుచెందిన పార్లమెంటు సభ్యులు శాసనసభ్యులు జిల్లా పరిషత్ పంచాయతీసమితి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇతర పార్టీ ప్రముఖులు కూడా ఈ సమావేశాలలో పాల్గొంటారు.

కొలంబో ప్రతిపాదనలకు ఇండియా ఆమోదం

చైనాకు ఒక సవాలువంటిదని నేపాల్ దినపత్రిక వ్యాఖ్య

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7

నేపాలుకు చెందిన "రామనర్" అనే ఒక ఇంగ్లీషు దినపత్రిక "భారతదేశం కొలంబో ప్రతిపాదనలను ఆమోదించడం చైనాకు ఒక సవాలనీ, ఆసియా ఆఫ్రికా దేశాల సమైక్యతపట్ల చైనా సరియైన ధోరణి దీనితో ఋజువుకాగలదనీ" వ్రాసింది.

ఈ పత్రిక సంపాదకీయంలో భారత, చైనా సరిహద్దు వివాదం విషయంలో కొలంబో ప్రతిపాదనలను భారతదేశం పూర్తిగా యథాతథంగా ఆమోదించడం చైనాకు ఒక సవాలనీ, ఆసియా ఆఫ్రికా దేశాల సమైక్యతపట్ల చైనా వైఖరి పేపరు టోదినిమూలకంగా ప్రస్ఫుటం కాగలదని వ్రాసింది.

చైనా యీ ప్రతిపాదనలకు అనుకూలంగా మాట్లాడకపోవడమే కాకుండా ఇంతవరకు యీ విషయమై నిర్దిష్టంగా ఏమీ చెప్పలేదు. పైపెచ్చు యీ ప్రతిపాదనలకు వివరణ వ్యాఖ్యానం చెప్పేహక్కు తనకే వుండాలని చైనా సూచిస్తున్నది

మొట్టమొదటగా కలిగే అనుమానం ఇది ఈ ప్రతిపాదనల నివయమై ఇటు న్యూఢిల్లీకి, అటు పెకింగ్‌కు ఇంతకు పూర్వమే వివరించడం జరిగిందికదా ఇంక పెకింగ్ వేరే ఇతర వివరణ యివ్వడానికి వీలేముంది? కొలంబో ప్రతిపాదనలోని ప్రధాన ఉద్దేశాలను భగ్నం చేయడానికి కాక మరెందుకు యీ వివరణ?అని వ్రాసింది. ఈ పత్రిక "ఆసియా ఆఫ్రికా దేశాల సమైక్యత దృష్ట్యా జాండుంగ్ ఒప్పందాల దృష్ట్యా, అంతేకాదు ప్రపంచ శాంతి దృష్ట్యా చైనా యీ కొలంబో ప్రతిపాదనలను అంగీకరించడంద్వారా పరిహద్దు వివాదం" వంటివిషయాలద్వారా పరిష్కారం కావడానికి దోహదంకలిగించగలదనీ అందరూ ఆశిస్తున్నారు" అని వ్రాసింది.

ఖమ్మంలో నేత్రశిబిరానికి అమెరికనిపుణుని రాక

ఖమ్మం. ఫిబ్రవరి 7 (పి.టి.ఐ)

అమెరికాలోని టెక్సాస్ నేత్రవైద్య నిపుణుడు, డాక్టరు జో ఎల్. బుస్సీ, ఎం.డి.. ఇక్కడికి వచ్చారు. హైదరాబాదులోని పరోజనీదేవి ప్రభుత్వ నేత్ర చికిత్సాలయపు అధ్యక్షులైన ఇక్కడ జనవరి 15వ తేదీనుండి నడుస్తున్న "నేత్ర శిబిరాన్ని" వారు రెండుదినాలు దర్శించారు.

దేశీయ వైద్యసంఘపు స్థానికశాఖలో ప్రసంగిస్తూ డాక్టరు బుస్సీ, మదూర ప్రాంతాల్లోని రోగులకు నేత్రచికిత్సకు సౌకర్యం కల్పించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని అభినందించారు.

సరోజినీదేవి ఆసుపత్రి ప్రాంగణ నడివిన శిబిరాల్లో ఇది 37వది. ఈ నెల 15తో ఇది సమాప్తమవుతుంది. ఈ శిబిరంలో ఇప్పటికి 1000 అపరేషన్లకు పైగా చేయడం జరిగింది. ప్రతి దినం ఈ శిబిరంలో 850 రోగులకు పైగా చికిత్స [illegible]

ఆస్ట్రేలియా నుండి సోవియట్ దౌత్యోద్యోగి బహిష్కరణ

కాన్‌బెరా ఫిబ్రవరి7(రాయిటర్)

ఆస్ట్రేలియా విదేశాంగమంత్రి సర్ గార్ఫీల్ బార్‌లిక్ ఇవాళ ఇక్కడ ఒక ప్రకటన చేస్తూ కాన్‌బెరాలోని సోవియట్ రాయబార కార్యాలయం ప్రథమ కార్యదర్శి ఐవాయఫ్ స్కిపోవ్‌ను తమ దేశంనుండి బహిష్కరిస్తున్నట్లు తెలియజేశారు.

శ్రీ స్కిపోవ్ గూఢచార్య చర్యలు జరుపడానికి విస్తృతమైన సన్నాహాలు సాగించారని ప్రభుత్వానికి రూఢి అయిందని ప్రకటన పేర్కొంటున్నది.

కొలంబో ప్రతిపాదనలపట్ల చైనావైఖరి ఆశ్చర్యకరం

నేపాల్ పత్రిక వ్యాఖ్య

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7

కొలంబో ప్రతిపాదనలను సూత్రప్రాయంగా మాత్రం ఆమోదించినట్లు చైనా పంపిన యిటీవలి సమాధానం అందరి ఆశలనూ నీలకూల్చినదని నేపాల్ దినపత్రిక "సమాజ్" వ్యాఖ్యానించింది.

"చైనాకు పరీక్షా సమయం" అన్న శీర్షికతో వ్రాసినసంపాదకీయవ్యాఖ్యలో సంప్రతింపుల కోసం చైనా మొదట్లో భారతదేశానికి పంపిన పిలుపు కేవలం వాటకంకోసమా, లేక నిజమా అని ప్రశ్నించింది. ఈనాడు కొలంబో ప్రతిపాదనలు చైనా ఎదుట పరీక్షాంశాలుగా వున్నాయనీ శాంతిని కోరుతున్నది చైనాయో లేక భారతదేశమో యిప్పుడు తేలాలన్నది.

చైనా- భారతదేశాల మధ్య స్నేహపూర్వక సంభాషణల సన్నాహాలకి ఆఫ్రికా ఆసియా దేశాలుముఖ్యంగా నేపాలు అనందిస్తున్నదనీ, వున్నటుండి కొలంబో ప్రతిపాదనలను చైనా సూత్రప్రాయంగా మాత్రం ఆమోదించినదన్న వార్త వినవచ్చినదనీ. ఆ సూచనలలో కొన్ని వివరణలు కోరుతున్నదనీ, యిది అందరిని ఆశ్చర్యంలో ముంచినదని ఆ పత్రిక వ్యాఖ్యానించింది.

కడపజిల్లా గ్రామంలో కాల్పుల సంఘటన

ఒకరి మరణం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు ఫిబ్రవరి, 7

కడప జిల్లాలోని బొంచని పల్లి గ్రామంలో, కొత్తవరం గ్రామానికి చెందిన నారాయణ రెడ్డి పెద్దకొండారెడి అనువ్యక్తి తన జావ వి నాగిరెడ్డి పై తుపాకితో కాల్పినట్లు, తత్ఫలితంగా ఒక వ్యక్తి మరణించగా మరొకరు గాయపడినట్టు ఇక్కడ పోలీసు హెడ్ క్వార్టర్సుకు అందిన సమాచారాన్ని బట్టి తెలిసింది.

వి. నాగిరెడ్డి మరణించారని పాపు అమ్మకు గాయాలు తగిలినవని పోలీసు హెడ్ క్వార్టర్సుకు అందిన సమాచారం తెలుపుతున్నది.

శత్రువును తిప్పికొట్టడానికి సమాయత్తంకావాలి

శ్రీ చవాన్ ఉద్ఘాటన

కలకత్తా, ఫిబ్రవరి 7 (పి. టి. ఐ.)

శత్రువును ఎదుర్కొనడానికి దేశం ఆర్థికంగాను వైజ్ఞానికంగాను, శక్తివంతం కావలసిన అవసరం ఉందని రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు ఇక్కడ ప్రకటించారు.

శ్రీ చవాన్ నేడు రక్షణ కళాశాలలో వైద్య పరిశోధకవంస్థ, ఆస్పత్రి భవనానికి శంకుస్థాపన చేశారు. దేశ రక్షణకు గొప్ప సేనానులు మాత్రమే గాక విజ్ఞాన శాస్త్రజ్ఞులు కూడా అవసరమని, వైజ్ఞానిక పరిశోధనకు అత్యధిక ప్రాధాన్యం కలదని శ్రీ చవాన్ ప్రసంగ సందర్భంలో అన్నారు.

దేశంలో ఈ నాడు అనంతంగా చైతన్యం వెల్లి విరిసి ఉన్నదని, అనేక విధాల వివిధ కార్యక్రమాల ద్వారా అచైతన్యాన్ని దేశశ్రేయస్సుకు ఉపయోగ పరచబడాలని ఆయన అన్నారు.

కలకత్తావంటి ఆధునిక నగరంలో ఆధునిక చికిత్సా సౌకర్యాలు సమకూర్చడం అవసరమని ఇట్టి ఆస్పత్రి సౌకర్యాలు సమకూర్చడానికి ప్రయత్నాలు పరిశ్రమ ముందుకు రావడం హర్షదాయకమని సామాజిక సౌకర్యాలు సమకూర్చే ఇట్టి కృషిలో ప్రయోజనాలు పారిశ్రామిక రంగానికి ప్రభుత్వ పారిశ్రామిక రంగానికి పోటీ సాగడం మంచిదని కూడా ఆయన అన్నారు.

గత కొన్ని దశాబ్దాలలో వైద్య విజ్ఞానం గణనీయమైన అభివృద్ధిని సాధించినదని వైద్య విజ్ఞాన రంగంలో పనిచేస్తున్న పరిశోధకులు వైజ్ఞానికులు ఈ అభివృద్ధి సాధించడానికి కారణమని శ్రీ చవాన్ అన్నారు. మానవుల జీవన శాల పరిమాణాన్ని వృద్ధిచేయడం వరకు వైద్య విజ్ఞానం విప్లవకరమైన విధంగా అభివృద్ధి జెందినదని. ఈ వంద రోగులకు చికిత్స చేయడంతో పాటు ఆధునిక వైద్య పద్ధతులలో పరిశోధన సాగించే కృషి కూడా తలపెట్టడం తనకు హర్షం కలిగించిందని శ్రీ చవాన్ అన్నారు.

ట్రస్టుబోర్డు తరపున శ్రీ వి. డి. గోయెంకా మాట్లాడుతూ కలకత్తాలో అస్పత్రులకొరతఉందని, స్థలాభావంవల్ల ఎందరో రోగులకు అస్పత్రిలో ప్రవేశం నిరాకరించడం జరుగుతున్నదని ఈ ఆస్పత్రి కొంతకు కొంతైనా అవసరాలు తీర్చగలదని తాము ఆశిస్తున్నామని అన్నారు,

ట్రస్టీలలో ఒకరైన (శ్రీ) వి, యం బిర్లా మాట్లాడుతూ పాలుగున్నర యకరాల మనిశాలమైన అవరణతో నిర్మింపబడుతున్న ఆస్పత్రిలో 350 మంచాలకు ఏర్పాటు ఉంటుందని, యుద్ధ కాలంలో చైనా శాంతి సమయంలో చైనా ఎప్పుడైనా సరే ఈ ఆస్పత్రి ఉపయోగపడ గలదన్నారు.

భద్రాచలంలో మంచినీటి కుళాయిల ఏర్పాటు

భద్రాచలం, ఫిబ్రవరి 7 (స్వ.వి.)

ఇటీవల తాలూకా కాంగ్రెసు వారు, శ్రీ వై. వి. శాస్త్రిగారి ద్వారా అందజేసిన విజ్ఞాపనవల్ల స్థానిక పరిపాలన మంత్రిగారు, భద్రాచలంలో అమలులో యున్న నీటి సరఫరాను గృహాలకు కూడా రూ 100 లకు అందజేయుటకు ఆమోదించినట్లు ఖమ్మం జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ బంగం వెంగళరావుగారు తెలియజేశారు.

ఈ ప్రాంతం వెనుకబడినందున ప్రత్యేకించి మొత్తానికే మంత్రిగారు ఆమోదించారని శ్రీ వెంగళరావుగారు అన్నారు.

కొత్తగూడెం థర్మల్ కేంద్రానికి బాయిలర్ల సరఫరా

హైదరాబాదు, ఫిబ్రవరి 7

కొత్తగూడెం థర్మల్ పథకానికి అవసరమైన బాయిలర్లను సరఫరా చేయడానికి విద్యుచ్ఛక్తి చీఫ్ ఇంజనీరు (ప్రాజెక్టు, బోర్డు)కు 1963 జనవరి 20 వ తేదీన 18 పెండ్లు అందాయి. వీటిని పరిశీలించడం జరుగుతున్నది కొత్తగూడెం థర్మల్ పథకానికి అవసరమైన జనరేటర్లు టర్బైన్ కొరకు 1963 ఫిబ్రవరి 28వ తేదీనాటికి పెండ్లు అందుతాయని ఆశిస్తున్నారు. 1965 మే నెలకు బాయిలరు జనరేటర్లుటర్బైన్లకు సంబంధించిన మొత్తం పెండ్లను పరిశీలించడం పూర్తి అవుతుంది ఆతర్వాత వాటి నిర్మాణానికి ఉత్తర్వులు జారీ చేస్తారు. కొత్తగూడెం థర్మల్ పథకానికి ప్రపంచబ్యాంకు నుంచి ఋణం కోరారు 1965-66 వరకు ఇది పూర్తి అవుతుంది.

భారత ప్రభుత్వం అర్డర్ చేసిన గ్యాస్ టర్బైనెట్లు. 1963 జూన్, జూలైలో హైద్రాబాదులోని ఎర్రగడ్డ స్థలానికి చేరుతాయని ఆశించబడుతున్నది పువాది తత్ఫలకం. దేస్మెంటు తయారు చేయడం వంటి ప్రాథమిక చర్యలు తీసుకోబడుతున్నాయి. గ్యాస్ టర్బైనెట్లు తెలంగాణ గ్రిడ్‌కు 20 యం. డబ్ల్యుల విద్యుచ్ఛక్తిని అభింపజేస్తాయి.

దేశరక్షణకు నిర్బంధ సైనికశిక్షణే శరణ్యం

అటల్ బిహారీ బాజ్‌పాయ్ ప్రకటన.

బిలాస్పూర్, ఫిబ్రవరి 7 (పి.టి.ఐ)

ఏ అత్యవసర పరిస్థితినైనా యెదుర్కొనవలంటే దేశంలోని 19 సంవత్సరాలకు పైబడ్డ దృఢశరీరులైన యువకులందరికీ నిర్బంధంగా సైనిక శిక్షణ ఇచ్చి జాతీయ సైన్యాన్ని నిర్మించవలసిన అవసరం ఉన్నదని పార్లమెంటు సభ్యుడూ జన సంఘ నాయకుడూ శ్రీ అటల్ బిహారీ బాజ్‌పాయి నిన్న ఒక బహిరంగసభలో మాట్లాడుతూ అన్నారు.

చైనా దురాక్రమణదారులు ఏకపక్షీయంగా చేసిన కాల్పులవిరమణ మూలాన పరిహద్దులో ఏర్పడ్డ తాత్కాలిక ప్రశాంతతవల్ల ఎవ్వరూ మోసపోరాదనికూడా హెచ్చరించారు.

సైనికుల సౌకర్యార్థం పంపే వస్తువులపై

రవాణాఖర్చులమినహాయింపు

హైదరాబాదు, ఫిబ్రవరి 7

పోరాటం జరిపే సైనిక దళాల సౌకర్యార్థం పంపే వస్తువులను,రవాణా ఖర్చులు చెల్లించి బొలారంలోని సికింద్రాబాదు హెడ్ క్వార్టర్స్ స్టేషను ఎడ్మినిస్ట్రేటివ్ కమాండెంటుకు కానీ, బేగంపేటలోని ఎయిర్ ఫోర్స్ స్టేషన్, స్టేషన్ కమాండరుకు కానీ, గవర్నరు సహాయ కార్యదర్శి శ్రీ ఎం.హెచ్.కె. గజ్నవీ రాజ్‌భవన్. (హైదరాబాదు)కి కానీ పంపాలని లోగడ ప్రభుత్వం ప్రకటించింది. రక్షణ సిబ్బంది వినియోగార్థం కేంద్ర పౌరమండలి అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధి పేర, కొత్తఢిల్లీ రాష్ట్రపతి భవన్ నిరువామాకు కానుకలుగా పంపే వస్తువుల (రెడిపోయేని మినహా)కు రవాణా ఖర్చులు చెల్లించ నవసరం లేదని కలెక్టర్లు మొదలైన వారందరికీ తెలియజేయడంకూడా జరిగింది.

రక్షణ సిబ్బంది నిమిత్తం ఏదైనా స్టేషను మంచిమిలిటరీ ఫోర్మేషన్ హెడ్ క్వార్టర్స్ లేక ఎయిర్ ఫోర్స్ స్టేషను గల మరేదైనా స్టేషనుకు ఆ యూనిటు కమాండింగ్ ఆఫీసరుపేర, గూడ్స్ పార్సల్ లేదా ప్యాసెంజరు రైలు ద్వారా కానుకలుగా పంపే వస్తువు (రెడిపోయేని మినహా) లపై రవాణా ఛార్జీలు విధించకుండా మినహాయించడానికి) రైల్వే మంత్రిత్వ శాఖ (రైల్వే పోర్టులైన్వేస్ఎడ్మినిస్ట్రేటర్లకు ఆదేశించినట్లు భారతప్రభుత్వ రక్షణ మంత్రిత్వ శాఖ ఇప్పుడు తెలియజేసింది.

ఆంధ్రప్రదేశ్‌లోని పౌర రక్షణ సంఘాల పంపేను కార్యక్రమాల ఉన్నత సంఘాలకు రక్షణసిబ్బంది వినియోగార్థం పంపెవస్తువులకు రైలు రవాణా ఖర్చులు మినహాయించడానికి రాష్ట్రప్రభుత్వం భారత ప్రభుత్వానికి సూచించింది. కాము ఇదివరకే అనుమతించిన మినహాయింపులదృష్ట్యా ఇలాంటివస్తువులకు రవాణాఖర్చుల మినహాయింపుమంజూరుచేయడం అనవసరమని భారత ప్రభుత్వం తలచింది.

there are many IMMITATIONS but only one ORIGINAL UDAIPUR'S COW BRAND BRAHMI-AMLA OIL

Ayurved Sevashram Pvt. Ltd. UDAIPUR & VARANASI

నిజామాబాదు జిల్లాలో రు 21 లక్షలకుపైగా నిధి సేకరణ

హైద్రాబాదు, ఫిబ్రవరి 7

నిజామాబాదు జిల్లాలో జాతీయ రక్షణ నిధికి 1962 ఫిబ్రవరి 28వ తేదీ నాటికి రూ 21,00,658-82 నయాపైసల రొక్కం, 2034 గ్రాములు, 450 మిల్లిగ్రాముల బంగారం విరాళంగా లభించింది.

రాష్ట్ర సమాచార కేంద్రం

హైదరాబాదు, ఫిబ్రవరి 6

సమాచార పౌరసంబంధాలశాఖలోని రాష్ట్ర సమాచార కేంద్రం. 1938 ఫిబ్రవరి 8 వ తేదీన మూసి ఉంచబడుతుందని ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయడమైనది.

రక్షణ నిధి సేకరణకై కాలీప్లవర్ వేలం

భద్రాచలం, ఫిబ్రవరి 7

రిపబ్లిక్ ది నోత్సవ సందర్భంలో చెరువుమాదారం గ్రామ మహిళా మండలి అధ్యక్షురాలు జాతీయ రక్షణనిధికి బహుమతిగా యిచ్చిన కాలీప్లవర్‌ను వేలంవేయగా రూ 500 వచ్చాయి శ్రీమతి రామకిశోర్ కాలీప్లవర్‌ను వేలంలో పాడారు.

ఆ అదనపు సంతృప్తిని ఆనందించండి

లెక్స్ కాల్చండి

మీరు అనందిస్తారు లెక్స్ అవి మీకు తృప్తినిస్తాయి!

20 స్మి 60 న.పై

ది ఇండియన్ టొబాకో కంపెనీ లిమిటెడ్

మంత్రుల పర్యటనలు

ప్రజాశిక్ష పంచాయతీరాజ్యశాఖల మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి ఫిబ్రవరి 10వ తేదీ ఉదయం 8 గంగంటలకు హైద్రాబాదు నుంచి వరంగలుకు బయలు దేరుతారు, ఖమ్మం పాలడుగు, నిరిపురం, పెనుబల్లి, కిసారంలలో పర్యటించి ఫిబ్రవరి 11వ తేదీ రాత్రి 7 గంటలకు ఖమ్మం మార్గంగా హైద్రాబాదుకు తిరిగి వస్తారు.

శ్రీ చెన్నారెడ్డి తిరిగి ఫిబ్రవరి 12వ తేదీ ఉదయం 8-30 గంటలకు బయలుదేరి మెదకు వెళ్తారు తరువాత రామాయంపేట వెళ్ళి అచ్చట పంచాయతీ సమితి భవనానికి శంకుస్థాపనచేస్తారు బహిరంగ సభలో ప్రసంగిస్తారు ఆ తరువాత దుబ్బాక పంచాయతీ సమితి సమావేశంలో ప్రసంగించి ఇక్కడ చేరుకుంటారు అక్కడ విద్యుద్దీపాలకు ప్రారంభోత్సవం చేసి అదే రోజు రాత్రి రాజధానికి చేరుకుంటారు.

• • •

వరిశ్రమల శాఖ మంత్రి డాక్టరు ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య ఫిబ్రవరి 9వ సాయంత్రం 6 గంటలకు ఆల్వాలమంచి ఇబ్రహింపట్నంకు బయలు దేరుతారు అక్కడ ఏర్పాటుచేసిన కార్యక్రమాలలో పాల్గొని మర్నాడు రాత్రి 7-30 గంటలకు [illegible]

హృదయ పరివర్తనమే గాంధేయవాదం ప్రాతిపదిక

శ్రీ సి. రాజగోపాలాచారి రేడియో ప్రసంగం

న్యూఢిల్లీ ఫిబ్రవరి 7

గాంధీ మహాత్ముని బోధనలను గురించి శ్రీ సి. రాజగోపాలాచారి మొన్న రాత్రి ఆకాశవాణి ఢిల్లీ కేంద్రం నుండి ప్రసంగించారు.

ఒకే వ్యక్తిగాని, వేరువేరు వ్యక్తులు గాని జీవితంపట్ల రెండు విభిన్నదృక్పథాలను పట్టుదలతో అవలంబించడము కద్దు. ఒకటి దుష్టుడు తలకిందులుగా తపస్సు చేసినా తన ప్రవృత్తి మార్చుకోలేడన్నది రెండవది ప్రతివ్యక్తీ ప్రకృతి సిద్ధంగా అంతో ఇంతో సజ్జనుడూ, సంస్కారుడూ అన్నది. పరిణామ విధానం అవలంబించి ప్రయత్నిస్తే, ఎదుటి వ్యక్తిని దుష్టమార్గంనుంచి సన్మార్గానికి మళ్ళించవచ్చును. ఈ రెండవ దృక్పథం వారి అభిప్రాయం. గాంధీజీ ఈ దృక్పథాన్ని గట్టిగా విశ్వసించేవారు అని రాజాజీ అన్నారు.

ఆయన బోధనా తరణులన్నింటికీ ఇదే మూలసూత్రం. తాను ఆచరించినది వేరే అయిన బోధించేవారు కారు. నీవు ఎంత ప్రయత్నంచేసినా యెదుటి వ్యక్తి నీ దృక్పథాన్ని ఆమోదించినప్పుడు, నీ దృక్పథంతెల్లబడి కావడం అత్యవసరమైనప్పుడు సందర్భానుసారంగా సత్యాగ్రహాన్ని అవలంబించి నిన్ను నీవు లక్ష్య సాధనకోసం కష్టనష్టాలకు గురిచేసుకోవాలని గాంధీజీ మనకు బోధించారు. లక్ష్యం కోసం నీవు పడేబాధ భరించే సహనాన్ని బట్టి ఆ లక్ష్యంలో నీకుగల నమ్మకం చిత్తశుద్ధి రుజువవుతాయి ఈ విధంగా పడిన వేదన, యాతనయెదుటి వ్యక్తి స్వార్థాన్ని, గర్వాన్ని లేదా మూర్ఖత్వాన్ని కరిగించివేస్తాయి,

సత్యాగ్రహసాధన

నచ్చచెప్పి ఒప్పించడము, వాద ప్రతివాదాలు, ఇవి విఫలమైనప్పుడు బల ప్రయోగానికి దిగడం ఒక్కటే మార్గాంతరమని నమ్ముతున్న రోజులలో గాంధీ మహాత్ముడు ప్రపంచానికి ఈ సత్యాగ్రహ సాధనాన్ని ప్రసాదించారు. బల ప్రయోగం, హింసా సాధించగలిగినదంతా అంతేకాదు నిజానికి అంతకంటే ఎక్కువగానే సత్యాగ్రహం సాధించగలదని ఆయన దృఢ నిశ్చయం. ఈ విధంగా సత్యాగ్రహ మార్గాన సంఘర్షణకు దిగినప్పుడు ఉభయ పక్షాల మధ్యా విరోధమే యెవరికైనా సామన్యమే పిడ్డిస్తుంది. కాని బలప్రయోగంతో అత్యసాధనకు దిగినప్పుడు మాత్రము వైరస్యం మిగిలి తీరుతుంది. సత్యాగ్రహ సాధనం వత్తురుమల విషయంలోనే పనిచేస్తుందనీ, దుష్టులవిషయంలో అది మొక్కపోతుందని అన్న వాదాన్ని గాంధీజీ అంగీకరించలేదు ఈశ్వరం సర్వభూతానాం హృద్దేశే తిష్ఠతి అన్న హిందూదర్శనాన్ని గాంధీజీ విశ్వసించారు. ప్రతి వ్యక్తి ప్రకృతి సిద్ధంగా సజ్జనుడేనని, అతనిలోని ఆ మంచిని మనం మేలుకొల్పాలనీ, మేలు కొలుపనూగలమనీ అన్న అభిప్రాయం హిందూ వేదాంతంలోంచి పుట్టినదే.

క్రమశిక్షణ అవశ్యకత

ప్రతి జీవితము ఆత్మ సందర్శనం చేసుకొని ఈశ్వరుడ్ని అన్నిటిలో నూ, అన్నిటినీ ఈశ్వరునిలోనూ చూడగల స్థాయికి రావాలంటే చిరకాలం పాటు క్రమశిక్షణను అవలంబించి నిస్వంగత్వం ఆత్మార్పణ బుద్ధి నిరంతరంగా అలవరచుకోవలసి వుంటుంది. ఈ సత్యాన్ని మన ఋషులు ప్రాచీన కాలంలోనే చాటి చెప్పారు అది గుప్త ధనం మాదిరిగా భూగర్భంలో నిక్షిప్తమై వుంది. దానిని మనం త్రవ్వితీసి హస్తగతంచేసుకోవాలి. అద్వైతము మనకు పంక్రమించిన విశిష్ట వారసత్వం. కాని దానినిమనంఇంకాస్వయంగా చేజిక్కించుకో లేదు ఈ నిధి మూలంగా మనం యెంత ఐశ్వర్యవంతులమో తెలుసుకో లేక దారిద్ర్యంతో, ఆర్తితో కొట్టుమిట్టాడుతున్నాం.

ఇంతటిగొప్ప వారసత్వం ఐశ్వర్యం పరిపంచంలో మరే జాతికి సంక్రమించలేదు కాని దురదృష్టవశాత్తూ భారత దేశంలో ఈనాడు లౌకిక జీవితంలో కన్పిస్తున్నంత అధ్యాత్మిక దారిద్ర్యం, అంధకారం ప్రపంచంలో బహుశా మరెక్కడా లేదు ఆభయవిద్వేషాలూ, వైమనస్యం మన జీవితాన్ని దుఃఖ భాజనం చేసివేస్తున్నాయి మన పురాతన ప్రత్యేక వారసత్వాన్ని చేజిక్కించుకొని అనుభూతిని తెచ్చుకొన్నట్లయితే ఈ దుఃఖం భ్రమనలె భ్రమసిపోతుంది శాంతి సౌఖ్యాలు పార్శ్వజనీనం అవుతాయి

యస్తు. సర్వాణిభూతాని ఆత్మన్యేవ అనుపశ్యతి
సర్వభూతేషు చాత్మానం తతోన విజుగుప్సతే

తనచుట్టూ వున్న జీవజాలమంతా తనలోనే నివసిస్తున్నట్లుతాను ఇతరులలో జీవిస్తున్నట్లు మనోనేత్రంతో దర్శించగలిగినవ్యక్తికిభయవిద్వేషాలుంటూఉండవేరవు తనకూ ఇతరులకూ మధ్య అధ్యాత్మసాధింపగలిగినప్పుడు అన్ని కష్టములు అన్ని దుఃఖాలు మంచుతలె విడిపోతాయి

యస్మిన్ సర్వాణి భూతాని ఆత్మైవ అభూత్ విజానతః
తత్రకో మోహః కః శోకః ఏకత్వం అనుపశ్యతః

మనం సాధించవలసిన మహాభియానం అద్వైతమనే గమ్యంకేసి, అంటే ఈశ్వరునికీ వ్యక్తికీ మధ్య అధ్యాత్మాన్ని దర్శించగలగాలిస్మూతి రీత్యా తాను అద్వైతివేనని మన దేశంలో ఇంచు మించు అంతా అంగీకరిస్తారు. కాని సిద్ధాంతానికీ మన ఆచరణకూ మధ్య ఉత్తర దక్షిణ ధృవాలకు ఉన్నంత అగాధం.

తాదాత్మ్యసిద్ధి

ఈతాదాత్మ్య సిద్ధ ఎంతో దూరం ప్రయాణిస్తే కాని మనకు అంతిమం చదు. కాని ఈ సత్యాన్వేషణ యాత్రలో మనకు దగ్గరలో వుండే మజిలీ మరోటి వుంది కొంత కృషిచేస్తే దానిని మనం చేరుకోగలం, మనంఎవరినిద్వేషిస్తామో ఎవరిని చూసి భయపడతామో అలాంటి వ్యక్తులతో సామభూతి ద్వారా అతాదాత్మ్యంఅలవరచుకోవడమేఈమధ్యే మార్గపు మజిలీ మనం స్త్రీ పురుషులం, ఎంతో అసంపూర్ణులం, దోషపూరితులం ఈశ్వరునితో తాదాత్మ్యం ఒక్కసారిగా మనం సాధించలేం. కాని ఇతరులను సాదుభూతితో అవగాహన చేసుకోలేకపోతే అలవాటు చేసుకొగలంఅపోహలు కాని భయం కానిమనలను ఆవహించినప్పుడు అందుకు కారకులైన వారి హృదయంతో మనం ఏకీభావం పొందాలి. ఇదే నిజమైన యోగం. తాము యోగులమనికాని తత్వశాస్త్ర వేత్తలమని కాని చాటుకోకుండానే సజ్జనులు అనేకులు వివిధ రంగాలలో ఈవాడు కూడ ఇలాంటి యోగ విధానాన్ని అవలంబిస్తున్నారు మన పక్షపాతం కూరిమ్మగాలతో నిండిన కీకారణ్యంగా మారిపోకుండా కాపాడుతున్నది ఇలాంటి సజ్జనులే

"యస్సోఅసౌపురుషః సోహమస్మి"

అదుగో అక్కడా వ్యక్తీ నేనూ ఒకటే సూర్యమండలంలో వుండే ఈశ్వరుడి ఉద్దేశించి ఈ మంత్రం చెప్పినట్టుగా మామూలుగా వ్యాఖ్యానిస్తారు. కాని అది సూర్య మండలంలోని ఈశ్వరుడి గురించిది మాత్రమే కాదని నా అభిప్రాయం, ఈభూమి మీద మన చుట్టూ వున్న జీవకోటిలో ప్రతి ఒక్కదానికీ అది అన్వయిస్తుంది అదిగో ఆ వ్యక్తి ఉన్నాడే అతడూ నేనూఒకటే వీరైనా వస్తువుకు అడ్డం ముందు పెట్టినప్పుడు దాని ప్రతిబింబం కనపడినట్లుగానే అని రెండు సరూపం అయినట్లుగానే మన చుట్టూ వున్న అందరికీ సద్య విదధీయరాని పారావ్యత వుంది మన జీవితంలో అనుక్షణంపాదభూతినీఅవగాహనానూఈ పరుచుకొని వ్యవహరించడం చేర్చినట్లయితే ఈ పరమార్థం, ఈ పెన్నిధానం మన చేజిక్కుతుంది ఈ పరమార్థాన్ని గ్రహించినప్పుడు అన్ని భయభ్రాంతులు విరిసిపోతాయి ఈతత్వాన్వేషణకు యోగాసనాలు కానినిరంతర అధ్యయనం కాని ఉపకరించవు. అనుక్షణం సమత్వాన్ని సాధించడం సామభూతులు అలవరుచుకోవడంవీచనశయడం వీటి వల్లనే ఈ గమ్యాన్నిమనం చేరుకోగలుగుదాం.

(ఆకాశవాణి సౌజన్యంతో)

ఉత్పత్తికి ప్రాధాన్యంతో ఆర్థిక వ్యవస్థ పునర్నిర్మాణం

రాష్ట్రాలకు నందా సలహా

పాట్నా. ఫిబ్రవరి 7

ఉత్పత్తికి ప్రాధాన్యం ఉండేవిధంగా ఆర్థిక వ్యవస్థను పునర్నిర్మించాలని కేంద్ర ప్రణాళిక మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నేడు రాష్ట్రప్రభుత్వాలకు సలహా ఇచ్చారు. ఉత్పత్తి సాధకం కాని పథకాలపై సాధ్యమైనంతవరకు వ్యయం తగ్గించాలనికూడా ఆయన సూచించారు

శ్రీ నందా ఇక్కడ ఒక పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రాలకు పై సూచనలు చేసినట్లు తెలిపారు.

భారత సైనికులకు ఉన్నిదుస్తులు

గ్రీసు రాజు బహూకరణ

న్యూఢిల్లీ ఫిబ్రవరి 7

సరిహద్దు ప్రాంతాలలో విధులు నిర్వహిస్తున్న భారత సైనికుల ఉపయోగార్థం గ్రీసురాజు స్వెటర్లూ, మఫ్లర్లూ, మేజోళ్లూ మొదలైన వందల ఉన్ని దుస్తులను బహూకరించారు.

ఈవాళ రాష్ట్రపతి భవనంలో గ్రీసురాజు తరఫున ఏథెన్స్ రాణి విలిని కేంద్ర పౌర సమితి అధ్యక్షులు శ్రీమతి ఇందిరాగాంధీకి అందజేశారు.

విద్యార్థులకు భావి జీవితంపై సలహాలు

ప్రత్యేక నిబంధనకి శిక్షణ

వాషింగన్, ఫిబ్రవరి 7

అమెరికన్ హైస్కూలు విద్యార్థులకు వారి భవితవ్యజీవితాలను గురించి సలహాలిచ్చే స్త్రీ పురుషులకు విద్యార్థుల అవసరాలను గురించి ప్రత్యేక శిక్షణ నిస్తున్నారు.

పాఠశాల వదలిన విద్యార్థులు, రోజురోజుకు మారుతుండే అమెరికన్ సాంకేతిక రంగంలో ప్రవేశించినప్పుడు ఎదుర్కొనే సమస్యలను గురించి ఈ ఉపాధ్యాయులు స్వయంగా తెలుసుకొనేటందుకు అమెరికా అంతటా యంత్రాలయాలు కర్మాగారాల్లో వచ్చే మూడు నెలలు, ప్రత్యేక శిక్షణ ఏర్పాట్లు చేయవలసిందిగా పారిశ్రామిక వేత్తలను కోరారు.

వివిధ వస్తువుల చేత వాణిజ్యం విని యోగాలు బ్యాంకింగు కమూనికేషనులు రవాణా ఆస్పత్రి వైద్యత్వ విషయాలు స్థానిక అర్థిక వ్యవస్థ వివిధ ఘట్టాలను వారక్కడ స్వయంగా తెలుసుకొంటూరు వచ్చే ఆయిదేళ్లలో ఎంత మంది కార్మికులు ఎలాఅవసర మోకూడా అక్కడ నిశ్చయిస్తారు.

కాలేజి చదువులకు వెళ్లదలచని అమెరికను పాఠశాల విద్యార్థులు తాము కార్మిక రంగంలో అడుగు పెట్టేముందు ఉన్నత పాఠశాలలోనే పాఠ్యమైనంత సాంకేతిక శిక్షణ పొందటం అవసరంగా అమెరికా వాణిజ్యమండళ్లు తలపెట్టిన కార్యక్రమంలో భాగంగా ఈ శిక్షణ ఏర్పాటయింది.

వినియోగ దారులకు నాసిరకపు బొగ్గు రవాణా

సరఫరాదారులపై ప్రభుత్వ చర్యలు

న్యూఢిల్లీ. ఫిబ్రవరి 7

ఉత్తమ రకపు రాతి బొగ్గును, కర్రబొగ్గును సరఫరా చేయాలని ఒప్పందం యేర్పరచుకొని నప్పటికీ కొన్ని బొగ్గు గనులు నాసి రకపు బొగ్గును సప్లయ్ చేస్తున్నాయన్న ఫిర్యాదులు అందాయి.

కాబట్టి నాసి రకపు రాతి బొగ్గును, కర్రబొగ్గునుఉద్దేశపూర్వకంగా సప్లయ్ చేసే రవాణాదారులపై గట్టి చర్యలు తీసుకోవాలని భారత ప్రభుత్వం నిశ్చయించిందని గనులు, ఇంధనాల మంత్రిత్వశాఖ ఈ నాడు ఒక పత్రికా ప్రకటనలో తెలిపింది.

ఆ ప్రకటనలో యింకా యిలావుంది:

బొగ్గు వ్యవహారాల సంస్థ, బొగ్గు వ్యవహారాల సంఘానికి చెందిన తనికీ అధికారులు, రవాణా చేయబడే బొగ్గును తనికీ చేసి ఒప్పందంలో అనుకున్న ప్రమాణాలలోవున్న బొగ్గును సరఫరా చేయనట్టి బొగ్గుగనుల వారిపై ఫిర్యాదు చేయవలసి వున్నది.

ఆ విధంగా నాసిరకం బొగ్గును తరచుగా సరఫరా చేసున్న వారిపై తీవ్ర చర్యలు తీసుకొని విద్యుచ్ఛక్తి కేంద్రాల వంటి ముఖ్యమైన పెద్దపెద్ద వాడకందారులు బొగ్గును సరఫరా చేసే బొగ్గు గనుల వారితో ఉభయులు సమిష్టిగా సమావేశ బొగ్గును నిర్ణయించి. ఆ ప్రకారం బొగ్గును అందజేయు పద్ధతిని ఒప్పందాలు చేసుకుంటే పరిస్థితి బాగా మెరుగు పడగలదని తలంచారు.

రాజకీయ బాధితుల పిల్లలకువిద్యాసౌకర్యం

హైదరాబాద్ స్టేట్ ఉద్యమంలో పాల్గొన్న వారి బిడ్డల చదువుకయ్యే ఖర్చులో సగం భరించడానికి కేంద్రం అంగీకారం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు ఫిబ్రవరి 7

1947-48 సంవత్సరాల కాలంలో హైద్రాబాద్ సంస్థానం ఇండియన్ యూనియన్‌లో లీనం చేయడానికై జరిగిన పోరాటంలో పాల్గొన్న రాజకీయ బాధితుల పిల్లలు మనుమలు మనుమరాండ్రకు విద్యాసౌకర్యాలు కల్పించడానికి జరిపే ఖర్చులో సగభాగం భరించడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది.

ఈ విషయాన్ని కేంద్రం లోగడనే అంగీకరించింది. తదనుగుణమైన పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు జరుపుతున్నది "రాజకీయ బాధితుల" నిర్వచనాన్ని ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం నిర్వచించింది 1947-48 సంవత్సరాల కాలంలో హైద్రాబాద్ సంస్థానంలో జరిగిన రాజకీయోద్యమాలలో పాల్గొన్నవారిని కూడా రాజకీయ బాధితులుగా పరిగణించడం జరుగుతుంది.

1962-63 సంవత్సరం నుండి తదితర రాజకీయ బాధితుల పిల్లలకువిద్యాసౌకర్యాలు కల్పించడానికి అయ్యే ఖర్చులో సగంభరించడానికి కూడా కేంద్రం అంగీకరించింది

మద్రాసు రాష్ట్రంలో అమెరికన్ కర్షక బృందం పర్యటన

మద్రాసు ఫిబ్రవరి 7

ముగ్గురు అమెరికన్ యువ కర్షకులు గార్డన్ కెవెక్ అడ్కిన్స్, వేన్ తెరాయ్ తర్స్టన్, మిస్ రూత్ అనా హారిసన్ ఈ నెల 4వ తేదీ ఉదయం ఇక్కడకు వచ్చారు మద్రాసు రాష్ట్రంలో మూడు కర్షక కుటుంబాల అతిథులుగా వీరు ఆరువారాలు గడుపుతారు.

మద్రాసు రాష్ట్ర యువ కర్షక సంఘం తరఫున జార్జిమాస్యుయేల్, ఆర్. వి. కాయారెడ్డి, కె. శంకరన్ వీరికి స్వాగత మిచ్చారు. ఈ సంఘం అధ్యక్షుడు వీరి పర్యటన ఇక్కడ కొనసాగుతున్నది

గత అక్టోబరు మొదట్లో ఇండియాకు వచ్చిన ఈ అమెరికన్ యువజనులు సంజాలు. ఆంధ్ర ప్రదేశ్ రైతు కుటుంబాలలో అతిథులుగా ఉన్నారు తమ ఈ పర్యటన ఆనందంగానూ, విజ్ఞానపూరితంగానూ ఉన్నదని మిస్ హారిసన్ అన్నారు. "అత్యంత స్నేహశీలురు, దయార్థ్రహృదయుల మధ్య మేం కాలంగడిపాం"

ప్రతిరైతు కుటుంబంతోనూ వారు కొద్ది వారాలు మాత్రమే గడిపి భారతీయ కర్షకులతో సౌభ్రాతృత్వంగా స్నేహంచేసుకొని పరస్పర జీవిత రీతులను ఒకరికొకరు అర్థం చేసుకొన్నామని శ్రీ అడ్కిన్స్ అన్నారు.

నూతన వ్యవసాయ పద్ధతులు కొత్త పంటలు, వ్యవసాయ యంత్రనిర్వహణలో నూతన విధానాలు తెలుసుకొంటున్నప్పుడు మాకెంతో సరదాగా ఉన్నదని శ్రీ తర్స్టన్ చెప్పారు.

గుంటూరు, కృష్ణాజిల్లాల పైతాంగానికి ప్రశంస

ఆంధ్ర ప్రదేశ్‌లో తమ పర్యటనను శ్రీ అడ్కిన్స్ వర్ణిస్తూ అక్కడ గ్రామీణ యువజనోద్యమం ప్రబలంగా ఉన్నదన్నారు. కృష్ణజిల్లాలో గొట్టపు బావుల నిర్మాణం వంటి స్వయం సహాయ పథకాలు తమకెంతో నచ్చినవన్నారు. గుంటూరుజిల్లాలోని అభ్యుదయ కర్షక అభివృద్ధి పథకాలను మిస్ హారిసన్ వర్ణించింది.

మద్రాసు రాష్ట్రంలో తంజావూరు జిల్లా పెడుంబాలంలో ఎస్. ఎస్ రామలింగంకి శ్రీ అడ్కన్సు మదురై జిల్లా పాపాం పట్టిలో డి.అత్యుజీ నాయకర్‌కి శ్రీతరిస్టన్ కోయంబత్తూరులో శ్రీ అవినాశలింగం హోమ్‌సైన్సు కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజమ్మాళ్ పి. దేవదాసుకి మిస్ హారిసన్ అతిథులుగా ఉంటారు. మన్ హారిసన్ గృహ శాస్త్ర పట్టభద్రురాలు.

అంతర్జాతీయ కర్షకుల ఉద్యమ సహాయం

అంతర్జాతీయ యువకర్షక విద్యమయం (ఐ. ఎఫ్ వై. ఎ) కార్యక్రమం క్రింద ప్రస్తుతం భారత దేశంలో మొత్తం ఏడుగురు అమెరికన్ యువజనులు పర్యటిస్తున్నారు విశ్వశాంతికి ప్రజల మధ్య అవగాహన ప్రాతిపదిక అనే సూత్రాలను పాటించారు ఈ ఐ.ఎఫ్ వై. కార్యక్రమం ప్రారంభమయింది అమెరికా వ్యవసాయ శాఖ వ్యవసాయ విశ్వవిద్యాలయాలు కళాశాలలు సహకార సంస్థల పర్యవేక్షణ సరఫున జాతీయ 4-హెడ్ క్లబ్ ఫౌండేషను ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నది 1948 లో ప్రారంభమైన ఈ ద్విపార్శ్వ కార్యక్రమం క్రింద 1293అమెరికన్ ప్రతినిధులు ఇండియాతో సహా 64 దేశాల 1477 మంది యువ కర్షకుల వినిమయం జరిగింది.

రక్షణ నిబంధనల క్రింది రాష్ట్రంలో రక్షిత ప్రదేశాల ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు ఫిబ్రవరి 7

భారత రక్షణ నిబంధనల క్రింద రాష్ట్రంలో 17 ప్రదేశాలను రక్షిత ప్రదేశాలుగా రాష్ట్ర ప్రభుత్వం నేడు ప్రకటించింది

అనుమతి పొందని వ్యక్తులు ఈ ప్రదేశాలలో ప్రవేశించకుండా ఉండడానికై ఈ చర్య గైకొనడం జరిగింది

రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన ఈ ప్రకటనకు గెజిట్లలో కూడా ప్రకటించారు ఈ ప్రదేశాలలో ప్రవేశించడానికి అనుమతి ఇవ్వవలసిన అధికార్ల జాబితాను కూడా ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

నగరంలో ఈ క్రింది ప్రదేశాలను రక్షిత ప్రదేశాలుగా ప్రకటించారు. ప్రాగాటూల్స్ కార్పొరేషన్, పరూనగర్ వద్ద గల ఆల్ ఇండియా రేడియో ట్రాన్స్‌మిషన్ రిసీవింగ్ స్టేషన్, నికిందరాబాద్, సైఫాబాద్, గౌలిగుడాలవద్దగల టెలిఫోన్ ఎక్స్ఛేంజి ఆఫీసు లాలాగుడావద్దగల రైల్వే వర్క్‌షాప్.

విశాఖపట్నంలో ఈ క్రింది ప్రదేశాలను రక్షిత ప్రదేశాలుగాప్రకటించారు

విశాఖపట్నం రేవుకు చెందిన పోర్టు ఎలక్ట్రిక్ సబ్‌స్టేషన్ ఇండియన్ ఆయిల్ కంపెనీ లిమిటెడ్ కాల్ చెక్స్ ఆయిల్ రిఫైనరీ, పోర్టు వర్క్‌షాప్ (డెడాక్‌తో సహా) నావల్ డాక్‌యార్డ్ వర్క్‌షాప్, డాక్ ప్రాంతం పోర్టు టెట్ ప్రాంతం పోర్టు మొదలైనవి.

గుంటూరు జిల్లాలోని నంబూరు వద్దగల ఆల్ ఇండియా రేడియో ట్రాన్స్‌మిటింగ్ స్టేషన్ మా కృష్ణా ఎర్రమాన్ స్టేషన్ల మధ్యగల రైల్వే బ్రిడ్జిని కూడా రక్షిత ప్రదేశాలుగా ప్రకటించారు.

దాసు హత్యకేసులో విలియమ్స్‌పై విచారణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికిందరాబాద్ మూడవ అసిస్టెంటు సెషన్స్ జడ్జి శ్రీ కె. వెంకటరత్నం విలియమ్స్‌పై నేరపు విచారణ మళ్ళీ ప్రారంభించారు. ప్రాగాటూల్స్ కార్పొరేషన్ కార్మికుడైన దాసును ఉమ్మడి లక్ష్యసాధనకోసం తీవ్రంగా గాయపరచారనే నేరంక్రింద శిక్షితులైన మరో కొందరితోపాటు చట్టవిరుద్ధమైన గుంపును ఏర్పాటు చేశాడని విలియమ్స్‌పై నేరం ఆరోపించారు.

పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ వి. యస్. అళోకకు అడ్వొకేటు శ్రీ కె. సీతాపతిరావు తోడ్పడుతున్నారు నిందితులు చేసికొన్న అపీళ్ళలో తీర్పువెలువరిస్తూ, మరణించిన దాసుపై దాడిజరపటంలో ఉపయోగించిన ముఖ్యవస్తువులైన కర్రలను నశింపజేయాలని హైకోర్టు ఉత్తర్వులు చేసిందనీ, ఆ ఉత్తర్వులనుపరిశీలించి డిఫెన్స్ న్యాయవాది శ్రీ అనంతరావు కోరినట్టుగా ప్రత్యక్ష సాక్షులచేగుర్తించబడటానికి వానిని ప్రవేశపెట్టజాలవనీ శ్రీ సీతాపతిరావు కోర్టుకు తెలియజేశారు.

కేసులోని ప్రత్యక్షసాక్షుల్లో ఒకరు ప్రాగాటూల్స్ కార్పొరేషన్‌లో ఉద్యోగి. శ్రీ నందగోపాల్ తమ వాఙ్మూలంలో తాను మార్కెట్టుపోతూ ఉండగా ప్రాగాటూల్స్ కార్పొరేషన్ దగ్గర కొందరు వ్యక్తులు ఒక మనిషిని కొడుతూఉండగా చూచానని అన్నారు ఆ మనిషిని కర్రలతోనూ చేతులతోనూ కొట్టారని అన్నారు. రాములు, ఎల్లయ్య, చిన్నస్వామి ఆ మనిషిని కర్రలతో కొడుతూఉండగా తానుచూచానన్నారు. ఇతర నిందితులు వెంబడి నిందితుడు విలియమ్స్‌కూడా ఉండినాడని అతడు తెలిపాడు.

గాయాలుతగిలిన వ్యక్తిని చూచిన తర్వాత తానూ ఇతరసాక్షులూ అతడు తమబాయకుడైన దాసే అని తాము గుర్తించామని నందగోపాల్ తెలిపాడు నీలం, శ్యామరావూ గాయపడిన వ్యక్తిని మోసికొని వెళ్ళి ఒకగోడ పక్కన కూర్చుండ పెట్టారు పోలీస్ వ్యాన్ అక్కడికివచ్చి, గాయాలుతగిలిన వ్యక్తిని గాంధీఆసుపత్రికి తీసుకొని వెళ్ళింది.

న్యూఢిల్లీ. ఫిబ్రవరి 7

అకాలీ నాయకుడు పంథ్‌సింగ్ నేడు ప్రధాని నెహ్రూను కలుసుకుని శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీ తరఫున 60 000 రూపాయల చెక్కును జాతీయ రక్షణ నిధికి సమర్పించారు.

సమితి లక్ష్యాలను చాలా వరకు సాధించాము

కాంగో పరిస్థితిపై ఉథాంట్ ప్రకటన

ఐక్యరాజ్యసమితి, ఫిబ్రవరి 7 (పి.టి.ఐ.)

కాంగోలో పరిస్థితిని కొంతకాలం పాటు జాగ్రత్తగా పరిశీలించిన పిమ్మట అక్కడనుండి సమితి సైనిక దళాలను ఉపసంహరించాలి అన్న ప్రతిపాదన కాంగోలోచాలావరకుసమితి ఆదేశాల ఫలవదంగా అమలుజరపడం జరిగిందని, సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ నిన్న భద్రతా సంఘంలో అన్నారు.

కాంగో నుండి క్రమక్రమంగా సమితి సైన్యాలను కొద్దికొద్దిగా ఉపసంహరించినప్పటికీ ఒక సంవత్సరం పాటు సైనికులను ఉంచడం అవసరమన్న విషయాన్ని శ్రీ ఉథాంట్ ముందే గ్రహించారు.

కాంగోలో సమితి సైనిక చర్యలు జరుపవలసిన దళ పరిమాణం పెరుగుతుందని చెంటనే అక్కడ నుండి సైన్యాలను ఉపసంహరించాలని దీని అర్థంకాదని ఆయన అన్నారు.

అయితే సైనిక దళాల ఉపసంహరణ కార్యక్రమాన్ని ఇప్పటి నుంచే రూపొందిస్తామని, ఈ కార్యక్రమంలో ప్రథమ దశ ఫిబ్రవరి నెల ఆఖరుకు పూర్తికాగలదని అన్నారు

దళం వారీగా సైనిక ఉపసంహరణ కార్యక్రమం జాగ్రత్తగాను, క్రమంగాను కొనసాగుతుందని ఆయన అన్నారు

సమితి ఆదేశాలను శ్రీ ఉథాంట్ ఈవిధంగా వివరించారు. కాంగో ప్రాదేశిక గౌరవప్రతిపత్తిని స్వాతంత్ర్యాన్ని నిలబెట్టడం శాంతి భద్రతలను నెలకొల్పడంలో కేంద్ర ప్రభుత్వానికి సహాయపడటం తిరిగి అంతర్యుద్ధం ప్రజ్వరిల్లకుండా నిరోధించడం సమితి సైనిక దివత్వం క్రింద లేని విదేశాలకు చెందిన అన్ని విధాలైన సైనిక దళాలను, వారి సలహా దారులను, యింకా కిరాయి సైనికులను కాంగోనుండి పైటకు పంపివేయడం కట్టాలుగా పేరు పాటు విధానాన్ని అంతమొందించి నప్పటికి తిరిగి అటువంటి పోరాటాలు తల ఎత్తకుండా నిరోధించడానికి అప్రమత్తతతో వ్యవహరించాలని శ్రీ ఉథాంట్ హెచ్చరించారు.

అయితే శాంతి భద్రత రక్షణల దృష్ట్యా, దక్షిణ కసైకు త్వరలోనే సమితి సైన్యాలను రప్పించాల్సిన అవసరం కనపడుతున్నదని అన్నారు

సాంకేతిక సహాయ సమస్యను గురించి ప్రస్తావిస్తూ, సమితి సహాయక కార్యక్రమాలకు తోడుగా కాంగోకు సాంకేతిక సహాయాలను చేసే విషయమై కాంగో రిపబ్లిక్‌తో సలహా సంప్రదింపులు కొనసాగుతున్నవనీ శ్రీఉథాంట్ అన్నారు.

రాజకీయ ఉద్దేశ్యాలతో యితర రాజ్యాలు పోటీతో చేసే సహాయాల వల్ల కాంగో ఐక్యతకి ఎట్టి ప్రమాదం రాకుండా ఉండేవిధంగా చూడటం చాలా అవసరమని ఆయన అన్నారు.

అత్యంత క్లిష్టపరిస్థితులలో, సమితి సాధించిన ఘన విజయం ఐక్యరాజ్య రాజ్యసమితికి ఎంతో గర్వకారణమని ఆయన అన్నారు.

కాంగోలో అనుభవం దృష్ట్యా అటువంటి క్లిష్ట పరిస్థితులలో అంతర్జాతీయ సంస్థకు చెందిన సైన్యాలను ఆయా కల్లోలిత ప్రాంతాలకు పంపాలంటే నిర్దిష్టంగాను, పరిమిత ప్రయోజనాల సాధనకు ఏర్పడ్డ అట్టిసంస్థ అధీనంక్రింద దాని ఆదేశాలను ఖచ్చితంగా, యితరుల జోక్యంతో సమిష్టిలేకుండా అమలు పర్చడం ఎంతో అవసరం అన్న విషయం బాగా స్పష్టమయిందని శ్రీ ఉథాంట్ అన్నారు.

తూర్పు యూరోపియన్ దేశాలలో ఆర్. వి. నెహ్రూ పర్యటన

న్యూఢిల్లీ. ఫిబ్రవరి 7

నిపుణుల వ్యవహారాలశాఖ కార్యదర్శి ఆనరబుల్ శ్రీ ఆర్. కె. నెహ్రూ ఈ నెల 14 నుండి కొన్ని తూర్పు యూరోపియన్ దేశాలలో పర్యటనకై బయలుదేరనున్నారు.

విజ్ఞాన శాస్త్రపరిశోధనలో ఆటవస్తువుల ఉపయోగం

ఇళ్లలోనూ, స్కూళ్లలోనూ లోటాలు, బారాలు, రబ్బరు, జాల్లూ యాపిల్ పండ్లు ఆడుకొనే బెలూన్లు, ఎలెక్ట్రిక్ సంకేతాలవంటి పాఠ్యాంశ వస్తువులు అద్భుత విజ్ఞానశాస్త్ర పరికరాలుగా ఉపకరించగలవు కావలసిందల్లా వాటిని తెలివిగా అమర్చుకోవటమే.

ఇటువంటి సాధారణ వస్తువులతో స్కూలులో సైన్సు విద్యార్థుల ఆసక్తి పెంపొందించటానికి అవకాశాలుంటుంది. సైన్సు ఉపాధ్యాయులు కూడా పాఠాలు చెప్పటానికి, ప్రయోగాలు చేసి చూపించటానికి సంక్లిష్టమైన, వ్యయ ప్రయాసలతో కూడిన సాధనాలతో తంటాలు పడనవసరం ఉండదు.

చరిత్రలో గొప్పశాస్త్రవేత్తలు చాలా మంది ఇట్టిసాధారణవస్తువుల ప్యాకాలనే కీర్తి గడించారు. రెండువేల సంవత్సరాల క్రిందట అలెగాండ్రియాలో హెలాన్ ప్రదర్శించిన జెట్ ప్రొపెలుస్టీము ఇంజను అనే ఆట వస్తువే ఆవిరి, గ్రాము, టర్బయిన్లు జెట్ ఇంజన్లు రాకెట్ మోటార్లకు సంబంధించిన సూత్రాలు బోధించటానికి నేటికీ ఉపయోగింప బడుతున్నది. "వసాలోని లీనింగ్ టవరు" మంచి బరువులు ఎడవేయటం ద్వారా గెలిలియో నేటి విజ్ఞాన భావ విప్లవానికి తోడడినాడు.

సైన్సు అధ్యాపకులు లేబరేటరీ సిలిండర్లకు బదులు జామ్‌జార్లు, టబ్బర్లూ కాయిల్ స్ప్రింగులకు బదులు రబ్బరు బాళ్ళను ఉపయోగించటం ద్వారా సైన్సుబోధన, ప్రయోగాలను సుకరం చేయవచ్చు. అయితే మరింత ముఖ్యమైన విషయంలో వీటికి సంబంధించిన శాస్త్ర విజ్ఞానాన్నిగురించి క్షుణ్ణంగా పునః పరిశీలన చేయవలసి ఉంటుంది.

రెండవప్రపంచసంగ్రామసమయంలో ఈ వ్యాపార రచయిత ఇందుకుసంబంధించి ఒక పరీక్షజరిపాడు. మిలిటరీ, సైన్సు బోధన అభివృద్ధికిజరిపిన కృషిలోఇదొక భాగం. ఇందుకు కావలసిందల్లా రెండు యాపిలు పండ్లు (లేక

ప్రణాళికాభివృద్ధి రక్షణావసరాలకు విరుద్ధంకాదు: శ్రీ నందా వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6

ప్రణాళికకు అనుగుణంగా అభివృద్ధి సాధనకై స్వయం చేయడం దేశరక్షణావసరాలకు విరుద్ధం కాదని సుస్పష్టంగా తెలిసినట్టు కేంద్ర ప్లానింగ్ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నేడిక్కడ ప్రకటించారు.

"ప్లానింగ్ లో ప్రాధాన్యంకల సూత్రాంశాలు" అనే విషయంపై ఆలిండియా రేడియోలో ప్రసంగిస్తూ శ్రీ నందా పై విధంగా అన్నారు.

దేశరక్షణ సన్నాహాలకు సంబంధించిన కార్యకలాపాలు మందగింప చేసే ప్రసక్తే లేదని ఆయన అన్నారు.

రక్షణ వ్యయాన్ని ఇతోధికం చేయవలసియున్నది. శాంతి కాలంలో కన్న రెట్టింపు ఖర్చుస్థాయిని అతి త్వరలోనే చేరుకోనున్నది. ఇదిఅత్యంత ప్రధానమైన విషయమని ఆయన అన్నారు.

"అదే సమయంలో దానితో సమానంగా ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందాలి" ఇక మనం జాతీయ ప్రణాళికలో రక్షణ, అభివృద్ధి అనే రెండు అవిభాజ్యావయవాలుగా విషయాలుగా పరిగణించాలి" అని శ్రీ నందా అన్నారు.

రక్షణకు సమస్త వనరుల సమీకరణ అనే సమస్య, "ప్రాధాన్యాల పునర్నిర్ణయంకంటే, ఉన్నవాటి సమర్థతతో అమలుజరపడంపై ఆధారపడి ఉన్నట్టు కన్పిస్తున్నది.అని శ్రీనందా అన్నారు"

పొరులు వాడకాన్ని తగ్గించుకోవాలి

రక్షణ వ్యయాన్ని యింకా పెంచుకుంటూ పోవాలని, శాంతికాలంలో మామూలుగా చెల్లిస్తున్న దానికంటె రెట్టింపు పైచిలుకు మొత్తాన్ని రక్షణ శాఖ ఖర్చు పెట్టగల స్థితికి త్వరలో రాగలగాలనీ, దీనికి మనం ప్రథమ ప్రాధాన్యం యివ్వడం అత్యవసరమనీ ఆయన చెప్పారు. ప్రస్తుత అత్యవసర పరిస్థితి ఏకొద్ది నెలలు మాత్రమో ఉండేది. అయ్యేట్టయితే పొరులు వాడకాన్ని పూర్తిగా తగ్గించుకొని అభివృద్ధి కృషిని కూడా శాక్యతకంగా తగ్గించి వేసి, ఆవిధంగా ఆదా చేసే సొమ్మును రక్షణ వ్యయానికి సున్నించడానికి వీలయ్యేనని. కాని నేటి అత్యవసర పరిస్థితి యింకా ఎంతో కాలం పాటు ఉండబోతోంది గనుక మన రక్షణ వ్యవస్థను భారీయెత్తున అభివృద్ధి పరుచుకోడానికి కృషిచేయవలసి వుందని అన్నారు. ఈఅవసరాలకు అనుగుణంగా మన ఆర్థిక వ్యవస్థనుకూడా విస్తృత పరుచుకోవలసి ఉంటుందనీ, అందువల్ల రక్షణకృషి, అభివృద్ధికృషి మన ప్రణాళిక లో అంతర్భాగాలుగా పరిగణించవలసి వుంటుందని చెప్పారు. దేశంలో పారిశ్రామిక పరిణామాన్ని త్వరితపరచి, సామాజిక వ్యాయం, సమత అనే లక్ష్యాలకేసి శీఘ్రంగా పురోగమించడానికి యీ అత్యవసర పరిస్థితి తోడ్పడ గలదనికూడా తాము ఆశిస్తున్నామని ఆయన అన్నారు.

ఉక్కు పరిశ్రమలో అధికోత్పత్తి

ఉక్కు పరిశ్రమలో అధికోత్పత్తి సాగేందుకు వీలుగా తగు యేర్పాట్లు చేయబడినాయనీ, ముఖ్యంగా దేశ రక్షణకు కావలసిన ఆయా తరహాల ఉక్కు ఉత్పత్తిని పెంచడం జరుగుతోందని మంత్రి అన్నారు. ముఖ్యమైన శాఖాంశాలలో దేశరక్షణావసరాలకు అనుగుణంగా ఉక్కురోలింగు కార్యక్రమాలను మార్పు చేయడం జరిగిందని కూడా చెప్పారు. "సాయుధ సైన్యాలకుసరఫరాచేసే ఆటోమొబైల్ వాహనాలకు ప్రసూణాల నిర్ణయించడం జరిగింది. యంత్రపరికరాల ఉత్పత్తి పెంపొందించబడింది ఇంజనీరింగు మొదలైన పరిశ్రమల సామర్థ్యాన్ని పూర్తిగా వినియోగించుకునే నిమిత్తం అనువైన ప్రణాళికలు రూపొందించబడ్డాయి. భారీ పరిశ్రమలకు, ముడి సరుకును, అవసరమైన ఖనిజాలను తగు ప్రమాణంలో సరఫరా చేయడానికి సమన్వితంగా కృషి జరుగుతోంది. విద్యుత్తు ప్రాజెక్టులకు అనుకున్న దానికంటె ముందుగానూ రికార్డుస్థాయి విద్యుత్తు ఉత్పత్తి ప్రారంభించడానికి కృషి జరుగుతోంది. అవసరమొచ్చినప్పుడు వినియోగించుకోడానికి వీలుగా జనరేటింగ్ సెట్లను సమీకరించబడుతున్నాయి.

రైల్వేల కృషి

1961 నవంబరు డిసెంబరులలో కంటె 1962 నవంబరు, డిసెంబరులలో రైల్వేలపై వరువుగా 15 శాతం, 23 శాతం అధికంగా రవాణాలు జరిగాయి రైల్వే వర్కుషాపులలో వాగన్లు హెచ్చుగా ఉత్పత్తి అవుతున్నాయి ముఖ్యమైన రోడ్లను లభ్యవృద్ధి పరచడానికి కృషి జరుగుతోంది.

వ్యవసాయం

దేశం త్వరితంగా అభివృద్ధి సాధించాలన్న, రక్షణ కృషి సమర్థంగా సాగాలన్న వ్యవసాయాన్ని అభివృద్ధి పరచడం అత్యవసరం, రెండవ ప్రణాళిక చివరి సంవత్సరంలో అందుకున్న స్థాయినిమించి వ్యవసాయోత్పత్తులు ఇటీవల సంవత్సరాలలో తగినంతగా పెరగకపోవడం విచారకరం వ్యవసాయరంగంలో త్వరితగతిని పురోగమనం సాధించడంకోసం అనేక కొత్త చర్యలు తీసుకోబడుతున్నాయి. తీవ్రమైన కృషిద్వారానూ, గ్రామీణ పరిణామ సమీకరించి కట్టుదిట్టంగా వ్యవస్థీకరించడం ద్వారానూ మనం యీ లక్ష్యాన్ని త్వరలో అందుకోవలసి ఉంటుంది. నిన్నటరాత్రి నీటి పారుదల సౌకర్యాలు, భూసార సంరక్షణ మెట్టసాగు కార్యక్రమాలు వేగంగా కొనసాగించబడుతున్నాయి. వత్తి మూడెనెంజలు వరి జొన్నలు. కాయధాన్యాల విషయంలోకూడా హరిత వ్యవసాయపద్ధతి అవలంబించబడుతోంది. సమాజ అభివృద్ధి కార్యక్రమంలో వ్యవసాయానికి పూర్వం కన్నా ఎక్కువ ఖర్చు చేయబడుతుంది. భారీ మధ్యతరహా ప్రాజెక్టులక్రింద లభించే నీటి సదుపాయాన్ని వేగంగా వినియోగంలోకి తేవడానికి కృషిజరుగుతోంది మన వ్యవసాయం ప్రణాళికలు జయప్రదంకావడం చాల ముఖ్యం వ్యవసాయ కార్యక్రమాలను సమీక్షంగా పరిశీలనచేసి పోలాలను త్వరలో పొలిగించ వలసిందిగా ప్లానింగు కమిషను రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేసింది.

సాంకేతిక సిబ్బందికి శిక్షణ

దేశానికి కావలసిన ఆయా తరహాల సాంకేతికసిబ్బంది ఎంతో మగింపు చేసి వీరిని తరఫీదుచేసి నిమిత్తం అనేక దర్యలు తీసుకోబడాయని కూడా శ్రీ నందాచెప్పారు దేశరక్షణ అవసరాలకు ఆర్థికాభివృద్ధికి కావలసిన సిబ్బందిని తర్ఫీదు చేసే విషయమై సమన్వితమైన దృక్పథాన్ని అవలంబించవలసి ఉంటుందని కొత్తగా కొన్ని స్వల్పకాలిక తిరగములను ప్రవేశ పెట్టడం అమలులో ఉన్న శిక్షణ కార్యక్రమాల గడువును తగ్గించడం శిక్షణ సౌకర్యాలని స్తరణ మొదలైన చర్యలు ద్వారా యీ లక్ష్యం సాధించబడుతోందని చెప్పారు.

విదేశీ సహాయం విషయం ప్రస్తావిస్తూ యిది అతి జరూరుగా తీర్చ వలసిన ప్రధాన సమస్య అని, దీనిని అనేక కొత్త సమస్యలను ఎదుర్కొంటున్న యీ సమయంలో మనకు సహాయం చేస్తున్న మిత్ర దేశాలు తాము అందజేసే సహాయాన్ని ఆయా ప్రాజెక్టులలో అమలుబరిచకుండా దానిని అవసరాను గుణంగా వినియోగించుకొనడానికి అవకాశం కల్పించ గలవని ఆశిస్తున్నామని కూడా అన్నారు. విదేశాల ధన సహాయం అందజేయడంలో ఇప్పుడు చాలా జాప్యం జరుగుతోందని. యీ జాప్యాన్ని తొలగించడానికి వీలుగా ప్రస్తుత విధానాలను సవరించడం అవసరమని కూడా అన్నారు.

మితవ్యంతో పథకాల నిర్వహణ

రక్షణ కృషి సమర్థంగా సాగాలంటే ప్రస్తుత పూర్వాపర క్రమాలను పెద్ద యెత్తున మార్పు చేయడంకంటే త్వరిత గతిని సమర్థతతో మితవ్యయంలో ఆయా కార్యక్రమాలను అమలు జరపడం ఎక్కువ అవసరంగా కన్పిస్తోందని శ్రీ నందా ఉద్ఘాటించారు.

"సామాజిక వ్యవస్థ నిలకడగా వుండడం, అధికంగా స్వయం పోషకత్వాన్ని సాధించడం, శాస్త్రీయ సాంకేతిక రంగాలలో పురోగమనం, జాతీయ రక్షణకు పునాదులు. మన పంచవర్ష ప్రణాళికల ఫలితంగా ఈ పునాదులమ క్రమంగా బలపరుచుకుంటు వచ్చాం. దేశానికి ఉజ్జ్వల భవిష్యత్తు ఉందన్న విశ్వాసం కలగడానికి ఇదే ముఖ్య హేతువు. దేశం త్వరితంగా ఆర్థిక, రక్షణ రంగాలలో అభివృద్ధి చెందాలంటే ఇంకా చేయవలసింది ఎంతో వుంది. మనమంతా ఇంకా ఎక్కువగా త్యాగాలు చేయడం గురుతరమైన భారం వహించడం అవసరం. వ్యక్తిగతంగానూ, ఒక జాతిగానూ కూడా కర్తవ్య నిర్వహణలో మనం వెనుదీయమని విశ్వసిస్తున్నామ. ఈ బాధ్యతలను క్రమంగా నిర్వర్తించగల శక్తిసామర్థ్యాలను ఈ తరుణంలో మనం ప్రదర్శించాలి."

ప్రధానితో అకాలీనాయకుని సమావేశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7

అకాలీ నాయకుడు సంత్ ఫతేసింగ్ నేడు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీతో సమావేశమయ్యారు.

జపాన్ ప్రధానిపై హత్యకు కుట్ర

అనుమానంపై ముగ్గురు తీవ్ర వాదుల అరెస్టు

ఒసాకా, (జపాన్) ఫిబ్రవరి 7 (ఎ.పి.)

జపాన్ ప్రధాని సాతోయాటో ఇసాకు, అధికార పక్షానికి చెందిన తదితర ప్రముఖులను హత్య చేయడానికి కుట్ర పన్నుతున్నారనే నేరంపై మితవాద పక్షాలకు చెందిన ముగురు తీవ్రవాదులను అరెస్టు చేసినట్టు ఒసాకాలో పోలీసులు నేడు ప్రకటించారు.

కమ్యూనిస్టు చైనాతో జపాన్ వాణిజ్య సంబంధాలపట్ల నిరసనగా వారిహత్యకు సంకల్పించినట్టు పోలీసులు పేర్కొన్నారు.

మితవాదపక్షానికి చెందిన అతివాదులు పెక్కుమంది కత్తులతో టోక్యో వస్తున్నారనే వార్తల వల్ల జపాన్ ప్రధాని శ్రీ సాతోయాటో ఇసాకు నివాసంవద్ద రక్షణ ఏర్పాట్లు చేసినట్టు జపాన్ వార్తాసంస్థ కోనడో నేడు ప్రకటించింది

అంగోలాలో షోంబే పోర్చుగీస్ వార్తాసంస్థ ప్రకటన

లిస్బన్, ఫిబ్రవరి 7

కాటంగా ప్రెసిడెంట్ షోంబే నిన్నటిదినం అంగోలాకు వచ్చినట్టు పోర్చుగీస్ వార్తాసంస్థ "అనీ" పేర్కొన్నది.

మోషీసభలో పాక ప్రతినిధి ప్రసంగానికి ఇండియా సమాధానం

మోషీ ఫిబ్రవరి 7 (పి.టి.ఐ)

కాశ్మీర్ సమస్యపట్ల ఇండియా వైఖరిని విమర్శిస్తూ పాకిస్థాన్ ప్రతినిధి నిన్నటిరోజున చేసిన ప్రసంగానికి సమాధానంగా ఆఫ్రికా త్రికాల సమైక్యతా సమావేశాలలో పాల్గొంటున్న భారత ప్రతినిధివర్గం నేడు సమాధానం ప్రకటించింది

కాశ్మీర్ సమస్యపై ఇండియా-పాకిస్థాన్ దేశాల మంత్రుల స్థాయి సమావేశం జరుగుతున్న సమయంలో చర్చలు భంగం కలగించే చర్యలకు ఉభయులూ పూనుకోరాదని తీర్మానించిన తీర్మానాన్ని పాక్ ప్రతినిధి ప్రసంగం ఉల్లంఘించిందని నేట సమాధానం పేర్కొంటున్నది.

ఈ అంగీకారానికి విరుద్ధంగా పాక్ ప్రతినిధి ప్రసంగించడంవల్ల తాము సమాధానం చెప్పకతప్పలేదని వివరిస్తూ భారత ప్రతినిధివర్గం కాశ్మీర్ సమస్య పూర్వాపరాలను వివరించింది.

'పి. యస్. పి వైఖరి మారనిదే చర్చలు అసాధ్యం

లక్నో, ఫిబ్రవరి 7

పి. యస్. పి జాతీయ కార్యవర్గ తీర్మానం దేశంలో సోషలిస్టు ఉద్యమం ఐక్యతకు హాని కలిగించిందని సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ రాజ్ నారాయణసింగ్ నేడిక్కడ అన్నారు.

పి యస్. పి కార్యవర్గం తమ తీర్మానం ద్వారా ఐక్యతా యత్నాలను నిరాకరించిందని ఆయన అన్నారు భరత పూర్ లో సోషలిస్టుపార్టీ ఆమోదించిన తీర్మానాలకి ఆయన అంగీకరించే పార్టీల మధ్య తిరిగి చర్చలు జరగవలసిన అవసరమని కూడా అన్నారు.

రాబర్ట్ జాఫ్రీ బాలేబృందం సభ్యులు రాధాకిషన్ హోమ్‌ను సందర్శించినప్పటి దృశ్యం.

వచ్చేఆర్థిక సంవత్సరంలో కేంద్రం అదనపు పన్నులు విధించే సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7 (పి. టి. ఐ)

రక్షణ వ్యయం హెచ్చడం తృతీయ ప్రణాళికా ప్రాజెక్టుల పెటుబడి అత్యధిక స్థాయిలో ఉండటంతో, వచ్చే ఆర్థిక సంవత్సర కాలంలో పన్నుల విధింపు రుణాల సేకరణ ద్వారా కేంద్ర ఆర్థిక మంత్రి అదనపు నిధులను సమకూర్చవలసి ఉంటుందని పి. టి. ఐ, ప్రత్యేక విలేఖరి పేర్కొంటున్నారు.

ఈ నెల 28 వ తేదీ నాడు సాయంత్రం ఐదు గంటలకు లోక్ సభలో 1968-69 ఎంత్సర బడ్జెట్ ప్రతిపాదనలను శ్రీ మొరార్జీ దేశాయ్ ప్రవేశపెడతారు.

తృతీయ ప్రణాళిక రీత్యా కేంద్ర ప్రభుత్వం 1100 కోట్ల రూపాయల మేరకు అదనపు పన్నులు విధించ వలసి ఉంటుంది తృతీయ ప్రణాళిక మొదటి రెండు సంవత్సరాలలో ఈ ప్రణాళికా కాలమంతటిలో 750 కోట్ల రూపాయల ఆదాయాన్ని కల్పించే అదనపు పన్నులను శ్రీ దేశాయ్ విధించారు. వచ్చే మూడేండ్ల కాలంలో ఆయన మరి 350 కోట్ల రూపాయల మేరకు అదనపు నిధులను సమకూర్చ వలసి ఉన్నది. దానికితోడు ప్రస్తుతం హెచ్చించిన రక్షణవ్యయం నిమిత్తంకూడా ఆయన అవసమైన నిధులను సమకూర్చ వలసి ఉన్నది.

వచ్చే సంవత్సరం రక్షణ వ్యయాన్ని రెట్టింపు చేయవలసి ఉంటుందని శ్రీదేశాయ్ సూచన ప్రాయంగా ఇదివరకే పేర్కొన్నారు. వర్తమాన సంవత్సరంలో రక్షణ వ్యయం 430 కోట్ల రూపాయలు గత బడ్జెట్ లో 71 కోట్ల రూపాయల మేరకు అదనపు ఆదాయం చేకూర్చే పన్నులను శ్రీ దేశాయ్ ప్రవేశ పెట్టారు.

విస్తృత ప్రాతిపదికపై పన్నుల విధింపు

అదనపు నిధుల సేకరణకై ఈసారి బడ్జెట్ లో శ్రీదేశాయ్ విస్తృత ప్రాతిపదికపై పన్నులను ప్రవేశ పెట్టడం సంభవం ప్రణాళిక బద్ధమైన ఆర్థిక వ్యవస్థలో పొదుపు చేయడానికి ప్రోత్సాహం ఎగుమతుల అభివృద్ధి, ఉత్పత్తి వినియోగం మధ్య సమన్వయం పురోగతికోసం త్యాగాలు చేయడంలోను, కలిగేఫలితాలను అనుభవంలోకి తెచ్చుకోవడంలో సాంఘిక న్యాయాన్ని సాధించడంలోను,పన్నులు లక్ష్యసాధనకు ఉపకరించేదిగా ఉండాలనేది ప్రభుత్వ విధానం.

పరోక్షపన్నులకు వ్యతిరేకంగా ఎంతటి తీవ్ర విమర్శలు చెలరేగినా, ఈసారి కూడా గతంలోవలెనే పరోక్ష పన్నుల అదనపు ఆదాయం సేకరణకు ప్రధాన సాధనమని శ్రీ దేశాయ్ భావించడం సంభవం విలాసవస్తువుల పై ఆర్థికమంత్రి దృష్టి కేంద్రీకృతమౌతుంది.

నిర్బంధ సేవింగ్స్ పథకం

ఆర్థిక వ్యవస్థలో దుర్వ్యయాల్ని సరళీకరించకుండా నివారించే నిమిత్తం నెలవారీవేతనాలుబాందే ఉద్యోగులు పరిశ్రమలలోని కార్మికులకు నిర్బంధ సేవింగ్స్ పథకాన్ని శ్రీ దేశాయ్ ప్రవేశపెట్టడం సంభవం ప్రభుత్వోద్యోగులకు ఈ పథకం ఇప్పుడు అమలులో ఉన్నది. ప్రైవేటురంగంలోని వారికి కూడా దీనిని విస్తరించే అవకాశం ఉన్నది. ఈ పథకం వివరాలు బడ్జెట్ లోనే ఆయన ప్రకటిస్తారు.

ఆదాయపు పన్ను పెరిగే సూచన

ప్రత్యక్ష పన్నుల విషయం ప్రస్తుత విధానం మార్పు ఉండదు. ఆదాయపు పన్ను విధించడంలో మినహాయింపు పరిమితిని ప్రస్తుతపు 3 వేల రూపాయల కన్న తగ్గించడం జరగదు. అధిక అదాయంపై విధించే పన్ను రేట్లు ఆయాపరిశ్రమలలో హెచ్చే అవకాశం ఉన్నది 44 కోట్ల జనాభా కల మన దేశంలో అదాయపు పన్ను చెల్లించే వారి సంఖ్య 10 లక్షలలోపే నన్నది గమనార్హం.

ప్రాంతీయ దురభిమానం దేశాభివృద్ధికి హానికరం

ప్రజా వ్యవహారాల నియమ నిర్వహణలో ప్రజాస్వామ్యం అనేపద్ధతి ముందుగా నిర్ణీత మార్గంలో సాగుతుందని అందరూ ఒప్పుకొనేమాటే కొన్నికొన్ని ప్రజాస్వామిక దేశాలలో ఈ జాడ్యం సామెతలకి కూడా చోటిచ్చింది. కాని ప్రజాస్వామిక యంత్రాంగం లోతిగా మందంగా సాగవలసినవసిలేదు. చైనా వారు పెద్ద బలగంతోవచ్చి మన సరిహద్దులు ఆక్రమించినప్పుడు మనం ఇంక మనతీరు జాటుపద్ధతులు మానుకోవలసినసమయం వచ్చిందన్నారు శ్రీచెహ్వాన్ ఇటీవల రివ్మికు దినోత్సవం ముందు రోజున డా॥ రాధాకృష్ణన్ గారు మాట్లాడుతూ మన పాలన సంపత్తిని అభివృద్ధి పరుచుకోవడంలో నేటి అత్యవసర పరిస్థితిని గమనించడం నిర్వహణ సామర్థ్యంలో ఆధునిక ప్రమాణాలు అందుకోసం అనవరమ విరెప్పారు చైనా వారి దురాక్రమణవల్ల ఏర్పడిన పరిస్థితుల దృష్ట్యా ప్రాంతాలు, మతకొడితనం, మాసీ పేయకతప్పదు. పక్షత్కర పరిస్థితికి తగినట్టు శీఘ్రంగా సమర్థంగాసమలు చేసుకుపోవాలి ఈ సందర్భంలో శ్రీ టి టి కృష్ణమాచారి గారుకొంతనిర్మొహమాటంగా మాట్లాడారు. మందకొడితనం సోమరితనం ఇంక విడిచి పెట్టాలి.

అన్నీ చకచకా చెయ్యడం నేర్చుకోవాలి. నేర్చుకోడం కూడా వెంటనే నేర్చుకోవాలి. అన్నారాయన పథకాలలోనైతే పరే ఇది మంచి హితవే. నేటి విపత్కర పరిస్థితిలో మరింత అవసరం కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రాలకి మధ్య అధికారాలు కర్తవ్యాలూ పంచిన పద్ధతి మూలంగా దేశంలోని సాధన సంపత్తిని చురుగ్గానూ, యావద్దేశ అవసరాల దృష్టితోనూ అభివృద్ధి చెయ్యడం కుదరకపోవచ్చని ఒక వాదం చెప్పవచ్చు కానిఅంతరాష్ట్రసదీజలాల వినియోగ సంస్థలూ మొదలైనవి ఏర్పాటు చేసి, ఇటువంటి సమస్యలేవీ బాధింపకుండా మన రాజ్యాంగ సుందే జాగ్రత్త పడింది ఏమయినప్పటికీ. ఈ నాటి విపత్కర పరిస్థితిలో ఇలాటి చిక్కులు ఉన్నవీ ఊహించినవి కూడా అడుగున పడ్డాయి పైగా ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం అధికారం విస్తృతంగానూ ఉంది, నిక్కచ్చిగానూ పనిచేస్తోంది. ఇది వరలో నాసుకోసం, విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కోసం, నదీజలాల వినియోగం విషయంలోకనవడ్డంతగామారెందులోనూ ప్రాంతీయ హక్కుల వాదం కనపడలేదు. ఇప్పుడు అదంతా గతంలో సమసి పోవాలి. పూర్వపు విభేదాలన్నీ జాతీయ చైతన్యపు వెల్లువలో అట్టడుగున పడిపోయాయి విద్యుచ్ఛక్తి వినియోగం గురించి అభిప్రాయ భేదాలు నిజంగానే ఉండవచ్చు. కాని ఇవి ముఖ్యంగా సాంకేతికసమస్యలకు సంబంధించిన విషయాలు. వీటన్నిటినీ ఏకమొత్తంగా జాతీయసమస్యగా పరిగణించాలి. ఇందులో వివాదానికి చోటులేదు నీటి పరఫరా సమస్య కానివ్వండి పరిశ్రమలకి కావలసిన ముడి సరుకుల పట్టే కానివ్వండి సంపత్తి యావత్తూ దేశం అంతటికీ చెందినదే. అలానే భావించి అలానే వినియోగంలోకి తీసుకురావాలి ప్రాంతీయాభిమానంఅనేదికూడజాతీయ దురభిమానంతో సమానమే. ఈ దురభిమానంయొక్క విశ్వత వ్యరూపం ఎలా టిదో; కొద్ది సంవత్సరాల క్రితం దేశంలోని కొన్నిచోట్ల మనం చూశాము. కాని ఆరోజులుపోయాయి, సంకుచితమైన అభిమానాలకి వీడ్కోలు చెప్పేశాము. పాంకేతికాభ్యుదయానికి విద్యుదుత్పత్తి ఆధారం. పదేళ్లలో విద్యుచ్ఛక్తి 28 లక్షల కిలోవాట్ల నుంచి 56 లక్షలకి పెరిగింది. మూడోప్రణాళిక అఖరుకి ఇంకా 70లక్షల కిలోవాట్లుఉత్పత్తి చెయ్యాలనిలక్ష్యం పెట్టుకున్నామనుకోండి ఇది కనిన కథా పరిశ్రమలకి ఎంత విద్యుచ్ఛక్తి కావాలి భూమి హరుగు ఎంత కాలాలి గ్రామాలలో విద్యుచ్ఛక్తి పరఫరాకి ఎంత కావాలి రాష్ట్రాలను చేర్చి పర్యవేక్షించే గ్రిడ్ల ద్వారా విద్యుచ్ఛక్తి పరఫరాలో ఎక్కువ వర్కులు సరిదిద్దుకోవాలి ఈ విధంగా అయితే ఒకచోట ఎక్కువ నష్టయిఉండే విద్యుచ్ఛక్తిని కొంత ప్రాంతాలకి నష్టయి చెయ్యవచ్చు.

రష్యాకు చెందిన చాంగ్‌పాయ్ పర్వత శ్రేణి చైనాదేనట

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7 (పి. టి. ఐ.)

చాంగ్‌పాయ్ పర్వతశ్రేణి చైనీస్ భూభాగంలో ఉన్నట్టుగా "చైనా పిక్టోరియల్" పత్రిక తాజా సంచిక పేర్కొంటు సోవియట్ యూనియన్ అట్లాస్‌లు చూపుతున్నాయి.

గత రెండు మూడు సంవత్సరాలుగా అహరహాలు కృషిచేసి చైనాప్రభుత్వం చాంగ్ పాయ్ పర్వత సాంతాలలో రోడ్లు నిర్మించింది

అంతేకాక బర్నాలావోస్, వియట్నామ్ దక్షిణ కొరియా. సోవియట్ యూనియన్ మంగోలియా కాశ్మీర్ సరిహద్దులకు ఆనుకొనిఉన్న తమ రాష్ట్రాలలో పెకింగ్ ప్రభుత్వం భారీ ఎత్తున రోడ్ల నిర్మాణం సాగిస్తున్నట్టు చైనీస్ వ్యవహారాలను పరిశీలిస్తున్న నిపుణులు పేర్కొంటున్నారు చైనా రాజ్యవిస్తరణ కాంక్షా ప్రేరితమైన చైనీస్ వైఖరి దృష్ట్యా ఈ రోడ్ల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యం ఉన్నది.

నౌకా బలాన్ని సమగ్రం చేయడానికి చర్యలు

మద్రాసు, ఫిబ్రవరి 7

నౌకా యుద్ధ తంత్ర కార్యాలయాధ్యక్షుడు శ్రీ వి. యస్. సోమన్ నేడు ఇక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ. భారత నౌకా దళాన్ని సమగ్రం చేయడానికి చర్యలు కైకొంటున్నామని అన్నారు. శ్రీ వి.యస్. సోమన్ నిన్న ఢిల్లీనుండి ఇక్కడికి వచ్చారు

తేజ్‌పూర్ మాజీడెప్యూటీ కమిషనర్ దాస్ తొలగింపు

కేంద్ర హోంశాఖ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7 (పి. టి. ఐ.)

తేజ్‌పూర్‌లో పూర్వం డెప్యూటీ కమిషనర్‌గా వ్యవహరించిన శ్రీ పి. కె. దాస్‌ను ప్రభుత్వ ఉద్యోగం నుంచి తొలగించినట్టు కేంద్ర హోంశాఖ నేడు ప్రకటించింది.

గత అక్టోబర్‌లో చైనీస్ దండయాత్ర సందర్భంలో అధికారకేంద్రాన్ని వీడి వెళ్ళినందుకు ఆయనను ఇదివరకే సస్పెండ్ చేసారు.

శ్రీ దాస్ ప్రభుత్వోద్యోగంలో ఉండడానికి అనర్హుడని రాష్ట్రపతి భావించినట్టు ఈ ప్రకటన తెలుపుతున్నది

దేశ భద్రతదృష్ట్యా శ్రీ దాస్‌ను పంజాయిషీ కోరనవసరం లేదని నిర్ణయించినట్టు అధికార ప్రకటన తెలుపుతున్నది.

బొంబాయి, ఫిబ్రవరి 7 (పి.టి.ఐ)

పద్నాలుగు క్యారెట్ల బంగారంతో ఆభరణాలు తయారుచేసుకోవడం రెండు రకాలుగా కాక అని బంగారం కంట్రోల్ బోర్డు అధికారి ఒకరు నేడు అన్నారు. ఆభరణాల తయారికి బంగారం తక్కువ పడుతుందని, లోగడ ఒక వస్తువుకు పట్టే బంగారం ఇప్పుడు రెండు వస్తువులకు సరిపోతుందని ఆయన వివరించారు.

పక్షందినాలు ఆలస్యంగా ప్రధానికి చేరిన లేఖ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7 (పి.టి.ఐ)

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఢిల్లీలోనే పోస్ట్ చేసిన లేఖ ఆయనకు చేరడానికి 15 రోజులు పట్టింది. అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ అధ్యక్షుడు శ్రీ యస్. వి ఈ వామ్‌దారీ ఈలేఖ వ్రాశారు, సేవాదళనిర్వహించినశిక్షణ శిబిర ముగింపు ఉత్సవానికి అధ్యక్షత వహించ వలసినదని ప్రధాని అభ్యర్థిస్తూ వ్రాసిన లేఖ ఇది.

ఈ లేఖ ఆలస్యంగా చేరినందువల్ల ఉత్సవానికి హాజరవ డానికి అఖరి క్షణంలో తన కార్యక్రమాన్ని మార్పు కోవలసి వచ్చినదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ తమ ప్రసంగంలో తెలియజేశారు.

కాశ్మీర్ సమస్య పరిష్కార సాధనపై అనుమానాలు

కరాచి, ఫిబ్రవరి 7 (పి. టి. ఐ)

భారత, పాకిస్థాన్‌ల మధ్య మంత్రివర్గ స్థాయిలో రేపు ఇక్కడ ప్రారంభం కానున్న సంప్రదింపులలో, కాశ్మీర్ సమస్యపై ఆమోదయోగ్యమైన పరిష్కార మార్గాన్ని ఇరుదేశాల ప్రతినిధి వర్గాలు అన్వేషిస్తాయని అధికారవర్గాల ద్వారా తెలుస్తున్నది.

ఇప్పటికి రెండుపార్టు సమావేశం జరిగినప్పటికి 15 సంవత్సరాల నుంచి అపరిష్కృతంగా మిగిలి ఉన్న ఈ సమస్య పరిష్కార మార్గమే ఇంకా కనిపించలేదు.

ఈ సంప్రదింపుల పట్ల పాకిస్థాన్ అధికారులు ఆశాభావాన్నే వ్యక్తం చేస్తున్నప్పటికీ, తృతీయ ఘట్టం విఫలం కాకుండా మూడవపార్టీ యే కాపాడగలదనే విశ్వాసం దౌత్య వర్గాలలో ప్రబలుతున్నది.

ఈ సంప్రదింపుల ఫలితం ఎలా ఉన్నప్పటికీ, కాశ్మీర్ వివాదంలోని సమస్యపై పాక్ పత్రికలు నేడు తీవ్రమైన వ్యాఖ్యలు చేయడంవల్ల సంప్రదింపులకు అనుకూలమైన వాతావరణం నెలకొల్పడానికి దోహదకారి కాలేదు బ్రిటిష్ వార్తాపత్రిక గార్డియన్‌కు. ప్రధాని ఇచ్చిన ఇంటర్వ్యూ ఆపత్రికల వ్యాఖ్యలకు ఆధారమైంది.

విషవాయువు సోకి ముగ్గురి మృతి

వారణాసి ఫిబ్రవరి 7

ఇక్కడికి 8 మైళ్ళ దూరంలో ఉన్న సాహూ కెమికల్స్, ఫెర్టిలైజర్స్ ఫాక్టరీలో సోడా బాయిలర్ పగిలి విషవాయువు వెలువడడంవల్ల ముగ్గురు మరణించారు.

పూర్తి పరిమితి మేరకు ఇరిగేషన్ ప్రాజెక్టుల వినియోగానికి చర్యలు

అవసరమైతే ఆర్డినెన్స్‌లు జారీ చేయవచ్చునని రాష్ట్రాలకు ప్లానింగ్ కమిషన్ సలహా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి (7 పి. టి. ఐ.)

నీటిపారుదల సౌకర్యాలవాడకాన్ని త్వరితగతిలో సాధించేనిమిత్తం ఇరిగేషన్ ప్రాజక్టులవల్ల ఫలితంపొందేవారు నిర్వహించవలసిన బాధ్యతలను అమలుజరిపేందుకు వీలుకల్పించే శాసనాలను సత్వరమే ప్రవేశ పెట్టవలసిందిగా ప్లానింగ్ కమిషన్ రాష్ట్రప్రభుత్వాలకు సూచించింది.

ఇందుకు తగిన శాసనాలు అమలులో లేని రాష్ట్రాలు ప్రస్తుత అశాంతర పరిస్థితి దృష్ట్యా వీలైనంత త్వరలో అటువంటి శాసనాలను ప్రవేశ పెట్టడం సముచితమని అదృష్టిలో అవసరమైతేవెంటనే ఆర్డినెన్స్‌లను జారీ చేయాలనే ప్లానింగ్ కమిషన్ సూచించింది.

పెద్ద పరహా, మధ్యరకం ప్రాజక్టుల వల్ల సాగుబడికి ఉన్న అవకాశాలు పూర్తిగా వినియోగం కావడంలేదు. 1962-63 సంవత్సరాంతానికి 1,52,81,000 ఎకరాలకు నీటి పారుదల కల్పించే అవకాశముండగా1,70,67 000 ఎకరాల మేరకు మాత్రమే వినియోగించుకోవడం జరుగుతున్నది.

ఆయా ప్రాజక్టు క్రింద లభించే సౌకర్యాలను వినియోగించుకోవలసిన వారు, కాలవలు కట్టల నిర్మాణం వంటి పనులు పూర్తిచేయనిపక్షంలో పంచాయతీ రాజ్య సంస్థలే వాటిని నిర్వహించాలని ప్లానింగ్ కమిషన్ సూచించింది.

యుద్ధం ఆగిపోయిందని అలసత్వం తగదు

శ్రీమతి లక్ష్మీమీనన్ హెచ్చరిక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7

ఉత్తర సరిహద్దులలో యుద్ధం ఆగిపోయినంత మాత్రాన, ప్రజలలో ప్రస్తుతత తగదని, విదేశాంగ వ్యవహారాల శాఖ స్టేట్ మంత్

వ్యాపార సరళి

కొత్తూరు సీతయ్య గుప్త
ఫోన్ : 4255
100 కిలోగా 9ముల తూకం
గురువారం 7-2-1968

వన్నెలియ్యం కొ.	50-00	61-00
వన్నెలియ్యం పా.	60-00	75-00
తాడు లియ్యం	48-00	49-00
తకంగల్ నూనె		
ఫైన్	80-00	91-00
అక్కుకు కొ.	47-00	50-00
19 కిం. పి.	50-00	54-00
24 కిం. పి.	64-00	65-00
ఆముదం కి. కె.	62-00	68-00
కుసుమ పి.	49-00	58-00
కల్లి కోగాలు	62-00	68-00
కె. 42 పి.	60-00	61-00
పల్లి కొర్నులు	55-00	60-00
పల్లి " 2 రా.	29-00	34-50
కొబ్బ "	84-00	86-00
కొబ్బ	145-00	162-00
పెద్ద కందులు	44-50	50-50
ఎర్ర కందులు	40-00	48-00
పెసలు	40-00	42-00
మినుములు	59-00	66-00
శెనగలు	45-00	43-50
తెల్లజొన్నలు	26-50	27-30
తెల్లం	58-00	60-00
మిర్చి	128-00	211-00
కొత్తచింతపండు	55-00	70-00
ఉల్లిగడ్డ	28-00	37-50
గోధుమలు బి.	60-00	72-00
కుక్కగోధుమలు		
మరుమలు	64-00	67-00
పప్పులు	95-00	115-00
యిలాటి పలుకు	65-00	67-00
పెద్ద యిలాటి	93-00	95-00
అముదాలు	59-00	60-00
తవుడు గింజలు	37-00	35-00
పొట్టు	15-75	
పెద్ద కందిపప్పు	63-00	68-00
చిన్న కందిపప్పు	60-00	62-00
మినుప పప్పు	87-00	90-00
పెసర పప్పు	63-00	66-00
శెనగ పప్పు	54-00	61-00
పిలిపెసర పప్పు	76-00	77-00
అంకపప్పు	45-00	49-00
రవియాలు	42-00	51-00

బొంబాయి మార్కెట్
బొంబాయి, ఫిబ్రవరి 7
(అంగారు రర తెలియవరచలేదు.)

బ్రిటిష్ వెండి రెడి	228-00

మూవె గింజలు రెడి

వేరుసెనగ పెద్దది	40-12
నిజాం	40-50
కోరమాండల్ రెడి	41-62

మూవె గింజలు [వాయిదా]

అవిశె పెద్దవి)	32-75
" చిన్నవి	32-44
ఆముదాలు (మధ్యదాను)	32-25
" పెద్దవి	31-25
వేరుసెనగ మూవె	16-65
కొబ్బరి మూవె	81-00
అవిశె "	14-40
ఆముదం (మొదటి రకం)	14-40
" (రెండవ రకం)	13-30
పుదిన	108-00
పాదరసం	2400
కర్పూరం	16-00
లవంగాలు	810-00
మిరియాలు	189-00
రాగిగుక్క	545-00
సీసం	133-00
తగరం	246-00

ఇండియా తటస్థ విధానం జయప్రదం

అరబ్ రాజ్యాల ప్రతినిధి ప్రశంస

అల్లాబాదు, ఫిబ్రవరి 7 (పి. టి. ఐ)

ఇండియా అనుసరిస్తూ వచ్చిన తటస్థ విధానం ఇండియా పై నా పరిహద్దు సంఘర్షణ కాలంలోనే విజయవంతమైనదని రుజువైనట్టు అరబ్ రాజ్యాల ప్రతినిధి శ్రీ క్లావిస్ మక్ సూద్ నేడిక్కడ అన్నారు.

భారత సైనికుల పింఛన్ శిబిరానికి నేపాల్ రాజు రాక

ఖాట్మండూ ఫిబ్రవరి 7 (పి టి ఐ)

నేపాల్ రాజదంపతులు ఇక్కడకు 100 మైళ్ల దూరంలో "పోఖారా" వద్దనున్న భారత సైనికుల "పించన్" కేంద్రాన్ని సందర్శించారు.

పెన్షన్ దారులకు 50 పడకలతో ఏర్పాటు చేసిన ఆస్పత్రిని గూర్ఖా సైనికుల పిల్లలకోసం నెలకొల్పిన వృత్తి పాఠశాలను కూడా నేపాల్ రాజదంపతులు సందర్శించారు.

కిరాంబీలో పోలీసుగస్తీ శకటంపై దాడి

ఒకవిమృతి, 9మందికి గాయాలు

కంపాలా (ఉగాండా), ఫిబ్రవరి 7 (యూనైటెడ్)

నల్లి మ ఉగాండా, కంపాలా-వీధ్ద ఒక పోలీసుగస్తీ కారుపై దాడిచేసిన ఒక తెగకు చెందిన 600మందిపై పోలీసులు కాల్పులు చేసిన ఫలితంగా ఒకరు మరణించారు. 9మంది గాయపడ్డారు

శవరూపంలో పితృదర్శనం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 6

తండ్రిని వెదుకుతూ నగరానికివచ్చిన వ్యక్తి తండ్రి శవాన్ని మాత్రం చూడకలిగాడు

గత నెల 29వ తేదీ కామాటిపురా ప్రాంతంలో మేడపై గాయాలతో ఒక మృతదేహం దొరికిన సంగతి పాఠకులకు విదితమే ఇది హత్య కావచ్చునన్న అనుమానంతో పోలీసులు కేసు రిజిస్టర్ చేసి మృతుని భోంట్టా కొరకు యత్నిస్తున్నారు

జాడ తెలియని తండ్రిని వెదుకుతూ వచ్చిన వ్యక్తి పోలీసుల సహాయంతో శవాలను ఉంచే గదిలో తన తండ్రి చంద్రయ్య మృతదేహాన్ని గుర్తుపట్టాడు

చంద్రయ్య మహబూబ్ నగర్ జిల్లా చౌదరిపల్లి గ్రామవాసుడు

పోలీసు అసిస్టెంటు కమిషనర్ శ్రీ ఆర్. వి. సుబ్బారావు పర్యవేక్షణలో కేసు దర్యాప్తు సాగుతున్నది.

మాజీబంజర్ల రద్దుసమస్య

రెవిన్యూ మంత్రివద్దకు రైతుల రాయబారం

మహబూబాబాదు, ఫిబ్రవరి 7 (వ్య. వి.)

డోర్నకల్, అమ్మపాలెం రైతులు ఇటీవల ఆంధ్రప్రదేశ్ రెవిన్యూశాఖా మాత్యులు శ్రీ సూకల రామచంద్రారెడ్డిని కలుసుకొని మాజీబంజర్లను రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు

కాసనపట్టుకు శ్రీ జి మల్లిఖార్జునరావు రైతులపక్షాన వాదిస్తూ మాజీ బంజర్ల రద్దుచేయు అవశ్యకతను గురించి తెలిపారు మంత్రిగారు ఈ సమస్యను సానుకూలంగా పరిశీలిస్తామని హామీనిచ్చారు.

సరిహద్దు ఘర్షణలో అసువులు బాసిన వీరులకు జోహార్లు

నగర సభలో రాష్ట్ర గవర్నర్ ప్రసంగం

హైదరాబాదు ఫిబ్రవరి 6 (పి.టి.ఐ)

గత అక్టోబర్ నెలలో ఉత్తర సరిహద్దులో జరిగిన పోరాటంలో అసువులు బాసిన భారత సైనిక వీరుల సంస్మరణార్థం నేడిక్కడ బహిరంగసభ జరిగింది రాష్ట్ర గవర్నర్ శ్రీ నగేశ్ ఈ సభను పారంభించారు.

రాష్ట్ర అసెంబ్లీ సభ్యులైన శ్రీ వి రామచంద్రరావు ఈ సభను ఏర్పాటు చేసారు.

అత్యంత ప్రతికూలమైన పరిస్థితులలో భారత సైనికుల ఆత్మస్థైర్యాలు నన్ను ప్రజలు గుర్తించారని శ్రీ నగేశ్ అన్నారు అసామాన్యంగా, అకస్మాత్తుగా జరిగిన దాడిని వారు ఎదుర్కొనవలసి వచ్చిందని ఆయన అన్నారు. అటువంటి పరిస్థితులలో వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించిన సైనిక వీరులకు కృతజ్ఞతతో దేశం శ్రద్ధాంజలి ఘటించడం సముచితమని ఆయన అన్నారు.

పార్టీనాయకత్వం నుండి కూడా ఉద్వాసన జరిగే సూచన

ఒటావా, ఫిబ్రవరి 6 (ఎ. పి.)

డిఫెన్స్ మంత్రి వర్గంపై అవిశ్వాస తీర్మానం వెగ్గడముతో ఆయన కన్సర్వేటివ్ పార్టీనాయకత్వం కూడా ఉంటుంచా పోతుంచా అన్న అనుమానం యేర్పడింది.

పార్టీ నాయకత్వాన్ని వదలాలని ఆయనపై కొంతకాలంగా ఒత్తిడి చేయడం జరుగుతున్నది. డిఫెన్స్ మంత్రివర్గంపై అవిశ్వాసతీర్మానం వెగ్గిన తరువాత పార్టీనాయకత్వంనుండి దిగిపోవలసిందిగా ఆయన ఒత్తిడి అధికం కాగల అవకాశాలున్నాయి.

కెనడాలో కొత్త ఎన్నికలు జరిగే వరకు కన్సర్వేటివ్ పార్టీయే అధికారంలో ఉంటుంది.

గత జూన్ 18వ ఎన్నుకొనబడిన ప్రస్తుత పార్లమెంటును రద్దుచేసి ఏప్రిల్ 8 ప్రాంతంలో మరొక ఎన్నికలు జరిపించాలని ప్రతిపాదించడాన్కి శ్రీ డిఫెన్ బేకర్ తన సన్నద్ధతను తెలియజేశారు.

ప్రస్తుత మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానం వెగ్గడంవల్ల కెనడా ప్రజలు మరొక ప్రభుత్వాన్ని ఏర్పరచుకోవడాన్కి అవకాశ మేర్పడిందని లిబరల్ పార్టీనాయకుడు లెస్టర్ బి. పియర్సన్ అన్నారు.

మారిన ఎన్నికలలో తమపార్టీకి మెజారిటీ లాగలదనీ కూడా ఆయన ఇదివరకు ప్రకటనలు చేశారు.

Printed by K. R. Pattabhiram, B.A., for the Proprietors at the Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad, Managing Editor & Publisher: K. R. Nandagopal, I.M.E. Editor: Gopi Sastry.

రెండేళ్ళలో చైనా అణ్వాస్త్ర పరీక్షలను జరపవచ్చు

జపాన్ ప్రధాని ఇకేడా వెల్లడి

టోక్యో, ఫిబ్రవరి 7 (రాయిటర్)

కమ్యూనిస్టు చైనా ఒకటి రెండేళ్ళలో అణ్వస్త్ర పరీక్షలను జరుపవచ్చునని తమకు తెలియవచ్చిందని జపాన్ ప్రధాని శ్రీ హయాటో ఇకేడా నిన్న ఇక్కడ అన్నారు.

వచ్చే రెండేళ్ళలో. అణ్వస్త్ర పరీక్షలు జరిపినప్పటికీ, అణ్వాయుధాలను తయారుచేయడానికి చైనాకు కనీసం పదేళ్ళయినా పడుతుందని ఆయన అన్నారు

చైనాతోపాటు అన్నిదేశాలు ఈ అణ్వస్త్ర పరీక్షలను నిలిపివేయగలవని తాము ఆశిస్తున్నామని అన్నారు

రష్యా నుండి నేపాల్‌కు పెట్రోలియం దిగుమతి

ఖాట్మండూ ఫిబ్రవరి 7 (పి.టి ఐ)

దేశంలో ప్రస్తుతం ఏర్పడ్డ పెట్రోల్ కొరతను అధిగమించేందుకు, రష్యా నుండి పెట్రోలియంను దిగుమతి చేసుకోడానికి నేపాల్ ప్రభుత్వం అవసరమైన ఏర్పాట్లను గైకొంటున్నదని నేపాల్ జాతీయ వార్తా సంస్థ నిన్న ప్రకటించింది.

కిరోసిన్ నూనెను పెట్రోల్‌నె పంపిణీచేయడానికి స్థాపించే "నూతన్ కేంద్రాన్నికి, వలసిన యంత్రసామగ్రిను సహాయ ఒప్పందం కింద, ఏర్పాటు చేసిన అధికారసంస్థ జాతీయ ట్రేడింగ్ లిమిటెడ్ ద్వారా కొనుగోలు చేస్తారని ఈ వార్తా సంస్థ వెల్లడించింది.

భారతదేశంలో ఏర్పడ్డ అత్యవసర పరిస్థితి కారణంగా, అక్కడ నుండి పెట్రోలియం దిగుమతులు తగ్గడం సహజం. గనుక సాధ్యమైనంతవరకూ "మేము పెట్రోల్ వాడకాన్ని తగ్గించుకోవాల్సిఉంటుందని" నేపాల్ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు తెలిపినట్లు కూడా ఈ సంస్థ ప్రకటించింది.

భారత ప్రభుత్వ నాయకులకు గ్రీసురాజు విందు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7 (పి టి.ఐ.)

గ్రీస్ రాజదంపతులు నిన్న రాత్రి అశోక హోటల్‌లో నేపిన విందులో రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్, ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీలు పాల్గొన్నారు. ఉప రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్, రాయబారులు, పలువురు ఉన్నత అధికారులుకూడా విందుకు వచ్చారు.

చలికి తాళలేక జైలు ప్రవేశం

న్యూటన్, కాన్సాస్, ఫిబ్రవరి 6 (ఎ.పి.) న్యూటన్ నగర జైలులో ఒక రోజు తెలవారి పోలీసులువెళ్ళి చూడేసరికి ఖైదీల సంఖ్య ఒకటి పెరిగినది.

తీరాచూస్తే పోలీసు కోర్టులో అనేకసార్లు విచారణకు వచ్చిన ఒక వ్యక్తి కనిపించాడు. ఇక్కడ పని చేస్తున్నానని ఒక ఆఫీసర్ ఆయనను ప్రశ్నించాడు

"బయట చాలా చలిగా ఉన్నది. ఇది నా ఆఫీస్ గెట్ అవుట్" అన్నాడాయన.

ఆఫీసర్ అలాగే బయటికివెళ్ళి గదికి తాళం వేశాడు ఆ వ్యక్తిపై తప్పుకాగాడని కేసుపెట్టనున్నట్టు తెలిపారు.

చైనా టిబెట్‌ను ఖాళీచేసేవరకు మనకుభద్రతఉండదు

జనసంఘాధ్యక్షులు డాక్టరు రఘువీర వ్యాఖ్య

గౌహాటి, ఫిబ్రవరి 7 (పి.టి.ఐ)

చైనావారు టిబెట్ ప్రాంతాన్ని ఖాళీచేసి అంతవరకూ, భారతదేశం భద్రంగా ఉండజాలదని భారతీయ జనసంఘ అధ్యక్షులు డాక్టర్ రఘువీర నిన్న సాయంకాలం యిక్కడ తెలిపారు.

ఘూబాకాని, సిలోన్‌కాని ఇచ్చే సలహాలను పురస్కరించుకొని చైనా మనదేశంనుండి వైదొలగిపోదు. చైనా భారతదేశంపై సైనికశక్యానికి ఒడిగట్టింది. కాబట్టి దురాక్రమణ దారులను భారతదేశం త్రిప్పికొట్టక తప్పదని వారు ఒక బహిరంగసభలో తెలిపారు

పెత్తనంకొరకు చైనా చేస్తున్న పెనుగులాట అంతర్జాతీయ స్థాయిలో పరిష్కారం కావలసిన సమస్య. ఈ సమస్యను అంతర్జాతీయంగానే ఎదుర్కొనాలనే వారు అన్నారు.

బొంబాయికి గ్రీకు రాజదంపతుల రాక

బొంబాయి, ఫిబ్రవరి 7 (పి.టి.ఐ)

గ్రీకు రాజదంపతులూ, ఐరీన్ రాకుమార్తె, తమ అనుచర బృందం వెంట, నేడు ఢిల్లీనుండి ఈ నగరానికి రెండుదినాల పర్యటనపై వచ్చారు.

ప్రైవేటు కాలేజీల మేనేజింగ్ కమిటీలలో ప్రభుత్వ ప్రాతినిధ్యం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు ఫిబ్రవరి 7

రాష్ట్రంలోని ప్రైవేటు కళాశాలల నిర్వాహక సంఘాలలో ఇకమీదట ప్రభుత్వ ప్రతినిధి కూడా సభ్యుడుగా ఉంటారు.

ప్రైవేటు విద్యా సంస్థలకు ఆర్థిక సహాయంగా ఇచ్చే గ్రాంటు నిబంధనలను తదనుగుణంగా సవరించారు.

ప్రభుత్వంనుంచి గ్రాంటులు పొందుతున్న లేక దానికోసం దరఖాస్తులు పెట్టుకొనే ప్రైవేటు కళాశాలల నిర్వాహకులు ప్రభుత్వ ప్రతినిధిని మేనేజింగ్ కమిటీలో సభ్యుడుగా చేర్చుకోవలసి ఉంటుంది.

విద్యా సంస్థల నిర్వహణ సక్రమంగా సాగే నిమిత్తం ప్రభుత్వం ఈ చర్య గైకొన్నది

వచ్చే మే నెలలోగా పశ్చిమ ఇరియన్ అప్పగింత

డాక్టరు సుబాండ్రియో వెల్లడి

జకార్తా, ఫిబ్రవరి (రాయిటర్)

వచ్చే మే నెలలోగా పశ్చిమఇరియన్ అప్పగింతకు ఐక్యరాజ్య సమితి అంగీకరించినట్లు ఇండోనేషియా విదేశాంగ మంత్రి డాక్టరు సుబాండ్రియో నిన్న అన్నారు

సమితి అండర్ సెక్రటరీ శ్రీ వి వి. నరసింహన్‌తో సమావేశం జరిపిన అనంతరం. సుబాండ్రియో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ. ఈ అప్పగింతకు తేదీని నిర్ణయించడం జరిగిందని అయితే శ్రీనరసింహన్ న్యూయార్కులో ఉన్న సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ ను కలుసుకొన్న తరువాతనే ఈ తేదీని వెల్లడిస్తారని అన్నారు.

కాంగో ప్రభుత్వంపట్ల కటాంగా సైన్యాధికారుల విశ్వాస ప్రకటన

లియోపాల్డ్‌విల్, ఫిబ్రవరి 7 (రాయిటర్)

కటాంగా జనరల్ "లార్డ్ బర్డ్ వెల్" మరో ఇరవై ఇద్దరు అధికారులు, కాంగో ప్రెసిడెంట్ "జోసెఫ్ కసవుబూ" పట్ల విశ్వాసాన్ని ప్రకటిస్తు ప్రమాణంచేశారు.

కటాంగా సాయుధ, సైనికదళాలను, కాంగో జాతీయ సైన్యంలో లీనీకరణం చేసిన సందర్భంలో జరిగిన ఉత్సవంలో వారు తమ విశ్వాసాన్ని ప్రకటిస్తూ ప్రమాణం చేశారు.

ఈ కటాంగా సైనికాధికారులందరూ, ఒకరివెంట ఒకరు, కాంగో ప్రెసిడెంట్ కసవూబూ, ప్రధాని సిరిల్ అదేలా, సర్వసేనాధిపతి జనరల్ జోసెఫ్ మొబూటూల ముందుకువచ్చి, కాంగో జాతీయ సైనిక పతాకాన్ని పట్టుకొని. కాంగో ప్రభుత్వాధినేత, రాజ్యాంగం, [వజల]చట్టాలపట్ల విశ్వాసంతో వ్యవహరించ గలమని ప్రమాణాలను చేశారు

సవరణ

ఈ నెల 6వ తేదీ బుధవారం, ఆంధ్రభూమి సంచికలో 6వ పేజీలో "జిల్లాపరిషత్తుకు ప్రభుత్వ ఉద్యోగుల మార్పిడి చెల్లదేరదని వాగపూర్ హైకోర్టు తీర్పుచెప్పినట్టు వార్త పొరపాటున దొర్లింది ఈవిషయంపై దాఖలైన రిట్ పిటిషన్ పరిశీలనకు మాత్రమే హైకోర్టు స్వీకరించినట్టు గమనించ ప్రార్థన.

ఇంక 3 రోజులు మాత్రమే
20వ శతాబ్దపు వింత
"టెలివిజన్"
అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనంలో ప్రత్యేక ఆకర్షణ
ప్రత్యేక కన్సెషను: 20కుమించి ఆట్లుగా వచ్చే విద్యార్థులకు ప్రవేశ రుసుములో 50 శాతం కన్సెషను. జంటనగరాల పౌరులకు అభిరుచి అవకాశం-టెలివిజన్ థియేటరుకు రావడం మరువకండి

అమెరికా అండలేకపోతే ఈనాటికి ఫ్రాన్స్‌లో కమ్యూనిజం వచ్చేదే

బ్రిటిష్‌మంత్రి అభిప్రాయం

లండన్, ఫిబ్రవరి 7. (యు.ఎన్.ఐ. డి. పి, ఎ)

అమెరికా 1947లో యూరప్ అంతటికీ అండగా నిలబడి ఉండక పోయి నట్లైతే, ఈ పాటికి ఫ్రాంసు కమ్యూనిస్టు ఉపగ్రహ రాజ్యంగా ఉండేదని, తూర్పు జర్మనీలో "వాల్టర్" ఉల్బ్రైట్ మాదిరిగా, ఫ్రాంచి అధ్యక్షుడన భవనం "ఎలిసీ"లో ఫ్రాంసులోని ఎవరో ఒక కమ్యూనిస్టు నాయకుడు ఉండేవాడని, బ్రిటిష్ విదేశాంగ వ్యవహారాల మంత్రి లార్డుడండీ, నిన్న రాత్రిపార్లమెంటులో అన్నారు.

ఉమ్మడి మార్కెట్టులో బ్రిటన్ ప్రవేశంపై ఫ్రాంసు ప్రెసిడెంటు జనరల్ డిగోల్ అవలంబించిన వైఖరిని గురించి లార్డు డండీ ఉదహరిస్తూ, అమెరికా, యూరప్ ల మధ్య అత్యంత సహకార సమన్వయాల ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఒక యూరోపియన్ రాజ్యం ప్రవర్తించడం "తెలివి తక్కువ" పని అని అన్నారు,

కరాచీకి పయనం

(1 వ పేజీ తరువాయి)

ఉండగలవని" శ్రీ స్వరణ్ సింగ్ విమానం ఎక్కబోతూ పత్రికా విలేకరులతో అన్నారు.

గత మాసం ఢిల్లీలో పంజాబులు జరిపినప్పుడు కొన్ని అంశాలపై జాతీయాత్మక నిర్ణయాలు జరిగినవని, ప్రస్తుత సంభాషణలు అక్కడినుంచి ప్రారంభం కాగలవని ఆయన అన్నారు.

అయితే ఏఅంశాలపై ఈనిర్ణయాలు జరిగినవో వెల్లడించడానికి ఆయన నిరాకరించారు.

కాశ్మీర్ సమస్యకు సంబంధించిన యితర అంశాలపై సంభాషణలను కొనసాగించేందుకు మార్గాన్ని సులువుచేసే నిమిత్తం, కాశ్మీర్ సమస్యపై "ప్లబిసైట్" "సుజరుపాలన్న పాకిస్తాన్ కోరికను, వారి ప్రతినిధులు ప్రక్కకు పెట్టారని, భారత ప్రతినిధి వర్గంలోని ఒక సభ్యుడు అన్నారు.

ఉభయదేశాలమధ్య ఉన్న విభేదాలను తొలగించడానికి కలసి సంభాషణలు దోహదం చేయగలవని తాము ఆశిస్తున్నామని శ్రీ స్వరణ్ సింగ్ అన్నారు.

ఉభయదేశాల ప్రజలు స్నేహపూర్వకంగా జీవించాలని గాడంగా కాంక్షిస్తున్నారని, రెండుదేశాలమధ్య ఉన్న అన్ని విభేదాలను, శాంతియుతంగా శాశ్వతంగా పరిష్కరించుకోవాలని వారు గట్టిగా కోరుతున్నారన్న నిమయంలో సందేహమేమీ లేదనిఆయన అన్నారు.

ఈపారి భారత ప్రతినిధి వర్గంలో నీటి వనరుల నిపుణుడు శ్రీ హెచ్.సి కాల్రా కూడా ఉన్నారు. సింధు నదీ జలాల కమిషన్‌లో భారత దేశం తరపు ప్రతినిధిగా కూడా ఆయన ఉన్నారు.

కాశ్మీర్‌లో పశ్చిమంగా ఉన్న నదీ జలాల సమస్యను పాకిస్తాన్ ఈ సంభాషణ సమయంలో లేవదీయ వచ్చుననే అన్ని ఉద్దేశ్యంతో శ్రీకాల్రామకూడా ఈ ప్రతినిధి వర్గంలో చేరి [illegible]

సిల్‌చార్ ప్రాంతంలోప్రశాంతత

సిల్‌చార్, ఫిబ్రవరి 7 (పి.టి.ఐ.)

సిల్‌చార్ ప్రాంతంలో ఎక్కడా నిన్న సభ్యాహ్నం వరకూ ఎట్టి సంఘటనలు జరుగలేదని కాచార్ డిప్యూటీ కమిషనర్ నిన్న ఒక పత్రికా ప్రకటన చేసారు.

నిన్న ఉదయం 7 గంటల నుండి రాత్రి 10 గంటలవరకూ కర్ఫ్యూ నిబంధనలను సడలించారు. అయితే రాత్రి 10 మొదలు తెల్లవారుఝామున 4 గంటల వరకూ కర్ఫ్యూ అమలులో ఉంటుంది. కర్ఫ్యూ నిబంధనలను ఉల్లంఘించినందుకు, యితర నేరాలను చేసినందుకు ఇంతవరకూ 300 మందిని అరెస్టు చేసారు.

క్యూబాలో రష్యన్ ఆయుధాలు తిరిగి ప్రవేశ పెట్టలేదు

అమెరికా విదేశాంగ మంత్రి ప్రకటన

వాషింగ్టన్, ఫిబ్రవరి 7 (రాయిటర్)

క్యూబానుండి రష్యన్ ఆయుధాలను అన్నిటినీ ఉపసంహరించారనీ, కొత్త వేవీ చేర వేయ లేదనీ తాను "సంతోషకరహితంగా" విశ్వసిస్తున్నానని అమెరికా రక్షణ మంత్రి శ్రీ రాబర్ట్ మెక్నమరా నేడు ప్రతినిధుల సభలో [illegible]

నేడే ఉదయం 11-30 గంటలకు
బ్రహ్మాండమైన విడుదల !
"భాబి", "చోరీ చోరీ" "భాయ్-భాయ్", "మైఖుష్ రహూంగీ" వంటి ఉత్తమ చిత్రాల నిర్మాతలు సమర్పించు
సరికొత్త వినోదాత్మక చిత్రం-
ఏ. వి. ఎమ్. వారి
మన్ మౌజి



దర్శకత్వం: కృష్ణన్ పాంజు సంగీతం: మదన్ మోహన్
సాధనా కిషోర్ కుమార్, కుమారినాజ్, ఓమ్‌ప్రకాశ్, ప్రాణ్
దిల్ షాద్ హైదరాబాద్ మినర్వా సికిందరాబాద్
నేడు, రేపు ఆదివారం రోజు 4 ఆటలు :
11-30.2-30. 7-30, 10-30
ఎడ్వాన్సుబుకింగు దిల్ షాద్‌లో పగలు 11-00మొదలు 1-00 మధ్య, మినర్వాలో ఆటల సమయాలలోను గలదు.
చిత్రలేఖ-(ఎమ్. వీదర్) మోహన్-బొరంగాబాద్
త్వరలో : ప్రకాశ్ - (గుల్బర్గా)
AVM PRODUCTIONS
—: అన్నపూర్ణ పిక్చర్స్ :—
(1962) రిలీజ్:—

ఆకాశవాణి

శనివారం
9-2-1963

హైదరాబాద్-ఎ

406.4 మీ (740 కిలోసై)

ఉ 6-30 మంగళాచరణ 6-35 భక్తిరంజని (విజయవాడ నుండి కేంద్రం) 6-55 సూక్తి ముక్తావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 ప్రస్తుతాంశం 7-20 సంగీత కిటకిట 7-30 బృందగానం 7-45 భక్తి సంగీత్ 8-00 ఆంగ్లమున వార్తలు 9-15 విజయవాడ వలె 9-00 ప్రసార సమాప్తి

మ 11-40 ఉన్నత పాఠశాలకు 12-10 మాధ్యమిక పాఠశాలకు (ఉర్దూ) 12-30 కార్మికుల కార్యక్రమము 1-30 వనితావాణి (విజయవాడనుండి కేంద్రం) 1-30 దేశభక్తి పాటలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-10 హైదరాబాదు బి వలె 2-10 ఉర్దూలో వార్తలు 2-20 హైదరాబాదు ఎ వలె 2-30 ప్రసార సమాప్తి.

సా 3-30 బాలానందం 4-00 ప్రసార సమాప్తి.

రా 8-00 స్థానిక ప్రకటనలు 8-05 ప్రాంతీయ వార్తలు 8-20 మాగజైన్ కార్యక్రమము (ఉర్దూ) 7-00 తెలుగులో వార్తలు 7-15 ఘజల్ 7-25 శ్రోతలఉత్తరాలకు జవాబులు (ఉర్దూ) 7-30 ఉర్దూలో వార్తలు 7-45 అభిమాన అభిప్రాయము 8-00 ప్రసంగము (ఉర్దూ) 8-10 విరామ సంగీతం 8-40 విరామ సంగీతం 8-45 పరిచయ పత్రం: శ్రోతల ఉత్తరాలకు జవాబులు 9-00 ఆంగ్లమున వార్తలు 9-30అఖిలభారత సంగీత కార్యక్రమము(ఢిల్లీ నుండి కేంద్రం) 11-05 వాతావరణ మూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

89.42 మీ (3355 కిలోసై)

ఉ 3-30 హైదరాబాద్ ఎ వలె 5-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

3-00 హైదరాబాదు ఎ వలె 8-00 ప్రసార సమాప్తి

42.02 మీ (7140 కిలోసై)

మ 11-40 హైదరాబాద్ ఎ వలె 12-10 వేణు శ్రీరామశర్మ 12-30 హైదరాబాద్ ఎ వలె 2-00 వాతావరణ మూచన, నేలశ్రీరామశర్మ 2-30 ప్రధాన సమాప్తి

3-30 హైదరాబాదు ఎ వలె 5-00 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా 3-00 హైదరాబాద్ ఎ వలె 5-20 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 ప్రసంగము (విజయవాడ నుండి కేంద్రం) 8-00 లయ విద్యాసం 8-15 హైదరాబాదు ఎ వలె 11-05 వాతావరణ మూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ 6-30 సుప్రభాతం 6-35 భక్తిరంజని 6-55 సూక్తిముక్తావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 నేటి విశేషం 7-20 సంగీత కిటకిట 7-30 వాద్య బృందం 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 సుద్దులపల్లి లక్ష్మీనరసింహశాస్త్రి 9-00 ప్రసార సమాప్తి.

మ 11-30 రాష్ట్రగానము 11-40 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాదు నుండి కేంద్రం) 12-10 భారతదేశము: సైనికుల కార్యక్రమము (హైదరాబాదునుండి కేంద్రం) 1-00 వనితావాణి: స్త్రీల కార్యక్రమము 1-30 గానమంజరి 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ మూచన, రొమ్మరిల్లు: పిల్లల కార్యక్రమము 3-00 ప్రసార సమాప్తి.

సా 3-00 పానిక ప్రకటనలు 3-05 ప్రాంతీయ వార్తలు 3-20 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 ప్రసంగం 7-40 విరామ సంగీతం 7-45 అభిజ్ఞుల అభిప్రాయము 8-00 ఫిల్మ్ సంగీతము 8-15 ఉభయకుశలోపరి-శ్రోతల ఉత్తరాలకు జవాబులు 8-40 లలిత సంగీతం 8-45 హైదరాబాద్ వలె 9-00 ఆంగ్లమున వార్తలు 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమము (ఢిల్లీ నుండి కేంద్రం) 11-05 వాతావరణ మూచన, ప్రసార సమాప్తి.